నేటి దినపత్రిక సూర్య

www.suryaa.com
సంపుటి 10 | సంచిక 287
బుధవారం | 16 ఆగస్టు 2017 | హైదరాబాద్
| పేజీలు 12+12+12 | వెల: రూ. 5.00
Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం
శ్రీ హేవళంబి నామ సంవత్సరం, దక్షిణాయనం, వర్ష రుతువు, శ్రావణ మాసం, శుక్ల, తిథి : నవమి మ. 1.30 నక్షత్రం : రోహిణి రా. 12.09, వర్జ్యం సా. 4.42 నుంచి 6.11 వరకు
రాహుకాలం: మ. 12.00 నుంచి 1.30 వరకు; దుర్ముహూర్తం: ఉ. 11.42 నుంచి 12.33 వరకు సూర్యోదయం: ఉ. 5.59 గం; సూర్యాస్తమయం: సా. 6.45 గం.



నవభారతం కోసం అవిశ్రాంత పయనం

శ్రమించి సాధిద్దాం

రాబడిని పెంచిన జీఎస్‌టి

మానవ తప్పిదాలతోనే ప్రకృతి విపత్తులు

- 2022 నాటికి నవభారత్ నిర్మాణం
- స్వాతంత్ర్య సంగ్రామ వీరులను స్మరించుకోవాలి
- ప్రకృతి వైపరీత్యాలపై అప్రమత్తంగా ఉండాలి
- వరద బాధితులను ఆదుకుంటాం
- గోరఖ్‌పూర్‌లో చిన్నారుల మృతి చాలా బాధాకరం
- తుపాకులతో పరిష్కారం కావు
- శాంతి మార్గంలో కాశ్మీర్ సమస్యకు పరిష్కారం కనుగొనే ప్రయత్నం
- ఇదే సమయంలో ఇండియా శక్తిని తక్కువ అంచనా వేస్తే నష్టపోవాల్సిందే
- దేశంలో వేగవంతమైన మార్పులకు శ్రీకారం చుడుతున్నాం
- ఒక్క దాడితో మన బలమేంటో తెలిసొచ్చింది
- ఎర్రకోటపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన ప్రధాని మోడీ
- అతి తక్కువ సేపు ప్రసంగం చెప్పినట్టే చేసిన ప్రధాని
- మోడీకి ఫోన్ చేసి శుభాకాంక్షలు తెలిపిన డొనాల్డ్ ట్రంప్!
- ప్రధాని భద్రతా సిబ్బందిని బెంబేలెత్తించిన నల్లపతంగి!
- మరోసారి ప్రొటోకాల్ ను పక్కన పెట్టిన మోదీ
- చిన్నారులతో కలసి పోయిన ప్రధాని

న్యూఢిల్లీ: భారత 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోడీ ఢిల్లీలోని ఎర్రకోటపై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం, ఈ వేడుకలకు హాజరైన వారికి చేతులు ఊపుతూ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా జాతిని ఉద్దేశించి మోడీ ప్రసంగిస్తూ, భారత ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు. స్వాతంత్ర్య సంగ్రామంలో పోరాడిన మహానుభావులను ఈ సందర్భంగా స్మరించుకోవాలి. అమరవీరుల స్ఫూర్తితో 2022 నాటికి నవభారత్‌ను నిర్మించాలి. ప్రకృతి వైపరీత్యాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. దేశ వ్యాప్తంగా వరదలతో అపారనష్టం వాటిల్లింది. వరద బాధితులను అన్ని విధాలా ఆదుకుంటాం. గోరఖ్ పూర్‌లో చిన్నారుల మృతి చాలా బాధాకరం. కొన్ని సమస్యలు, ఆరోపణలు.. తుపాకులతో పరిష్కారం కావు. ప్రజలు మమేకమైనప్పుడే సమస్యకు పరిష్కారం లభిస్తుంది. భుజం భుజం కలిపి ముందుకు నడిచినప్పుడే శత్రువులకు సమాధానం చెబుతాం. దేశంలో వేగవంతమైన మార్పులకు శ్రీకారం చుడుతున్నాం. 9 నెలల్లో శుక్రగ్రహానికి చేరినవాళ్లం.. 70 కిలోమీటర్ల రైల్వే లైన్ వేయడానికి 42 ఏళ్లు పట్టింది. ఇలాంటి పరిస్థితులు మార్చాలన్నదే ప్రభుత్వ లక్ష్యం. రాష్ట్రాలకు మరింత ఆర్థిక సౌలభ్యాన్ని కల్పించి వేగవంతమైన అభివృద్ధికి కృషి చేస్తున్నాం. అభివృద్ధి పథంలో ముందుకెళ్దామంటే ప్రజలెప్పుడూ వెనుకడుగు వేయరు. గ్యాస్ రాయితీ వదిలి వేయమన్నా, నోట్ల రద్దు చేసినా జనం అండగా నిలిచారు. జీఎస్టీ వంటి బృహత్తర కార్యక్రమానికి ప్రజలు వెన్నంటి నిలిచారు. రైతుకు సాగునీరు అందిస్తే బంగారం పండిస్తారు. 'ప్రధాన మంత్రి కృషి యోజన' ద్వారా రైతుకు సాగునీరు అందించే కార్యక్రమం వేగవంతం చేస్తున్నాం. విత్తనాల నుంచి మార్కెట్ దాకా రైతుకు వెన్నుదన్నుగా నిలిస్తేనే ప్రయోజనం ఉంటుంది. మార్కెట్ వ్యవస్థలో లోపాలను సరి చేసేందుకు కొత్త విధానాలతో ముందుకొస్తున్నాం. జాతీయ వ్యవసాయ మార్కెట్ రూపకల్పన అత్యంత ప్రధానమైంది. నష్టాల్లో ఉన్న రైతులను వెన్నుతట్టి ప్రోత్సహించాలి. యువతకు ఆర్థిక సాయం చేస్తే ఉద్యోగం కోసం అడగరు. కొత్త ఉద్యోగాలను సృష్టిస్తారు. దేశంలో ప్రతి పౌరుడు సంపూర్ణ హక్కులతో జీవించే అవకాశం ఉంది అన్నారు ప్రధాని. అంతకుముందు, మహాత్మాగాంధీ సమాధి రాజ్ ఘాట్ వద్ద మోడి నివాళులర్పించారు. అనంతరం ఎర్రకోటకు

మిగతా 6లో





గవర్నర్ విందుకు హేమాహేమీలు

- ఎట్‌హోం కార్యక్రమానికి పవన్ కల్యాణ్ ప్రత్యేకార్షణ
- రాష్ట్రపతి భవన్‌లో తొలిసారి విందుకు హాజరైన జనసేనాని
- మరోసారి భేటీ అయిన తెలుగుచంద్రులు
- హాజరైన ఉభయరాష్ట్రాల రాజకీయ నేతలు, అధికారులు, ప్రముఖులు
- అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సీఎంల నిర్ణయం

హైదరాబాద్, మేజర్‌న్యూస్: రాజ్‌భవన్‌లో మంగళవారం సాయంత్రం గవర్నర్ నరసింహన్ ఏర్పాటు చేసిన ఎట్ హోం కార్యక్రమానికి తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు చంద్రబాబు, కేసీఆర్ హాజరయ్యారు. ఈసారి ఎట్‌హోం కార్యక్రమానికి జనసేన పార్టీ అధ్యక్షుడు, ప్రముఖ సినీనటుడు పవన్ కల్యాణ్ ప్రత్యేక ఆకర్షణగా నిలిచారు. ఈ విందుకు హాజరు కావాలని గవర్నర్ ప్రత్యేకంగా జనసేనానిని ఆహ్వానించారు. గవర్నర్ ఆహ్వానం మేరకు రాజకీయపార్టీ అధినేతగా పవన్ రాజ్‌భవన్‌లో నిర్వహించిన తేనీటి విందుకు తొలిసారి హాజరయ్యారు. గవర్నర్ నిర్వహించిన ఎట్‌హోం కార్యక్రమానికి గతంలోను తెలుగుచంద్రులిద్దరు ఎట్‌హోం ఈ కార్యక్రమానికి హాజరయిన విషయం తెలిసిందే. అయితేఈసారి వీరిద్దరి కలయిక అత్యంత ప్రాధాన్యతను సంతరించు కుంది. రాష్ట్ర విభజన అనంతరం రెండు రాష్ట్రాల మధ్య ఎన్నో సమస్యలు అపరిష్కృతంగా ఉన్నాయి. ఈ సమస్యల పరిష్కారానికి రెండు రాష్ట్రాలు ఎన్నోసార్లు చర్చలు జరిపాయి. మంత్రుల కమిటీని ఏర్పాటు చేసి పలు దఫాలు ఉమ్మడి రాష్ట్రాల గవర్నర్ నర్సింహన్ సమక్షంలో చర్చించారు. అయితే గతంలో ఇరువురు

మిగతా 6లో

బోరుబావిలో రెండేళ్ల బాలుడు

- కొనసాగుతున్న సహాయక చర్యలు
- వినుకొండ సమీపంలో ఘటన
- తెలుగు రాష్ట్రాల్లో ఉత్కంఠ
- ఘటనాస్థలికి చేరుకున్న కలెక్టర్, ఎస్‌పి
- చంద్రబాబు ఆరా
- రక్షించాలని ఆదేశాలు



(హైదరాబాద్, న్యూస్ నెట్‌వర్క్) : పెద్దల నిర్లక్ష్యం మరో చిన్నారిని ప్రమాదంలో పడేసింది. గుంటూరు జిల్లా వినుకొండ మండలం ఉమ్మడివరం గ్రామానికి చెందిన చంద్రశేఖర్(2) అనే బాలుడు మంగళవారం సాయంత్రం ప్రమాదవశాత్తూ బోరుబావిలో పడిపోయాడు. తండ్రి మల్లికార్జున్‌తో కలిసి పశువుల కొట్టం దగ్గరికి వెళ్లిన బాలుడు.. ఆడుకుంటూండగా ఈ ఘటన జరిగింది. అయితే బోరుబావి చాలావరకు పూడుకుపోయిందని, 15 అడుగుల లోతులో బాలుడు కనిపిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. పోలీసులు, అధికారులు సంఘటనా ప్రదేశానికి చేరుకుని సహాయక కార్యక్రమాలు చేపట్టారు. బాలుడిని ప్రాణాలతో రక్షించేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయి. సమాచారం అందుకున్న వెంటనే పోలీసులు రెస్క్యూ టీమ్‌లను ఉమ్మడివరానికి పంపించారు. గుంటూరు రూరల్ ఎస్పీ, జాయింట్ కలెక్టర్, డీఎంహెచ్‌ఓలు కూడా ఘటనా స్థలానికి చేరుకున్నారు. ప్రస్తుతం బాలుడు..15 అడుగులు లోతులో చిక్కి ఉన్నట్లు తెలిసింది. దీంతో బోరుబావికి సమాంతరంగా ఎక్స్‌కవేటర్లతో తొవ్వకం చేపట్టారు. కలెక్టర్ కోన

మిగతా 6లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్



71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా సూర్య దినపత్రిక ప్రధాన కార్యలయం ఎదుట పతాకావిష్కరణ చేసిన అనంతరం అభివాదం చేస్తున్న చైర్మన్ నూకారపు సూర్యప్రకాశరావు, ఆఫీసు సిబ్బంది

2లో

కాళేశ్వరం ప్రాజెక్టుకు భూసేకరణ పూర్తి

- 96 శాతం భూమి సిద్ధంగా ఉంది
- మిగతా కొద్దిపాటి సేకరణనూ పూర్తి చేస్తాం
- ప్రాజెక్టుతో వేలాది ఎకరాలకు సాగునీరు
- పంద్రాగస్టు వేడుకల్లో మంత్రి హరీశ్ రావు

వివరాలు 2లో

నిరుద్యోగులకు బోనాంజా

- తెలంగాణలోని సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శం
- త్వరలో 84,877 ఉద్యోగాల భర్తీకి శ్రీకారం
- వచ్చే యాసంగి నుంచి రైతులకు 24గంటల విద్యుత్
- రాష్ట్రంలోని అన్ని చెరువులను పునరుద్ధరిస్తాం
- కోటి ఎకరాలకు పైగా సాగునీరు అందించడమే లక్ష్యం
- అన్నివర్గాలకు సమన్యాయం చేస్తూ పాలన
- తెలంగాణలో పోలీసు వ్యవస్థ పటిష్టంగా ఉంది
- డ్రగ్స్‌పై ప్రభుత్వం రాజీలేని పోరాటం చేస్తోంది
- రాష్ట్రంలో కొత్తగా 525 గురుకులాలను ప్రారంభించాం
- కులవృత్తులకు ప్రోత్సాహకాలు కల్పిస్తున్నాం
- నవంబర్‌లో అంతర్జాతీయ పారిశ్రామిక సదస్సు
- స్వాతంత్ర్య వేడుకల సందర్భంగా సీఎం కేసీఆర్





హైదరాబాద్, మేజర్‌న్యూస్: గోల్కొండ కోటలో 71వ స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి కె. చంద్రశేఖర్ రావు పోలీసుల గౌరవ వందనం స్వీకరించి త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరించారు. స్వాత్రంత్య పోరాటంలో అమరులైనవారికి ఆయన నివాళులు అర్పించారు. అనంతరం కేసీఆర్ మాట్లాడుతూ... తెలంగాణలోని సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. 21.7శాతం వృద్ధితో దేశంలోనే అగ్రస్థానంలో ఉన్నామని తెలిపారు. సాధారణంగా కొత్తగా ఏర్పడిన రాష్ట్రాలు త్వరగా కుదురుకోలేవని, దాన్ని తెలంగాణ రాష్ట్రం అధిగమించిందన్నారు. పటిష్టమైన ఆర్థిక క్రమశిక్షణ వల్లే ఈ ఫలితం వచ్చిందన్నారు. అభివృద్ధి, సంక్షేమం అనే రెండు చక్రాలపైనే ప్రభుత్వం సాగుతోందని తెలిపారు. సమానత్వం, సామాజిక న్యాయం సాధించే దిశగా ప్రభుత్వం ప్రణాళిక రూపొందిస్తోందని, రాష్ట్రంలోని ప్రతి ఇంటికీ తాగునీరందించే లక్ష్యంగా మిషన్ భగీరథ చేపట్టాం అని చెప్పారు. మహిళల రక్షణ కోసం ఏర్పాటు చేసిన షీ బృందాలు సమర్థంగా పనిచేస్తున్నాయని చెప్పారు. నిరుపేద ఆడపిల్లలకు వివాహం చేసేందుకు కల్యాణలక్ష్మి పథకం ప్రవేశపెట్టామని, ప్రభుత్వ ఆస్పత్రుల్లో కాన్పు చేసుకునే వారికి మగబిడ్డ పుడితే రూ. 12వేలు, ఆడబిడ్డ అయితే రూ. 13వేలు చెల్లిస్తున్నాం అని సీఎం కేసీఆర్ వెల్లడించారు. వ్యవసాయరంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చామని, ప్రస్తుతం కొన్ని జిల్లాల్లో ప్రయోగాత్మకంగా వ్యవసాయానికి 24గంటల విద్యుత్ అందిస్తున్నామన్నారు. అలాగే రాబోయో రోజుల్లో మిగులు విద్యుత్ రాష్ట్రంగా తెలంగాణ ఉండబోతోందన్నారు. వచ్చే యాసంగి నుంచి రైతులకు 24గంటల విద్యుత్ అందించనున్నామని ఆయన వెల్లడించారు. రాష్ట్రంలోని అన్ని చెరువులను

మిగతా 6లో

అంత ఇంతే!



మా వద్దకింకా వైద్యం చేరలేదు సార్!

టీఆర్‌ఎస్‌లోకి దిల్‌రాజు?

- పార్టీకి సినీ గ్లామరద్దే ప్రయత్నం
- నిజామాబాద్, జహీరాబాద్‌ల నుంచి పోటీ చేసే ఛాన్స్
- రాష్ట్ర రాజకీయాలపై ఎంపీ కవిత ఆసక్తి
- కవిత అసెంబ్లీకి పోటీ చేస్తే నిజామాబాద్ నుంచి దిల్‌రాజు



వివరాలు 6లో

కిల్లర్ గేమ్‌పై కేంద్రం కన్నెర్ర

- బ్లూ వేల్ చాలెంజ్ గేమ్‌ను వెంటనే నిలిపివేయండి
- గేమ్‌కు సంబంధించి ఒక్క లింక్ కూడా ఉండరాదు
- సోషల్ మీడియా సహా అన్ని మాధ్యమాలకూ కేంద్రం ఆదేశాలు



5లో

కాళేశ్వరం ప్రాజెక్టుకు 96శాతం భూసేకరణ పూర్తి

సిద్దిపేట,మేజర్‌న్యూస్ : జిల్లా కేంద్రంలో స్వతంత్ర దినోత్సవ సంబరాలు ఘనంగా నిర్వహించారు. మంత్రి హరీశ్‌రావు జాతీయ జెండాను ఎగరవేశారు. అనంతరం పోలీసు గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... అభివృద్ధి పరంగా సిద్దిపేట జిల్లా అన్ని రంగాల్లో ముందున్నది. మిషన్ కాకతీయలో జిల్లాలో మొదటి, రెండో దశలో 34.3 లక్షల క్యూబిక్ మీటర్ల పూడిక మట్టిని తీశాం.కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో సిద్దిపేట అనంతగిరి రిజర్వాయర్‌కు 99 శాతం, రంగనాయకసాగర్‌కు 90 శాతం, కొమురవెల్లి మల్లన్న సాగర్‌కు 80శాతం, కొండపోచమ్మ సాగర్ రిజర్వాయర్ నిర్మాణానికి 85శాతం భూసేకరణ పూర్తి చేశాం. మాభూమి, మాపంట రైతు సమగ్ర సర్వే ద్వారా జిల్లాలో 2,12,070 మంది రైతుల పూర్తి వివరాలు సేకరించాం. సమాచారాన్ని ప్రభుత్వ వెబ్‌సైట్‌లో పొందుపరుస్తున్నాం.సిద్దిపేట పాత మార్కెట్‌లో రూ.10 కోట్లతో సమీకృత మోడల్ మార్కెట్, రూ.10 కోట్లతో గజ్వేల్‌లో సమీకృత కూరగాయల మార్కెట్ నిర్మిస్తున్నాం. జిల్లాలో ప్రయోగాత్మకంగా రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నాం. రోజుకు 20 లక్షల యూనిట్ల అధిక కరెంటు వినియోగం పెరిగింది. జిల్లాకు మెడికల్ కళాశాల మంజూరు కావడం ఇక్కడి ప్రజల, విద్యార్థులకు ఒక వరం. రూ.20 కోట్లతో సిద్దిపేటలో 300 పడకల ఆస్పత్రి భవన నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయి. ఉద్యోగులు, జర్నలిస్టుల కోసం సిద్దిపేటకు వెల్‌నెస్ సెంటర్ మంజూరు చేసుకున్నాం.ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన డబుల్ బెడ్‌రూమ్ ఇండ్లను రాష్ట్రంలోనే జిల్లాలో అత్యధికంగా చేపట్టాం. డబుల్ బెడ్‌రూమ్ ఇండ్ల నిర్మాణంలో రాష్ట్రంలో మొదటి స్థానంలో నిలిచాం. సిద్దిపేటలో 2వేల డబుల్ బెడ్‌రూం ఇండ్లను దసరా నాటికి పూర్తి చేసి లబ్దిదారులకు అందజేస్తామని తెలిపారు.





తెలుగు రాష్ట్రాల ఉమ్మడి గవర్నర్ నరసింహన్ ఇచ్చిన విందుల్లో ముఖ్య నేతలు

మోడీ కలలను సాకారం చేసేందుకు బీజేపీ శ్రేణులు కృషి చేయాలి

- కేసీఆర్ పాలనలో సామాజిక న్యాయం కొరవడింది
- టీఆర్ఎస్ ప్రభుత్వం ఎంఐఎం చేతిలో బంధీ
- సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలి
- స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: దేశ సమగ్రాభివృద్ధికి కోసం ప్రధాని నరేంద్రమోదీ కలలను నిజం చేయడానికి బీజేపీ శ్రేణులు కృషి చేయాల్సిందిగా ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కె.లక్ష్మణ్ పిలుపునిచ్చారు. పేదరిక నిర్మూలనకు, మతోన్మాదం రూపమాపడం, కుల రహిత సమాజం కోసం, అవినీతి రహిత సమాజం కోసం, స్వచ్ఛ భారత్ నిర్మాణం, ఉగ్రవాదాన్ని తరిమి కొట్టేందుకు క్విట్ ఇండియా ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలన్నారు. మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం ఆయన కార్యకర్తలనుద్దేశించి మాట్లాడారు. రాష్ట్ర ప్రజలకు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు. దేశం మొత్తం ఆగస్టు 15, 1947లో సంబరాలు చేసుకుంటే తెలంగాణ ప్రజలకు ఆ అదృష్టం దక్కలేదనారు. సర్దార్ వల్లభాయ్ పటేల్ చొరవతో 1948 సెప్టెంబర్ 17న భారత్‌లో విలీనం అనంతరం తెలంగాణ స్వేచ్ఛ వాయువులు పీల్చిందని చెప్పారు. కులమత ప్రాంతాలకు అతీతంగా దేశ ప్రజలను బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా ఆగస్టు 9, 1942లో క్విట్ ఇండియా ఉద్యమం అందరినీ ఒక్కటి చేసిందని, ఆ స్ఫూర్తితో పోరాడి స్వాతంత్ర్యం సాధించుకున్నామని తెలిపారు. నాటి ఐదేళ్ల స్వాతంత్ర్య ఉద్యామాన్ని స్ఫూర్తిగా తీసుకొని నేడు ప్రధాని పిలుపు మేరకు 2017 నుండి 2022 వరకు నవభారత నిర్మాణం కోసం అందరూ భాగస్వాములు కావాలని అన్నారు. దేశ సంపద కొంతమంది చేతిలో బంధీ కావడంతో పేద-ధనిక, పట్టణ-గ్రామీణ ప్రాంతాల మధ్య వ్యత్యాసం పెరిగిందన్నారు. కేసీఆర్ పాలనలో సామాజక న్యాయం కొరవడిందన్నారు. దళితులపై, బడుగు బలహీన వర్గాలపై పోలీసుల దమనకాండ పెరిగిపోతున్నదని, ప్రజల హక్కులను కాలరాసే విధంగా కొనసాగుతుందని ఆయన దుయ్యబట్టారు. ఈ రాష్ట్ర ప్రభుత్వం ఎంఐఎం ఆధీనంలో చిక్కుకోవడంతో పటేల్ చొరవతో విముక్తి పొందిన తెలంగాణలో సెప్టెంబర్ 17న విమోచన దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించుకోలేక పోతున్నామని వాపోయారు. మహనీయుల పోరాటాలు, త్యాగాలను గుర్తుంచుకోవడంతో పాటు విమోచన దినోత్సవాన్ని బీజేపీ కార్యకర్తలు ఘనంగా నిర్వహించాలని ఆయన పిలుపునిచ్చారు. కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ మాట్లాడుతూ దేశం నుంచి అవినీతి చీడ పురుగు, టెర్రరిజాన్ని తరిమికొట్టాలని, నైతిక విలువలను పెంపొందించాలని అన్నారు. అవినీతి నిర్మూలన కోసం కేంద్ర ప్రభుత్వం పెద్దనోట్ల రద్దు చేసిందని, జీఎస్టీని ప్రవేశపెట్టిందని, పేద మహిళలకు 3కోట్ల గ్యాస్ కనెక్షన్లు జారీ చేసిందని తెలిపారు. రాష్ట్రంలో దళితులు, ప్రజాస్వామిక వాదులపై దాడులు జరుగుతున్నాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్ రావు, బీజేఎల్పీ నేత జి.కిషన్‌రెడ్డి, నాగం జనార్దన్ రెడ్డి, చింతా సాంబమూర్తి, ప్రేమేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



ప్రతి ఒక్కరిలో స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తి రగలాలి

సీఎండీ నూకారపు సూర్యప్రకాష్ రావు



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ప్రతి ఒక్కరిలో స్వాతంత్ర్య ఉద్యమ స్ఫూర్తి రగలాలని సూర్య గ్రూప్ ఆఫ్ కంపెనీస్ చైర్మన్ నూకారపు సూర్యప్రకాశ్ రావు పిలుపునిచ్చారు. మంగళవారం హైదరాబాద్‌లోని సూర్య దిన పత్రిక ప్రధాన కార్యాలయంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా సూర్యప్రకాశ్‌రావు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎందరో అమరుల త్యాగాల ఫలితమే నేటి మన స్వాతంత్ర్య దినోత్సవమని తెలిపారు. బ్రిటీష్ పాలనకు వ్యతిరేకంగా కులమత ప్రాంతాలకు అతీతంగా దేశ ప్రజలు 1942 ఆగస్టు 9న చేపట్టిన క్విట్ ఇండియా ఉద్యమం అందరినీ ఒక్కటి చేసిందని, ఆ స్ఫూర్తితోనే పోరాడి స్వాతంత్ర్యం సాధించుకన్నామని తెలిపారు. మన దేశ స్వాతంత్ర్యం కోసం ఎందరో మహనుబావులు పోరాటం చేసి అమరులయ్యారని తెలిపారు. ఆ అమరుల స్ఫూర్తితో స్వాతంత్ర్యం కోసం వారు కన్న కలలను సాకారం చేసేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, నవభారత నిర్మాణంకోసం అందరూ భాగస్వాములు కావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సూర్య గ్రూప్ ఆఫ్ కంపెనీస్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు.

ఆ త్యాగాలు నాలో స్ఫూర్తి నింపాయి

జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జనసేన పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ అధినేత పవన్‌కల్యాణ్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం దేశ, తెలుగు రాష్ట్రాల ప్రజలందరికీ ఆయన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా పవన్ మాట్లాడుతూ తాను పాఠశాల స్థాయి నుంచే దేశ స్వాతంత్ర్య సమరయోధుల జీవిత చరిత్రలు చదివానని, వారు చేసిన త్యాగాలు, పోరాటాలు గురించి తెలుసుకొని ఎంతో స్ఫూర్తి పొందానన్నారు. దేశం ఉండడం ఎంత అవసరమో దేశమే లేని ప్రజలను, పాలస్తీనా పౌరుల్ని అడిగితే తెలుస్తుందని చెప్పారు. దేశానికి విలువ, గౌరవం ఇవ్వాలని ఎంతమందికి తెలుసని పవన్ ప్రశ్నించారు



తెలంగాణలో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు

గల్లీ...గల్లీలో ఎగిరి జాతీయ జెండా

హైదరాబాద్,మేజర్‌న్యూస్: 71వ స్వాతంత్ర్య దిన వేడుకలు తెలంగాణ రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లో నిర్వహించారు. ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రైవేటు సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో జెండావిష్కరణ చేసి సంబరాలు చేసుకున్నారు.తెరాస పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రం ఏర్పడి మూడు సంవత్సరాల్లోనే అద్భుతమైన ప్రగతి సాధించి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు. క్విట్ ఇండియా ఉద్యమాన్ని ఆదర్శంగా తీసుకుని ఉగ్రవాదం, అవినీతి, కుల వివక్షను పారదోలాలని కేంద్రమంత్రి బండారు దత్తాత్రేయ పిలుపునిచ్చారు. భాజపా కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఆ పార్టీ తెలంగాణ అధ్యక్షుడు డా.లక్ష్మణ్ జెండా ఎగురవేశారు.స్వాతంత్ర్య వచ్చిన 70 ఏళ్లలోనే భారతావని ఎంతో అభివృద్ధి చెందిందని.. మనదేశంతో పాటే స్వాతంత్ర్య పొందిన దేశాలు ఇప్పటికీ అసమానతలతో కొట్టుమిట్టాడుతున్నాయని తెలంగాణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. దేశాన్ని ఎక్కువ కాలం పాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు సమాన హక్కులను కల్పించడంలో సఫలీకృతమైందన్నారు. గాంధీభవన్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జెండావిష్కరణ చేశారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ఎన్టీఆర్ భవన్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కేంద్రమంత్రి సుజనాచౌదరి జాతీయజెండాను ఆవిష్కరించారు. ప్రపంచంలో ఎన్నో దేశాలకు స్వాతంత్ర్యం వచ్చినా మన దేశం మాదిరిగా ప్రజాస్వామ్యంగా ఏ దేశమూ ఎదగలేదని సుజనాచౌదరి అన్నారు. తెలంగాణలో ప్రస్తుత పాలకులు గత పాలకుల కంటే దారుణంగా ప్రజలను హింసిస్తున్నారని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. హైదరాబాద్ సైఫాబాద్‌లోని డీజీపీ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు ఘనంగా నిర్వహించారు. సీఐడీ అడిషనల్ డీజీ సౌమ్య మిశ్రా జాతీయ జెండాను ఎగురవేసి వందనం చేశారు. హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆస్పత్రి ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నో పోరాటాల రక్తతర్పణ ఫలితంగా 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపుకుంటున్నామన్నారు. అబ్కారీ శాఖ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అబ్కారీ శాఖ కమిషనర్ చంద్రవన్, డెరెక్టర్ అకున్ సబర్వాల్, బేవరేజెస్ కార్పోరేషన్ ఛైర్మన్ దేవీప్రసాద్, సిబ్బంది జాతీయగీతాన్ని ఆలపించి జెండావందనం చేశారు. టీఎస్‌పీఎస్‌సీ కార్యాలయంలో స్వాతంత్ర్యదిన వేడులక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ చక్రపాణితో పాటు సభ్యులు, సిబ్బంది జాతీయగీతాన్ని ఆలపించారు. తెలంగాణ ఐకాస కార్యాలయంలో స్వాతంత్ర్య దిన వేడుకలు నిర్వహించారు. ఐకాస ఛైర్మన్ కోదండరామ్ జాతీయజెండాను ఆవిష్కరించి వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. అమరుల త్యాగఫలంగా ఏర్పడిన దేశంలో నేటికీ సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఐకాస పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు.

జాతీయ జెండాను ఆవిష్కరించిన వైఎస్ జగన్

నంద్యాల, మేజర్‌న్యూస్: స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని నంద్యాలలోని బొమ్మలసత్రం సెంటర్‌లో మంగళవారం ఉదయం వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వైఎస్ జగన్ ప్రసంగిస్తూ.. ప్రతి ఒక్కరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున వైఎస్ఆర్‌సీపీ కార్యకర్తలు, వైఎస్ జగన్ అభిమానులు పాల్గొన్నారు. నంద్యాల ఉప ఎన్నికల ప్రచారంలో వైఎస్ జగన్ మంగళవారం నంద్యాలలోని పలు ప్రాంతాలలో పర్యటించబోతున్నారు. బొమ్మలసత్రం జంక్షన్ నుంచి నునెపల్లి ఫ్లైఓవర్, కోవెలకుంట్ల జంక్షన్ వరకు ఆయన రోడ్‌షో సాగింది. తిరిగి బొగ్గులైన్ మీదుగా గాంధీనగర్, ఎస్సీ కాలనీ, గాంధీనగర్ చౌరస్తా, ఇస్లాంపేట మూలసాగరం శివాలయం సర్కిల్, విశ్వాసపురం, జ్ఞానపురం కాలనీ, వైఎస్ ప్రభుదాస్‌రెడ్డి వీధి, పొగాకు కంపెనీ రోడ్డు మీదుగ మూలసాగరం, విశ్వాసపురం (చిన్నచర్చి) రోడ్డు వరకు వైఎస్ జగన్ ఉప ఎన్నికల ప్రచారం సాగింది.

వైసీపీ ఇంచార్జ్ ఆఫీసులో జాతీయ జెండా ఆవిష్కరణ

వైసీపీ అధినేత, ప్రతిపక్ష నేత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి మంగళవారం ఉదయం నంద్యాలలో జాతీయ జెండాను ఆవిష్కరించారు. నంద్యాల వైసీపీ ఇంచార్జ్ రాజగోపాల్ రెడ్డి కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో జగన్‌తోపాటు వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. ఇదిలావుంటే నంద్యాల అసెంబ్లీ స్థానానికి జరుగుతున్న ఉప ఎన్నికల్లో ప్రచార కార్యక్రమంలో పాల్గొనేందుకు జగన్ మోహన్‌రెడ్డి నంద్యాలలో మకాం వేసిన సంగతి తెలిసిందే.



నేడు నంద్యాలకు బాలకృష్ణ



నంద్యాల, మేజర్‌న్యూస్: నంద్యాల ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న భూమా బ్రహ్మానందరెడ్డిని గెలిపించేందుకు సినీ నటుడు, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ప్రచార పర్యటన ఖరారైంది. బాలకృష్ణ 16న నంద్యాలలో పర్యటించనున్నారు. ఇప్పటికే ఉప ఎన్నికల ప్రచారంలో భాగంగా నంద్యాల నియోజకవర్గంలోని నందమూరి అభిమాన సంఘాల సమావేశాన్ని ఈ నెల 13వ తేదీన భారీ ఎత్తున నిర్వహించిన విషయం తెలిసిందే. అభిమాన సంఘాల సమావేశానికి రాష్ట్ర మంత్రులు కాల్వ శ్రీనివాసులు, కొల్లు రవీంద్ర టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి, భూమా మౌనిక, ముఖ్య నాయకులు హాజరయ్యారు. ఈ నేపథ్యంలో ఉప ఎన్నికల్లో టీడీపీ అభ్యర్థి భూమా బ్రహ్మానందరెడ్డి తరపున విస్తృత ప్రచారం నిర్వహించేందుకు నందమూరి అభిమాన సంఘాలు ఇప్పటికే కార్యాచరణ రూపొందించాయి. జూనియర్ ఎన్‌టీఆర్, నందమూరి బాలకృష్ణ, జూనియర్ ఎన్‌టీఆర్, నందమూరి కళ్యాణ్‌రామ్, నందమూరి తారకరత్న అభిమాన సంఘాల సభ్యులంతా టీడీపీ తరపున ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్నట్లు తెలుగుదేశం పార్టీ నేతలు వెల్లడించారు.

కాపులకు ఇంకా స్వాతంత్ర్యం రాలేదు



కాకినాడ, మేజర్‌న్యూస్: దేశానికి స్వాతంత్ర్యం వచ్చింది కానీ తమ కాపు జాతికి ఇంకా స్వాతంత్ర్యం రాలేదని కాపు ఉద్యమనేత ముద్రగడ ఆవేదన వ్యక్తం చేశారు. చలో అమరావతి పాదయాత్ర కోసం కిర్లంపూడిలోని తన నివాసం నుండి కాపు జేఏసీ నేతలతో కలిసి జాతీయ జెండా పట్టుకుని బయలు దేరిన ముద్రగడను పోలీసులు మళ్లీ అడ్డుకున్నారు. దీంతో కాపు నేతలు పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ప్రభుత్వాలైనా, అధికారులైనా చట్టాలకు లోబడే పనిచేయాలని, అయితే ఏపీలో ఆ పరిస్థితులు లేవని విమర్శించారు. జిల్లాలో సెక్షన్ 30, 144 లు తమ కాపు జాతికే అమలు చేస్తున్నారని, జగ్గంపేటలో జరిగే ముఖ్యమంత్రి సభకు అవి వర్తించవా అని ముద్రగడ పోలీసులను ప్రశ్నించారు

పంద్రాగస్టు వేడుకల్లోనూ పచ్చి అబద్ధాలు




నంద్యాల, మేజర్‌న్యూస్: పంద్రాగస్టు వేడుకల్లోనూ సీఎం చంద్రబాబు నాయుడు పచ్చి అబద్ధాలు చెప్పారని వైసీపీ నేత భూమన కరుణాకర్‌రెడ్డి ధ్వజమెత్తారు. మూడేళ్ల కిందట ఎన్నికల సందర్భంగా తిరుపతిలోని ఇదే వేదిక మీదగా చేసిన ఏ ఒక్క హామీని కూడా చంద్రబాబు నెరవేర్చలేదని మండి పడ్డారు. మంగళవారం ఆయన నంద్యాలలో విలేకరులతో మాట్లాడారు. కాపులను బీసీల్లో చేరుస్తామని, రైతు రుణాలు మాఫీ చేస్తామని, డ్వాక్రా రుణాలు రద్దు చేస్తామని, ఇంటికో ఉద్యోగం లేకుంటే రూ. 2వేల నిరుద్యోగ భృతి ఇస్తామని హామీ ఇచ్చిన చంద్రబాబు ఏ ఒక్క వాగ్దానాన్ని నిలబెట్టుకోలేదని విమర్శించారు. ఇప్పుడు అదే తిరుపతి వేదికగా స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా అబద్ధాలు చెప్పారని అన్నారు. చట్టాలను చంద్రబాబు తుంగలో తొక్కుతున్నారని విమర్శించారు. శిల్పా చక్రపాణిరెడ్డి ఆరేళ్ల ఎమ్మెల్సీ పదవి వదులుకొని రాజీనామాను ఆమోదింప జేసుకున్నారని, కానీ చంద్రబాబు మాత్రం తాను కొనుగోలు చేసిన ఎమ్మెల్యేలతో రాజీనామా చేయించడం లేదని దుయ్యబట్టారు. చంద్రబాబు జీవితమంతా మోసమేనని, నీతి, నిజాయితీ గురించి చంద్రబాబు మాట్లాడటం సిగ్గుచేటు అని భూమన విమర్శించారు. చంద్రబాబు మోసపూరిత మాటలకు నంద్యాల ప్రజలు సమాధి కడుతారని హెచ్చరించారు. చంద్రబాబు మాటలను నమ్మేస్థితిలో ప్రజలు లేరని అన్నారు

అభివృద్ధి దిశగా తెలంగాణ రాష్ట్రం : సురేందర్‌రెడ్డి



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఏ ఆశయం కోసం మహానుభావులు స్వాతంత్ర్యం కోసం పోరాడారో ఆ లక్ష్యాన్ని సాధించే దిశగా తెలంగాణ రాష్ట్రం పురోగమిస్తోందని ఈ.ఎన్.సి సురేందర్ రెడ్డి చెప్పారు. ముఖ్యమంత్రి కె.చంద్రశేఖర రావు మార్గనిర్దేశనంలో అన్ని రంగాల్లో తెలంగాణ సర్వతోముఖాభివృద్ధి సాధిస్తోందన్నారు. మంగళవారం పంచాయితీరాజ్ కార్యాలయంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా పంచాయితీరాజ్ ఈ.ఎన్.సి సత్యనారాయణ రెడ్డి జాతీయ జెండాను ఎగరేశారు. అనంతరం ఉద్యోగులంతా సంకల్ప్ సిద్ధి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రతీ ఒక్కరూ తమ తమ రంగాల్లో కష్టపడి పనిచేస్తే దేశం అభివృద్ధి చెందుతుందని చెప్పారు. అది కూడా దేశభక్తే అన్నారు. ఇవాళ దేశం మొత్తం తెలంగాణ వైపే చూస్తుందన్నారు. ఇంటింటికి నల్లాతో సురక్షిత మంచినీటిని అందిస్తూ యావత్ దేశానికి రోల్ మోడల్ గా తెలంగాణ నిలిచిందన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రజలకిచ్చిన మాట ప్రకారం ఈ సంవత్సరం డిసెంబర్ నాటికి రాష్ట్రంలోని అన్ని ఆవాసాలకు రక్షిత మంచినీటిని అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛ్ భారత్ ప్రాజెక్టు డైరెక్టర్ రాములునాయక్, మిషన్ భగీరథ చీఫ్ ఇంజనీర్లు జగన్మోహన్ రెడ్డి, కృపాకర్ రెడ్డి, విజయపాల్ రెడ్డి, విజయప్రకాశ్, కన్సల్టెంట్లు నర్సింగరావు, రిటైర్డ్ ఈ.ఎన్.సి కొండల్ రావు పాల్గొన్నారు.

రాష్ట్రంలో నిజాం పాలన కొనసాగుతోంది : నాగం



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్రంలో కేసీఆర్ పాలన నిజాం కాలాన్ని తలపిస్తోందని భారతీయ జనతా పార్టీ సీనియర్ నేత నాగం జనార్ధన్‌రెడ్డి ఆరోపించారు. మంగళవారం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల ప్రసంగంలో ఉద్యోగాల విషయంలో ముఖ్యమంత్రి చేసిన ప్రకటన అంతా అవాస్తవమేనని విమర్శించారు. నిరుద్యోగుల విషయంలో కేసీఆర్‌కు చిత్తశుద్ధి లేదన్నారు. రాష్ట్రంలో జరుగుతున్న అవినీతిపై ముఖ్యమంత్రికి ఎన్ని లేఖలు రాసినా స్పందనే లేదని... అవినీతిలో ఆయనకు కూడా భాగస్వామ్యం ఉందని ఆరోపించారు. పాలమూరు-రంగారెడ్డి ఎత్తిపోతల ప్రాజెక్టులో భోఫోర్స్ కుంభకోణం కంటే 40రెట్లు అవినీతి జరుగుతోందని విమర్శించారు. అవినీతిపై తాను పోరాటం సాగిస్తానని.. తన ఆరోపణలు అవాస్తమైతే జైలుకు వెళ్లేందుకైనా సిద్ధంగా ఉన్నట్లు నాగం జనార్దన్ రెడ్డి స్పష్టం చేశారు.

రాష్ట్ర ప్రభుత్వ వైఫల్యాలపై ఢిల్లీలో సభ : కోదండరాం

హైదరాబాద్, మేజర్‌న్యూస్: త్వరలో ఆదిలాబాద్‌లో 5వ విడత అమరవీరుల స్ఫూర్తియాత్ర చేపడుతామని తెలంగాణ రాజకీయ జేఏసీ చైర్మన్ ప్రొఫెసర్ కోదండరాం చెప్పారు. నాంపల్లిలోని జేఏసీ కార్యాలయంలో జేఏసీ స్టీరింగ్ కమిటీ సమావేశమైంది. ఈ సందర్భంగా కోదండరాం మాట్లా డుతూ.. ఎన్ని ఆటంకాలు ఎదురైనా స్ఫూర్తియాత్రను విజయవంతం చేశామని చెప్పారు. సమస్యలు తెలుసుకునేందుకు ప్రజల వద్దకు వెళ్తే..ప్రభుత్వం పోలీసులచే అరెస్ట్ చేస్తున్నారని విమర్శించారు. సెక్షన్ 151 మార్గదర్శకాల కోసం న్యాయ పోరాటం చేస్తామని చెప్పారు. ఢిల్లీ పర్యటన తరువాత ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో 5వ విడత అమరవీరుల స్ఫూర్తియాత్ర చేపడతామని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం మూడేళ్ల పాలనపై ధర్నాచౌక్ పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 22న ఢిల్లీలో సభ జరుపుతామన్నారు. నిరుద్యోగ సమస్యపై దసరా తరువాత హైదరాబాద్‌లో బహిరంగ సభ నిర్వహిస్తామని వెల్లడించారు.

ఏకతాటిపైకి విపక్షాలు : ఆత్మరక్షణలో అధికార టీఆర్ఎస్

- నేరెళ్ల ఘటనపై దూకుడు పెంచిన విపక్షాలు
- గవర్నర్ నర్సింహన్‌కు వినతిపత్రం అందజేసిన అఖిలపక్షం

హైదరాబాద్, మేజర్‌న్యూస్ : టీఆర్ఎస్ ప్రభుతాన్ని లక్ష్యంగా చేసుకుని విపక్షాలు విమర్శల దాడిని పెంచుతున్నాయి. నేరెళ్ల ఘటన అనంతరం విపక్షాలన్నీ ఏకతాటిపైకి వచ్చి అధికార పార్టీని టార్గెట్ చేస్తూ మాటల దాడి పెంచాయి. నేరెళ్ల ఘటనపై న్యాయవిచారణకు ఆదేశించాలని కోరుతూ సోమవారం గవర్నర్ నర్సింహన్‌ను టీ–పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, టీ–టీడీపీ అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి, బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు డా. లక్ష్మణ్, టీ–జాక్ ఛైర్మన్ కోదండరామ్, సీపీఐ కార్యదర్శి చాడ వెంకట్‌రెడ్డి తదితరులు కలిసి వినతిపత్రాన్ని అందజేశారు. నేరెళ్ల ఘటనపై ప్రభుత్వ తీరు ఎండగడతూ అధికారపార్టీని ఆత్మరక్షణలోకి నెట్టాయి. గత మూడేళ్లలోని ప్రభుత్వ వైఫల్యాలపై విపక్షాలు ఆందోళన బాటపడుతున్నాయి. ఎంసెట్ లీకేజీ, మియాపూర్ భూకుంభకోణంపై ప్రతిపక్షాల పోరాటం అధికార పార్టీని పెద్దగా ఇబ్బంది పెట్టలేకపోయినప్పటికీ, రాజన్న సిరిసిల్ల జిల్లా నేరెళ్ల ఘటన మాత్రం విపక్షాలను ఏకతాటిపైకి తీసుకురావడమే కాకుండా, అధికారపార్టీని ఇరకాటం పెట్టింది. ముఖ్యంగా కాంగ్రెస్, టీడీపీ, వామపక్షాల దూకుడుతో అధికారపార్టీ నాయకత్వం ఉక్కిరిబికిరౌతుంది. ప్రతిపక్ష పార్టీలన్నీ నేరెళ్ల ఘటనలో బాధితులకు అండగా నిలవడంతో అధికార పార్టీ దిగిరాక తప్పలేదు. ప్రతిపక్షాల ఆందోళనతో దిగివచ్చిన అధికారపార్టీ నాయకత్వం, ఎట్టకేలకు బాధితులకు అండగా ఉంటమని పేర్కొంది. రాష్ట్ర మున్సిపల్, ఐటీశాఖల మంత్రి కేటీఆర్ బాధితులను పరామర్శించి ఓదర్చారు. నేరెళ్ల బాధితులకు అండగా ఉంటామని హామీ ఇచ్చిన తరువాత కూడా ప్రతిపక్ష పార్టీలు ఈఅంశంపై రాద్ధాంతం చేయడం అధికారపార్టీకి రుచించడం లేదు. నేరెళ్ల ఘటనలో అధికార టీఆర్ఎస్ అనధికారిక మిత్రపక్షంగా వ్యవరిస్తున్న ఎంఐఎం పెదవివిప్పకపోవడం, ఆపార్టీ ఒంటరయినట్లు కనిపిస్తోంది. దానికితోడు బీజేపీ సైతం నేరెళ్ల ఘటనపై అధికారపార్టీ వ్యవహారశైలిని తప్పుపట్టడం ఆపార్టీనేతలు జీర్ణించుకోలేకపోతున్నారు. ప్రతిపక్ష పార్టీల దూకుడుకు కళ్లెం వేసేందుకు టీఆర్ఎస్ నేతలు సమయాత్తం అవుతున్నారు. నేరెళ్ల వ్యవహారం రాజకీయంగా ఇబ్బందులు సృష్టిస్తుండడంతో క్షేత్రస్థాయిలో కూడా దిద్దుబాటు చర్యలపై అధికార పార్టీ దృష్టిసారిస్తోంది.







ఘనంగా 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా 71వ స్వాతంత్ర్య దిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. రాష్ట్ర రాజధానిలోని ప్రభుత్వ కార్యాలయాలతో పాటు ప్రైవేటు సంస్థలు, స్వచ్ఛంద సంస్థలు, రాజకీయ పార్టీల కార్యాలయాల్లో జెండావిష్కరణ చేసి సంబరాలు చేసుకున్నారు.

తెలంగాణ భవన్‌లో స్వాతంత్ర్య వేడుకలు

టీఆర్ఎస్ పార్టీ కార్యాలయం తెలంగాణ భవన్‌లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. హోంమంత్రి నాయిని నర్సింహారెడ్డి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడి మూడు సంవత్సరాల్లోనే అద్భుతమైన ప్రగతి సాధించామన్నారు. దేశంలోని ఇతర రాష్ట్రాలకు తెలంగాణ ఆదర్శంగా నిలుస్తోందని అన్నారు.

గాంధీభవన్‌లో జాతీయజెండా ఆవిష్కరించిన ఉత్తమ్

స్వాతంత్ర్యం వచ్చిన 70 ఏళ్లలోనే భారతావని ఎంతో అభివృద్ధి చెందిందని, మనదేశంతో పాటే స్వాతంత్ర్య పొందిన దేశాలు ఇప్పటికీ అసమానతలతో కొట్టుమిట్టాడుతున్నాయని టీ–పీసీసీ అధ్యక్షుడు ఉత్తమ్‌కుమార్‌రెడ్డి అన్నారు. దేశాన్ని ఎక్కువ కాలం పాలించిన కాంగ్రెస్ పార్టీ ప్రజలకు సమాన హక్కులను కల్పించడంలో సఫలీకృతమయిందన్నారు. గాంధీభవన్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఉత్తమ్‌కుమార్‌రెడ్డి జాతీయ జెండావిష్కరణ చేశారు. ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.

ఎన్టీఆర్‌భవన్‌లో త్రివర్ణపతాకాన్ని ఎగురవేసిన సుజనా

ఎన్టీఆర్ భవన్‌లో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కేంద్రమంత్రి సుజనాచౌదరి జాతీయజెండాను ఆవిష్కరించారు. ప్రపంచంలో ఎన్నో దేశాలకు స్వాతంత్ర్యం వచ్చినా మన దేశం మాదిరిగా ప్రజాస్వామ్యంగా ఏ దేశమూ ఎదగలేదని సుజనాచౌదరి అన్నారు. తెలంగాణలో ప్రస్తుత పాలకులు గత పాలకుల కంటే దారుణంగా ప్రజలను హింసిస్తున్నారని టీ–టీడీపీ కార్యనిర్వాహక అధ్యక్షుడు రేవంత్‌రెడ్డి ఆరోపించారు.

టీ–జాక్ కార్యాలయంలో స్వాతంత్ర్య వేడుకలు

టీ–జాక్ కార్యాలయంలో స్వాతంత్ర్య దిన వేడుకలు నిర్వహించారు. టీ–జాక్ ఛైర్మన్ కోదండరామ్ జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరుల త్యాగఫలంగా ఏర్పడిన దేశంలో నేటికీ సమస్యలు మాత్రం పరిష్కారం కాలేదన్నారు.

బసవతారకం ఆసుపత్రిలో : హైదరాబాద్ బంజారాహిల్స్‌లోని బసవతారకం క్యాన్సర్ ఆస్పత్రిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆస్పత్రి ఛైర్మన్ నందమూరి బాలకృష్ణ జాతీయజెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో పోరాటాల రక్తతర్పణ ఫలితంగా 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని జరుపు కుంటున్నామన్నారు.

అబార్కీశాఖ కార్యాలయంలో...

అబ్కారీ శాఖ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. అబ్కారీ శాఖ కమిషనర్ చంద్రవన్, డెరెక్టర్ అకున్ సబర్వాల్, బేవరేజెస్ కార్పోరేషన్ ఛైర్మన్ దేవీప్రసాద్, సిబ్బంది జాతీయగీతాన్ని ఆలపించి జెండావందనం చేశారు.

టీఎస్‌పీఎస్సీ కార్యాలయంలో జెండావిష్కరణ

టీఎస్‌పీఎస్‌సీ కార్యాలయంలో స్వాతంత్ర్యదిన వేడులక ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఛైర్మన్ చక్రపాణితో పాటు సభ్యులు, సిబ్బంది జాతీయజెండాను ఎగురవేశారు.

యువశక్తిని సమర్థంగా వినియోగించుకోవాలి



అమరావ, మేజర్‌న్యూస్: యువశక్తి, మానవ వనరులను సమృద్ధిగా వినియోగించుకుంటే భారత్ అగ్రదేశంగా మారుతుందని ఏపీ శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాదరావు అన్నారు. ఆంధ్రప్రదేశ్ అన్ని రంగాల్లోనూ దూసుకెళ్తోందని ప్రభుత్వాలు సంక్షేమ ఫలాలను అందరికీ అందించాలని సూచించారు. అమరావతిలోని అసెంబ్లీ భవనంలో నిర్వహించిన దేశ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రాభివృద్ధిలో ఉద్యోగులు, పారిశ్రామికవేత్తలు, ప్రజలు కీలకపాత్ర పోషిస్తున్నారని, వచ్చే ఏడాదికి రాష్ట్రం అభివృద్ధి పరంగా మరింత ముందుకు సాగాలని ఆయన ఆకాంక్షించారు. అమరావతిలో శాశ్వత అసెంబ్లీ భవనాల డిజైన్లు ఖరారయ్యాయని త్వరలోనే నిర్మాణ పనులు చేపడతామని స్పీకర్ వెల్లడించారు

నేడు అమరావతిలో ఇండో-యూకే ఆస్పత్రికి శంకుస్థాపన

అమరావతి, మేజర్‌న్యూస్: నవ్యాంధ్ర రాజధానిలో ప్రపంచస్థాయి టెక్నాలజీతో నిర్మించబోతున్న ఇండో–యూకే ఆస్పత్రికి సీఎం చంద్రబాబు శంకుస్థాపన చేయనున్నారు. మంగళగిరి మండలంలోని ఎర్రబాలెంలో రూ. వెయ్యి కోట్లతో ఆస్పత్రి నిర్మించనున్నారు. విజయవాడ వెన్యు కన్వెన్షన్‌లో ప్రారంభోత్సవ కార్యక్రమం జరగనుంది. ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రులు జేపీ నడ్డా, అనుప్రియా పటేల్, లండన్ కింగ్స్ ఆస్పత్రి ఛైర్మన్ కెర్సలాకే, లండన్ పార్లమెంట్ సభ్యులు ఆండ్రూమిచెల్, తదితరులు హాజరుకానున్నారు.

ఉద్యోగ నియామక నోటిపికేషన్ జారీ చేసిన టీఎస్‌పీఎస్సీ

2345 ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్లు

హైదరాబాద్, మేజర్‌న్యూస్: స్వాతంత్ర్య దినోత్సవం కానుకగా తెలంగాణ రాష్ట్ర పబ్లిక్ సర్వీస్ కమిషన్ భారీగా ఉద్యోగ నియామక ప్రకటనలు జారీచేసింది. వైద్య విధాన పరిషత్, వైద్య విద్య, బీమా వైద్య సేవలు, అటవీ శాఖల్లో 2345 ఉద్యోగాల భర్తీ కోసం నోటిఫికేషన్లు విడుదల చేసిది. వైద్య విధాన పరిషత్‌లో 205 సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, 10 డెంటల్ అసిస్టెంట్ సర్జన్ల భర్తీకి అభ్యర్థుల నుంచి దరఖాస్తులను ఆహ్వానించింది. వైద్య విద్యా సంచాలకుడి పరిధిలో 65 ట్యూటర్లు, రేడియోలాజికల్ ఫిజిక్స్‌లో అధ్యాపకుల పోస్టుల భర్తీ చేయనున్నట్లు ప్రకటించింది. బీమా వైద్య సేవల విభాగంలో 43 సివిల్ అసిస్టెంట్ సర్జన్లు, రెండు అసిస్టెంట్ ఫిజియో థెరపిస్ట్ ఉద్యోగాల భర్తీకి దరఖాస్తులను ఆహ్వానించింది. అటవీ శాఖలో 67 రేంజ్ ఆఫీసర్లు, 90 సెక్షన్ ఆఫీసర్లు, 1867 బీట్ ఆఫీసర్ల పోస్టుల భర్తీకి నోటిఫికేషన్లను జారీ చేసింది. నోటిఫికేషన్ల పూర్తి వివరాలు సంబంధిత వెబ్‌సైట్‌లో అందుబాటులో ఉంచినట్టు టీఎస్‌పీఎస్సీ అధికారులు తెలిపారు.

నాటి అమరుల త్యాగఫలమే నేటి స్వాతంత్ర్య దినోత్సవం : అల్లం నారాయణ



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఎందరో అమరుల త్యాగాల ఫలితమే నేటి మన స్వాతంత్ర్య దినోత్సవమని మీడియా అకాడమి ఛైర్మన్ అల్లం నారాయణ అన్నారు. మంగళవారం తెలంగాణ రాష్ట్ర మీడియా అకాడమి కార్యాలయంలో 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఛైర్మన్ అల్లం నారాయణ జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అమరుల స్ఫూర్తితో దేశాన్ని, రాష్ట్రాన్ని అగ్రస్థానంలో నిలపాలని అన్నారు. స్వాతంత్ర్యం కోసం కన్న కలలను సాకారం చేయడానికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అకాడమి కార్యదర్శి బి.రాజమౌళి, మేనేజర్ లక్ష్మణ్ కుమార్, నివేదిత, ప్రసాద్, రహమాన్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ ప్రజలకు నేను ముఖ్యసేవకుడిన్ని

- ఉద్యమంలో వెన్నంటి నిలిచిన ముస్లింలు
- ముస్లింలకు సేవ చేయడం తన బాధ్యత
- మైనార్టీలకు కార్పొరేట్ విద్యనందిస్తున్నాం
- ఒకొక్క విద్యార్థిపై 1.50 లక్షలు ఖర్చు
- 2024నాటికి రాష్ట్ర బడ్జెట్ ఐదులక్షల కోట్లు
- హజ్ యాత్రికులకు వీడ్కోలు పలికిన సీఎం కేసీఆర్



హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ ప్రజలకు తాను ముఖ్యసేవకుడ్ని అని ముఖ్యమంత్రి కే చంద్రశేఖర్‌రావు పేర్కొన్నారు. నాంపల్లిలోని హజ్ యాత్రికుల వీడ్కోలు సమావేశంలో ఆయనపాల్గొన్నారు. ఈ సందర్భంగా హజ్ యాత్రికుల బస్సును పచ్చ జెండా ఊపి ప్రారంభించారు. హజ్ యాత్రికులనుద్దేశించి కేసీఆర్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి అంటే ముఖ్యసేవకుడు అని పేర్కొన్నారు. ఉద్యమ సమయంలో ముస్లిం సోదరులు తన వెన్నంటి నడిచారని గుర్తు చేశారు. తనకు మద్దతుగా ఉన్న ముస్లిం సోదరులకు సేవ చేయడం తన బాధ్యత అని పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు అనంతరం మైనార్టీ విద్యార్థులకు కార్పొరేట్ స్థాయి విద్యను అందిస్తున్నామని తెలిపారు. గురుకుల పాఠశాలల్లో ఒక్కో విద్యార్థిపై రూ. 1.50 లక్షలు ఖర్చు చేస్తున్నామని చెప్పారు. ముస్లింల కోసం బడ్జెట్‌లో రూ. 1200 కోట్లు కేటాయించామని వెల్లడించారు. నిజాం రాజు అప్పట్లోనే అత్యంత ధనికుడు అని ఆయన పేర్కొన్నారు. నిజాం రాజుకు మక్కాలో అప్పట్లోనే వసతి ఏర్పాటు చేశారన్నారు. నిజాం నిర్మించిన భవనానికి ఉమ్మడి రాష్ట్రంలో రంగులు కూడా వేయలేదన్నారు. దేశంలోనే అభివృద్ధిలో తెలంగాణ ప్రథమ స్థానంలో నిలిచిందన్నారు. 2024 నాటికి తెలంగాణ బడ్జెట్ రూ. 5 లక్షల కోట్లకు చేరుకుంటుందని తెలిపారు. తెలంగాణ ప్రపంచానికే ఆదర్శం కావాలని సీఎం ఆశాభావం వ్యక్తం చేశారు. చిత్తశుద్ధితో ఉద్యమించి తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకున్నామని, అదే విధంగా బంగారు తెలంగాణకు కృషి చేస్తున్నామని కేసీఆర్ చెప్పారు.

పోలవరం పేరెత్తితేనే టీడీపీకి పూనకం : ఏపీ పీసీసీ విమర్శ



విజయవాడ, మేజర్‌న్యూస్: పోలవరం ప్రాజెక్టు పేరెత్తితేనే తెలుగుదేశం నాయకులకు పూనకం రావడం విడ్డూరంగా ఉందని ఏపీ పీసీసీ విమర్శించింది. ముడుపుల కోసమే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టి పోలవరం ప్రాజెక్టు నిర్మాణాన్ని నెత్తికెత్తుకున్నారన్న సంగతి కాదనలేని సత్యమని పేర్కొన్నారు. మంగళవారంనాడు ఏపీసీసీ ముఖ్య అధికార ప్రతినిధి కొలనుకొండ శివాజీ, ప్రధాన కార్యదర్శి నరహరిశెట్టి నరసింహారావు మంగళవారం ఆంధ్రరత్న భవన్‌లోని విలేకరులతో మాట్లాడారు. తెలుగుదేశం ప్రభుత్వం పోలవరం ప్రాజెక్టుపై ప్రజలను తప్పు దోవ పట్టిస్తున్నదన్నారు. అవాస్తవాలను ప్రచారం చేస్తున్నారని పోలవరం నిర్మాణం విషయంలో పురోగతి, నిధుల కేటాయింపుపై కాంగ్రెస్ పార్టీ తన బాధ్యతగా కేంద్రప్రభుత్వాన్ని ప్రశ్నిస్తుంటే ప్రాజెక్టును అడ్డుకుంటున్నారంటూ ముఖ్యమంత్రి, మంత్రులు, ఎంఎల్ఏలు సహా అధికార పార్టీ పెద్దలు ఎదురు దాడి చేస్తున్నారని విమర్శించారు. వీరి అవినీతి ఎక్కడ బయటపడి పోతుందోనని ఉలిక్కిపడుతున్నారన్నారు. టీడీపీ నేతలకు దమ్ముంటే కాంగ్రెస్ ఎంపీ కేవీపీ రామచంద్రరావు గారు విసిరిన సవాల్‌ను స్వీకరించాలని సవాల్ చేశారు. తాజాగా ముఖ్యమంత్రికి కేవీపీ రాసిన లేఖపై అర్థవంతమైన చర్చ చేయాలని డిమాండ్ చేశారు. వ్యక్తిగత విమర్శలు చేస్తే ప్రజలు నమ్మరని ప్రత్యేకించి జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు, ఎంఎల్‌సీ బుద్దా వెంకన్నలు కేవీపీ గారు ముఖ్యమంత్రి రాసిన లేఖపై నోటికొచ్చినట్లు మాట్లాడటాన్ని కాంగ్రెస్ పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నది. వీరికి నిజంగా పోలవరం ప్రాజెక్టుపై చిత్తశుద్ధి వుంటే కేవీపీ లేఖలో సంధించిన ప్రశ్నలకు సమాధానం చెప్పాలి గానీ కువిమర్శలు చేస్తూ నోటికొచ్చినట్లు మాట్లాడుతూ వాస్తవాలను కప్పి పుచ్చలేరని చెప్పారు.

న్యాయాన్ని గెలిపించండి

- వై.ఎస్.జగన్ పిలుపు
- ప్రత్యేక హొదాను తాకట్టుపెట్టి చంద్రబాబు కేసుల నుంచి రక్షణ పొందారు



నంద్యాల, మేజర్‌న్యూస్: ఉప ఎన్నికల్లో న్యాయనే గెలిపించండి అని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి నంద్యాల ఓటర్లకు పిలుపునిచ్చారు. ఓటరుకు రూ.5వేలు ఇచ్చి దేవుడి పటంపై ప్రమాణం చేయించుకుంటున్న చంద్రబాబు నాయుడు, ఆయన మనుషుల పట్ల ఓటర్లు లౌక్యంగా వ్యవహరించాలని కోరారు. ఆ సందర్భంలో దేవుణ్ని స్మరించుకుని లౌక్యంగా వ్యవహరించాలని, ధర్మానికి మాత్రమే ఓటు వేయాలని, న్యాయాన్ని గెలిపించాలని ప్రజలను అభ్యర్థించారు. నంద్యాల ఉప ఎన్నికలో భాగంగా మంగళవారం మూలసాగరంలో ప్రచారం నిర్వహించిన ఆయన ఫ్యాన్ గుర్తుకు ఓటేసి వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. మూడేళ్లుగా చంద్రబాబు ప్రజలను వంచిస్తున్న తీరును జగన్ వివరించారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీల్లో ఏ ఒక్కదానినీ చంద్రబాబు అమలు చేయలేదన్నారు. రుణమాఫీ చేస్తానని రైతులను, డ్వాక్రా మహిళలను మోసం చేశారని పేర్కొన్నారు. బాబు వస్తే జాబ్ వస్తుందని, జాబ్ రాకుంటే ఇంటికో రూ.2వేలు చొప్పున భృతి కల్పిస్తామని చెప్పారని గుర్తుచేశారు. ఆ లెక్కన ఈ 38 నెలల్లో చంద్రబాబు ఇంటింటికీ కలిపి రూ.76వేలు బాకాయి పడ్డారని పేర్కొన్నారు. మరోవైపు ఢిల్లీలో ప్రత్యేక హోదాను తాకట్టుపెట్టి తనపై ఉన్న కేసులనుంచి రక్షణ పొందారని విమర్శించారు. సరిగ్గా మూడేళ్ల కిందట ఇదే స్వాతంత్ర్యదినోత్సవం సందర్భంగా కర్నూలులో ముఖ్యమంత్రి హోదాలో ప్రసంగించిన చంద్రబాబు జిల్లాకు పలు హామీలిచ్చారని చెప్పారు. వాటిలో ఒక్కటి కూడా అమలుకు నోచుకోలేదని పేర్కొన్నారు. చంద్రబాబు దుర్మార్గ పాలనకు చరమగీతం పాడాల్సిన సమయం వచ్చిందన్నారు. వైసీపీ అభ్యర్థిని ఆశీర్వదించండి ధర్మానికి ఓటేసి, న్యాయాన్ని గెలిపించండి అని వైఎస్ జగన్ అన్నారు

గాంధీనగర్‌లో వైఎస్ జగన్ రోడ్ షో

ఉప ఎన్నికల ప్రచారంలో పాల్గొంటున్న వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డికి ప్రజలు అడుగడుగునా నీరాజనాలు పట్టారు. ఈ ఉదయం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న అనంతరం ఆయన ప్రచారాన్ని తిరిగి ప్రారంభించారు. ఏడో రోజు ప్రచారంలో భాగంగా రోడ్ షో గాంధీనగర్‌కు చేరుకుంది. పార్టీ నేతలు, కార్యకర్తలు వైఎస్ జగన్ కు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా భారీ ఎత్తున్న హాజరైన జన సందోహంను ఉద్దేశించి ఆయన ప్రసంగించనున్నారు.

వారం రోజుల్లో ఫీజు బకాయిలు విడుదల చేయాలి




హైదరాబాద్, మేజర్‌న్యూస్: తెలంగాణ ప్రభుత్వం వారం రోజుల్లోగా ఫీజుల బకాయిలు రూ.1800కోట్ల బడ్జెట్‌ను విడుదల చేయాలని, లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన చేపడతామని రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం సమావేశం హెచ్చరించింది. మంగళవారం హైదరాబాద్‌లో జరిగిన విద్యార్థి సంఘం సమావేశానికి ముఖ్య అతిథిగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షుడు ఆర్.కృష్ణయ్య హాజరై మాట్లాడారు. ఫీజు బకాయిలు విడుదల చేయకపోవడంతో ఆయా కళాశాలల యాజమాన్యం విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వకుండా వేదిస్తున్నాయని అన్నారు. కోర్సులు పూర్తయినా... సర్టిఫికెట్లు లేని కారణంగా ఉన్నత చదువులకు దూరమవుతున్నారని తెలిపారు. సాంకేతిక విద్య, ఇంజనీరింగ్ విద్యార్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నట్లు చెప్పారు. ఎన్నో పోరాటాల ఫలితంగా ఫీజుల రీయింబర్స్‌మెంట్ పథకాన్ని ప్రవేశపెట్టారని, నేటి ప్రభుత్వం ఈ పథకాన్ని ఎత్తివేసే దిశగా అడుగులు వేస్తుందని విమర్శించారు. సీఎం కేసీఆర్ కుల వృత్తులను ఆదుకోవడానికి వేల కోట్లు కేటాయించడం అభినందనీయమని, అదే విధంగా ఆయా కులాల వారి పిల్లల చదువుకోసం కేవలం రూ.1800కోట్ల బకాయిలను వెంటనే విడుదల చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ విద్యార్థులకు ఇస్తున్న మాదిరిగా బీసీ, ఈబీసీ విద్యార్థులకు ఇంజనీరింగ్, ఎంబీఏ, ఎంసీఏ కోర్సుల వారికి పూర్తి ఫీజులు మంజూరు చేయాలని కోరారు. బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలకు పెరిగిన డిమాండ్ మేరకు అదనంగా మరో 500బీసీ రెసిడెన్షియల్ పాఠశాలలను మంజూరు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు. విద్యార్థి సంఘం రాష్ట్ర కన్వీనర్ జి.అంజి అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో బీసీ నేతలు గుజ్జ కృష్ణ, శ్రీనివాస్, పి.సతీష్, టీఆర్.చందర్, జి.కృష్ణయాదవ్ తదితరులు పాల్గొన్నారు.

జెండా విష్కరణలో తెలంగాణ మంత్రులు

- సిరిసిల్లలో కేటీఆర్ జెండావిష్కరణ
- వరంగల్‌లో ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి

(హైదరాబాద్, న్యూస్ నెట్‌వర్క్): తెలంగాణ రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో జాతీయ జెండా రెపరెపలాడింది. తెలంగాణలో హైదరాబాద్ తర్వాత వరంగల్ నగరాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడంపై ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారని ఉపముఖ్యమంత్రి కడియం శ్రీహరి అన్నారు. ఇందులో భాగంగానే వరంగల్ నగరానికి హెల్త్ యూనివర్శిటీ, పాస్‌పోర్టు సేవా కేంద్రం, హైదరాబాద్ పబ్లిక్ స్కూల్, అగ్రి కళాశాల, వెటర్నరీ కళాశాల, సైనిక్ స్కూల్ ఇలా ఇనేక సౌకర్యాలు కల్పించారన్నారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని హన్మకొండలోని జిల్లా పోలీస్ పరేడ్ మైదానంలో ఆయన జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. వరంగల్‌ను ఐటీ హబ్, ఎడ్యుకేషనల్ హబ్‌గా అభివృద్ధి చేసేందుకు విద్యాసంస్థలు, ఐటీ సంస్థలను ఇక్కటికి తీసుకొచ్చే ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. ప్రజలే కేంద్ర బిందువుగా వారి సమస్యల శాశ్వత పరిష్కారమే ధ్యేయంగా సుపరిపాలన సాగుతోందని పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ పేర్కొన్నారు. రాజన్న సిరిసిల్ల జిల్లాలో స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న కేటీఆర్ జాతీయ జెండాను ఆవిష్కరించారు. దేశ స్వాతంత్ర్యం కోసం పోరాడిన యోధులకు జోహార్లు అర్పించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ అభివృద్ధికి ప్రతిఒక్కరూ తోడ్పాటు అందించాలని ఆకాంక్షించారు. కరీంనగర్ పోలీసు కవాతు మైదానంలో నిర్వహించిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఆర్థికమంత్రి ఈటల రాజేందర్ పాల్గొన్నారు. జాతీయజెండాను ఆవిష్కరించి వందనం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎల్లంపల్లి నుంచి మధ్య మానేరుకు వచ్చే డిసెంబర్‌లోగా అనుసంధానం పూర్తిచేసి సాగునీటి కొరత లేకుండా చేస్తామన్నారు. అనంతరం 18 మంది స్వాతంత్ర్య సమరయోధులను సత్కరించారు. ఆదిలాబాద్ పోలీస్ పరేడ్ మైదానంలో మంత్రి జోగు రామన్న జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. జిల్లా కలెక్టర్ బుద్ధ ప్రకాశ్ ఎం.జ్యోతి, జిల్లా ప్రధాన న్యాయమూర్తి అరుణసారిక, ఎస్పీ శ్రీనివాస్, బోథ్ శాసనసభ్యుడు రాథోడ్ బాపురావ్‌తో కలిసి ఆయన స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్నారు. ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం కృతనిశ్చయంతో పనిచేస్తున్నట్లు మంత్రి పేర్కొన్నారు. పాలమూరు సమగ్రాభివృద్ధికి ప్రభుత్వం శాయశక్తులా కృషి చేస్తోందని వైద్యారోగ్య శాఖ మంత్రి లక్ష్మారెడ్డి తెలిపారు. మహబూబ్‌నగర్ జిల్లాను సస్యశ్యామలం చేసే దిశగా భీమ, కోయిల్‌సాగర్ ఎత్తిపోతల పథకాల ద్వారా ఈ ఖరీఫ్‌లో కొత్తగా 2లక్షల ఎకరాలకు సాగునీరందించేందుకు కృషి చేస్తున్నట్లు చెప్పారు. మహబూబ్‌నగర్‌లోని పోలీస్ పరేడ్ మైదానంలో మంత్రి జాతీయ జెండాను ఎగురవేశారు. మిషన్ భగీరథ పథకాన్ని డిసెంబర్ నాటికి పూర్తిచేసి ఇంటింటికీ నీరందిస్తామని మంత్రి తెలిపారు. నాగర్‌కర్నూలు పోలీస్ పరేడ్ మైదానంలో నిర్వహించిన స్వాతంత్ర్య దిన వేడుకల్లో మంత్రి జూపల్లి కృష్ణారావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. జిల్లాలో 4.60లక్షల ఎకరాలు సాగులోకి తీసుకురావడానికి రూ.37,800కోట్ల వ్యయంతో పథకాలు రూపొందించినట్లు చెప్పారు. కేసీఆర్ హయాంలో తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా విలసిల్లు తుందన్నారు ప్రజల అండదండలే మాకు తిరుగులేని ఆత్మబలం అని రాష్ట్ర ఐటీ, మున్సిపల్ శాఖ మంత్రి కే. తారకరామారావు పేర్కొన్నారు. మంగళవారం రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ కాలేజీ గ్రౌండ్‌లో జరిగిన పంద్రాగస్టు వేడుకల్లో పాల్గొన్నారు. అనంతరం ప్రసంగిస్తూ... సకల జనుల సంక్షేమం కోసం దీక్షతో ముందుకు సాగుతున్నామన్నారు. సిరిసిల్ల నేతన్నల కోసం ఆర్డర్‌లు ఇప్పించి ఉపాధి కల్పిస్తున్నామని, సిరిసిల్ల నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా తీర్చిదిద్దుతామన్నారు. జిల్లాలో భూసెటిల్‌మెంట్స్, భూకబ్జాలను పూర్తిగా నిరోధించామన్నారు.



సంపాదకీయం

editpage@suryaa.com

“దేశంలో పేరుకుపోయిన నల్లధనం వెలికి తెచ్చేందుకు ఇటీవలి కాలంలో చర్యలు ముమ్మరమయ్యాయి. అదే విధంగా విదేశాల్లో నిల్వపడిపోయిన నల్లధనం వెలికి తెచ్చేందుకు చర్యలు కూడా వేగంగానే సాగుతున్నాయి. విదేశాలలో నల్లకుబేరుల వివరాలు బయటకు రావాలంటే డబుల్‌ట్యాక్సేషన్ ఎవాయిడెన్స్ ఎగ్రిమెంట్ (డిటిఏఏ) కుదిరిన దేశాల మధ్య నల్లధనం దాచుకున్న వారి వివరాలు ఇచ్చిపుచ్చుకునే వీలున్నది. స్విట్జర్లాండ్‌తో మన దేశానికి డిటిఏఏ ఒప్పందం 2000 సంవత్సరంలో కుదిరింది. అయితే అప్పటి నుంచి సమాచార మార్పిడి జరగలేదు. పదేళ్ల యుపిఏ పాలనలో దీనికి సంబంధించి ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. దాంతో విదేశాల్లో నల్లధనం దాచుకున్న వారి పేర్లు బయటకు రాలేదు. యుపిఏ ప్రభుత్వానికి కాలంతీరి కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి స్వదేశంలో, విదేశంలో కూడా నల్లధనం దాచుకున్న వారిని వెలికి తీసుకువచ్చేందుకు చర్యలు ముమ్మరమయ్యాయి. సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటుకు అంగీకరించడం నుంచి స్విట్జర్లాండ్ ప్రభుత్వంతో చురుకుగా చర్చలు జరపడం వరకు ఒక పద్ధతి ప్రకారం కేంద్ర ప్రభుత్వం నడుచుకుంది. దాంతో వేగంగా ఫలితాలు వస్తున్నాయి.

ఓ వైపు నుంచి చైనా, మరో వైపు నుంచి పాకిస్తాన్, అంతర్గతంగా విపక్షాల విమర్శలు, జీఎస్టీ వంటి కీలక సంస్కరణల అమలు, నోట్ల రద్దు తరువాత తగ్గిన వృద్ధి రేటు తదితర ఎన్నో అంశాలు ఉక్కిరిబిక్కిరి చేస్తున్న వేళ యావత్ దేశ ప్రజలకు మేలిమి సందేశం ఇచ్చే ఉద్దేశ్యంతో ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ ఎర్రకోట ప్రసంగాన్ని ఎక్కుపెట్టారు. నిరుపేద కుటుంబాలకు ఆర్థిక స్వయం ప్రతిపత్తి కల్పించే విధంగా ఇప్పటికే తీసుకున్న చర్యలతో పాటు ఇకపై చేపట్టబోయే కార్యక్రమాలను విస్పష్టంగా ప్రజల ముందు ఉంచడంలో ప్రధాని మోడీ కృతకృత్యుడయ్యారు. ఎన్నో అంశాలను ప్రస్తావించిన ఆయన, సరిహద్దుల్లో దేశాన్ని కాపాడుతున్న జవాన్ల నుంచి గోరఖ్‌పూర్ చిన్నారుల మరణాల వరకు, అసోంను ముంచెత్తుతున్న వరదల నుంచి, నల్లధనం వెలికి తీత విషయంలో తన అభిప్రాయం వరకూ ప్రధాని మోడీ ఇచ్చిన వివరణ సంతృప్తికరంగానే ఉంది. తాను పదవీబాధ్యతలు స్వీకరించేనాటికి దేశంలో కేంద్ర దర్యాప్తు సంస్థ (సిబిఐ) నల్లధనానికి సంబంధించిన 800 కేసులను మాత్రమే దర్యాప్తు చేస్తుండగా ఇప్పుడు ఆ కేసులు 1,800కు పెరిగాయని ప్రధాని వెల్లడించారు. ఆ స్థాయిలో కేసులు నమోదై దర్యాప్తులు సాగుతున్నాయంటే అవినీతిపై తాను ఎంత పెద్ద పోరాటం చేస్తున్నారో చెప్పకనే చెప్పారు. స్వల్ప కాలంలోనే మూడు లక్షల కోట్ల రూపాయలు దేశానికి సమకూర్చామని ఇంత కాలం ఇలాంటి వనరులను దోచుకుంటున్నారని ప్రధాని చెప్పారు. అవినీతిని నిర్మూలించేందుకు తీసుకుంటున్న చర్యలు మంచి ఫలితాలను ఇస్తున్నాయని ఆయన చెప్పారు.

నిజంగానే దేశంలో పేరుకుపోయిన నల్లధనం వెలికి తెచ్చేందుకు ఇటీవలి కాలంలో చర్యలు ముమ్మరమయ్యాయి. అదే విధంగా విదేశాల్లో నిల్వపడిపోయిన నల్లధనం వెలికి తెచ్చేందుకు చర్యలు కూడా వేగంగానే సాగుతున్నాయి. విదేశాలలో నల్లకుబేరుల వివరాలు బయటకు రావాలంటే డబుల్‌ట్యాక్సేషన్ ఎవాయిడెన్స్ ఎగ్రిమెంట్ (డిటిఏఏ) కుదిరిన దేశాల మధ్య నల్లధనం దాచుకున్న వారి వివరాలు ఇచ్చిపుచ్చుకునే వీలున్నది. స్విట్జర్లాండ్‌తో మన దేశానికి డిటిఏఏ ఒప్పందం 2000 సంవత్సరంలో కుదిరింది. అయితే అప్పటి నుంచి సమాచార మార్పిడి జరగలేదు. పదేళ్ల యుపిఏ పాలనలో దీనికి సంబంధించి ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదు. దాంతో విదేశాల్లో నల్లధనం దాచుకున్న వారి పేర్లు బయటకు రాలేదు. యుపిఏ ప్రభుత్వానికి కాలంతీరి కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం వచ్చిన నాటి నుంచి స్వదేశంలో, విదేశంలో కూడా నల్లధనం దాచుకున్న వారిని వెలికి తీసుకువచ్చేందుకు చర్యలు ముమ్మరమయ్యాయి. సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఆధ్వర్యంలో ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటుకు అంగీకరించడం నుంచి స్విట్జర్లాండ్ ప్రభుత్వంతో చురుకుగా చర్చలు జరపడం వరకు ఒక పద్ధతి ప్రకారం కేంద్ర ప్రభుత్వం నడుచుకుంది. దాంతో వేగంగా ఫలితాలు వస్తున్నాయి.

ఇంతకాలం దోబూచులాడిన నల్లకుబేరుల పేర్లు ఒక్కొక్కటిగా బయటపడుతుండటం కొందరికి ఇరకాటంగా

స్ఫూర్తినిచ్చిన మోడీ

ఉండవచ్చుగానీ జనసామాన్యానికి మాత్రం ఆనందం కలిగించే విషయమే. నల్లధనం వ్యవహారంలో భారత్‌తో కుదుర్చుకున్న ఒప్పందంతో స్విస్ బ్యాంక్ ఇప్పటికి 628 మంది సమాచారాన్ని సిట్‌కు సమర్పించింది. లండన్‌లోని హెచ్‌ఎస్‌బీసీలో 1195 మంది భారతీయులకు అకౌంట్లు ఉన్నట్లు వెల్లడించింది. ఆ నివేదిక ప్రకారం భారతీయుల అకౌంట్ల మొత్తం విలువ రూ.25,420 కోట్లు ఉంటుందని అంచనా. ఇంటర్నేషనల్ కన్సోర్టియం ఆఫ్ ఇన్వెస్టిగేటివ్ జర్నలిస్టు (ఐసిఐజె) దర్యాప్తులో ఈ నల్లధనం వెలుగులోకి వచ్చింది. నల్లధనాన్ని బయటికి తీవాలనే ఉద్దేశంతో అంతర్జాతీయ క్రిమినల్స్, బడా రాజకీయ నాయకులు, వ్యాపారవేత్తలు అవినీతి సొమ్మును స్విస్ బ్యాంకుల్లో దాచి ఉంటారని తనిఖీలు నిర్వహించినట్లు ఐసీఐజే జర్నలిస్టు ఒకరు గతంలో తెలిపారు.

అవినీతి చేసే వారు, అవినీతిని ప్రోత్సహించే వారు కూడా అవినీతి నిరోధానికి సంబంధించిన సలహాలు ఇస్తుంటారని ప్రధాని నరేంద్ర మోడీ చమత్కరించారు. అలాంటి వారు సలహాలు ఇస్తే అవినీతి ఎలా అంతమౌతుందని ఆయన వేసిన ప్రశ్న ఆలోచింపదగినదే. అవినీతికి పాల్పడే వ్యక్తులు ఇచ్చే సలహాల వల్ల అవినీతి ఆగదని ఆయన విస్పష్టంగా పేర్కొన్నారు. కేంద్ర మంత్రి సుష్మా స్వరాజ్, రాజస్థాన్, మధ్యప్రదేశ్ రాష్ట్రాల ముఖ్య మంత్రులు, మహారాష్ట్ర మంత్రులు చేసిన నిర్వాకంతో ఇప్పటి వరకూ మౌనంగా ఉన్న ప్రధాని స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా గొంతెత్తి మాట్లాడారు. మళ్లీ ఏడాది కిందటి మోడీని గుర్తు చేశారు. సమష్టి కృషితోనే సమీకృత అభివృద్ధి సాధ్యమని ఆయన పదేపదే చెప్పారు. దేశంలో పేదరికాన్ని నిర్మూలించడమే లక్ష్యంగా 125 కోట్ల మంది భారతీయులు టీమిండియాగా పనిచేద్దామని ప్రధానమంత్రి పిలుపునిచ్చారు. పేదల కోసం ఎన్నో పథకాలు ప్రవేశపెడుతున్నామన్న ఆయన, మన పథకాలు, వ్యవస్థలు పేదలకు ఉపయోగపడాలన్నారు. కులతత్వం, మతతత్వం దేశాన్ని పట్టి పీడిస్తున్నాయన్న ప్రధాని, అభివృద్ధి నినాదంతో వీటన్నింటిని భూస్థాపితం చేయాలని పిలుపునిచ్చారు. దేశాభివృద్ధికి పాటుపడాల్సిన బాధ్యత మనందరిపై ఉందంటూ మతఛాందసానికి ఎటువంటి పరిస్థితుల్లో తావుండకూడదని స్పష్టం చేశారు. భిన్నత్వంలో ఏకత్వం అన్న భారతతత్వమే ప్రపంచానికి దిక్సూచిగా ఉందన్నారు. దేశంలో ఒక ఉద్యమంగా వ్యాపించిన స్వచ్ఛ భారత్ కార్యక్రమాన్ని ప్రధాని ప్రస్తావిస్తూ స్వచ్ఛ భారత్ ప్రతి భారతీయుడిని కదిలించిందని చెప్పారు. గతంలో తాను ఎర్రకోట నుంచి మరుగుదొడ్ల గురించి మాట్లాడితే ఈయనేం ప్రధాని అంటూ ఎద్దేవా చేశారన్నారు. ఇప్పుడు చిన్నారులే స్వచ్ఛ భారత్‌కు బ్రాండ్ అంబాసిడర్లుగా మారారంటూ ఇళ్లను స్వచ్ఛంగా ఉంచే బాధ్యతను బాలలు స్వీకరించారని వారిని అభినందించారు.

పేదలను ఆర్థికంగా బలోపేతం చేసే భారత ఆర్థిక వ్యవస్థకు ఢోకా ఉండదని ఆయన అన్నారు. మన ప్రణాళికలు, ఆలోచనలు దేశాభివృద్ధికి కొత్తదారులు వేయాలన్న ప్రధానమంత్రి, జన్‌ధన్ యోజన మంచి ఫలితాలనిచ్చిందని, ఒక్క పిలుపుతో పేదలంతా బ్యాంకు ఖాతాలు తెరిచారని తన హర్షాన్ని తెలియజేశారు. ఊహించినదానికి భిన్నంగా వేల కోట్ల రూపాయలు బ్యాంకుల్లో జమయ్యాయంటూ ఇది భారత పేదలు సాధించిన విజయమని పేర్కొన్నారు. రాజకీయ అడ్డంకులు దాటి ఆర్థిక సంస్కరణలు ముందుకు వెళ్తాయని ఆశాభావం కూడా ప్రధాని వ్యక్తం చేశారు. దేశంలో మందకొడిగాసాగుతున్న ఆర్థిక సంస్కరణలు వేగవంతం అయితే మరింత మేలు కలుగుతుంది.

అస్థిత్వం కోల్పోతున్న విశ్వ విద్యాలయాలు

మోటె చిరంజీవి, సెల్: 9949194327

- 138 దేశాల్లో భారత్ 81వ స్థానం సాధించింది
- సమయానికి ఫలితాలను రాక విద్యార్థుల జీవితాలతో చెలగాటం
- కాంట్రాక్టు అధ్యాపకులతో విద్యా విధానం
- సిలబస్ పూర్తి చేసి పకడ్బంధీగా పరీక్షలు నిర్వహించాలి
- విద్యార్థులను పరిశోధన రంగాలవైపు మళ్లించాలి



విశ్వవిద్యాలయం అనగా ఉన్నత విద్యాభ్యాసం మరియు పరిశోధనలు జరిపే విద్యాలయం.అయితే విశ్వవిద్యాలయాల్లో విద్య మరియు విద్యా ప్రమాణాలు చాలా వరకు దిన దినము తగ్గిపోతూ విశ్వ విద్యాలయాల ప్రాధాన్యత తగ్గిపో తుంది. విశ్వ విద్యాలయాలు విద్యార్థుల 0యొక్క ఉన్నత భవితవ్యానికి, ఉన్నత విద్యను అందించడంలో పాటుపడుతున్నాయి. ఉన్నత విద్యను అందించడంలో మన దేశంలో ఉన్న విశ్వ విద్యాలయాలకు మంచి గుర్తింపు ఉంది. అది ఇప్పటి ది కాదు ఉన్నత విద్యకు సంబంధించి ప్రపంచ ఆర్థిక వేదిక (వరల్డ్ ఎకానమిక్ ఫోరమ్) ర్యాంకింగుల్లో 138 దేశాల్లో భారత్ 81వ స్థానం సాధించింది. ఒకప్పుడు మనదేశం యావత్ ప్రపంచానికే దిక్సూచిగా వెలుగొందింది. నలందా, తక్షశిల వంటి విశ్వవిద్యాలయాలు 500 ఏళ్ళ క్రితమే ప్రపంచంలోని వివిధ ప్రాంతాల నుండి విద్యార్థులను ఆకర్షించాయి. అవుడు ఉన్న అత్యున్నత స్థాయి విద్యాప్రమాణాలు ఇవుడు చాలా వరకు తగ్గిపోతున్నాయి. నేటి విశ్వవిద్యాలయాల్లో విద్యా విధానం చూసినట్లైతే సమయానికి పరీక్షలు నిర్వహించక, సమయానికి ఫలితాలను అందించక విద్యార్థుల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారు. నేటి విద్యా విధానంలో నాణ్యత లోపించింది. సమయపాలన పాటించకుండా వారికి తోచిన సమయంలో వచ్చి పాఠాలు బోధించడం ఒకటైతే, సిలబస్ పూర్తి కాకముందే పరీక్షలు నిర్వహించడానికి టైంటేబుల్ ఇవ్వడం, దానిని పలుమార్లు వాయిదాలు వేయడం వల్ల విద్యార్థులు చాలా నష్టపోతున్నారు. అంతేకాకుండా విశ్వవిద్యాలయాల పనితీరు కూడా అధ్వాన్నంగా తయారైంది. పాలనాధికారులు లేక విద్యా విధానం రోజు రోజుకి తగ్గిపోతుంది. విశ్వ విద్యాలయాలు విజ్ఞాన కేంద్రాలని పిలుస్తున్న తరుణంలో విద్యా బుద్దులు నేర్పే అధ్యాపకుల కొరత వల్ల పార్ట్ టైం, కాంట్రాక్టు అధ్యాపకులతో విద్యా విధానం గావించి నెట్టుకొస్తున్నారు. అంటే విశ్వ విద్యాలయాలు ఎంత దీన స్థితిలో ఉన్నాయో మనము అర్థం చేసుకోవచ్చు. ముఖ్యంగా విశ్వవిద్యాలయాల్లో పరిపాలన అధికారులు సరిగా లేక తరచూ యూనివర్సిటీ పరిధిలో ఏదో ఒక అల్లరి, అలజడులు జరుగుతున్నాయి. దీనికి యూనివర్సిటీలో గల ప్రొఫెసర్‌లు ఎవరికి వారే యమునా తీరే అన్న చందంగా వ్యవహరిస్తున్నారు.

విద్యా విధానంను మనం పరిశీలించనట్లయితే ఉదా జెఎన్‌యు మరియు హెచ్‌సియు వంటి వాటిలో సంవత్సరాకాలానికి సంబంధించి అకాడమిక్ ఇయర్ క్యాలెండర్స్‌ను విడుదల చేయడం, ఏ బంద్‌లు వచ్చినా దానికి అనుకూలంగా తరగుతులు నిర్వహించడం, సిలబస్ పూర్తి చేసి పకడ్బంధీగా పరీక్షలు నిర్వహించి సకాలంలో వాటి ఫలితాలను అందివ్వడం జరుగుతుంది. అయితే మిగతా యూనివర్సిటీలలో ఆ పరిస్థితి కనబడదు. ఏ బంద్ లు వచ్చినా యూనివర్సిటీలకు బంద్ ప్రకటించడం, పరీక్షలు వాయిదా వేయడం ద్వారా విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఇబ్బంది పడడం మనకు కనిపిస్తుంది. పనితీరులో కూడా చాలా తప్పులుంటున్నాయి. ప్రస్తుతం డిగ్రీ విధానంలో సిబిసిఎస్ ద్వారా సెమిస్టర్ దేశవ్యాప్తంగా నడపడం జరుగుతుంది. అయితే ఇందులో ఆయా డిపార్ట్‌మెంట్‌లలో అవగాహన సదస్సులు నిర్వహించడం జరిగింది. కొన్ని డిపార్ట్‌మెంట్‌లలో అవగాహన సదస్సులు నిర్వహించలేదు. అలాంటి తరుణంలో ఆయా సబ్జెక్టులలో ఎలా పరీక్ష ఉంటు ంది. ఎలా పరీక్షను నిర్వహిస్తారు. ఇంటర్నల్ మార్క్సు మరియు ఇంటర్నల్ పరీక్షలు ఎలా నిర్వహించాలి, ఎన్ని నిర్వహించాలి, ప్రాక్టికల్స్‌లో ప్రశ్నాపత్రం ఏ విధంగా ఇవ్వాలి అనే అంశాన్ని మరిచిపోయారు. అయినా ఇంటర్నల్ పరీక్షలు ప్రాక్టికల్ పరీక్షలు అయిపోయాయి. థియరీ పరీక్షలలో కూడా అవగాహన కల్పించలేదు. వర్సిటీ ప్రాంగణాల్లో అందిస్తున్న కోర్సుల్లో విద్యార్థులు పూర్తి స్థాయిలో చేరుతున్న విశ్వవిద్యాలయ పిజి కళాశాలల్లో మాత్రం చాలా సీట్లు ఖాళీగానే ఉంటున్నాయి. ఎంబిఎ, ఎంసిఎ సీట్లు నిండటం లేదు. ఇలా చాలా కోర్సుల్లో చాలా సీట్లు ఖాళీగానే ఉన్నాయి.

అడ్మిషన్ల ప్రక్రియ కూడా ఒక పద్దతిగా జరగడం లేదు అని చెబుతున్నారు. ఒక సారి వారి సమయం ఇవ్వడం ఒకసారి సమయాన్ని తీసివేయడం అలాగే పక్కా షెడ్యూలు లేక కూడా అడ్మిషన్ ప్రక్రియలో నాణ్యత లోపించింది. పిహెచ్.డి. విషయానికొస్తే 2013 లో జరిగిన పిహెచ్.డి. ఎంట్రన్స్ ఎగ్జామ్స్‌కి కొద్ది రోజుల క్రితం అడ్మిషన్లు ప్రారంభించడం జరిగింది, కాకతీయ విశ్వవిద్యాలయంలో పిహెచ్.డి. వ్రాత పరీక్షల జరిగిన 3 సం॥ల తర్వాతే అడ్మిషన్ల ప్రక్రియ మొదలైంది అంతే కాదు పిహెచ్.డి. కోసం కామన్ ఎంట్రన్స్ టెస్ట్‌ను పెడదామంటే విద్యార్థులు దానిని వ్యతిరేకిస్తున్నారు. అంటే మంచి జ్ఞానం కలిగిన విద్యార్థులు కాకుండా ఎవరికి పడితే వారికి పిహెచ్.డి. అడ్మిషన్ ఇచ్చే సంస్కృతి విడనాడాలి.

విద్యానాణ్యత ఎందుకంటే యూనివర్సిటీలలో చాలా మట్టుకు సరియైన అధ్యాపకులు లేక పార్ట్ టైం, కాంట్రాక్టు అధ్యాపకులచే గత 1520 సంవత్సరాల నుండి విద్యాబోధనను గావిస్తున్నారు. అలాగే విద్యార్థులలో కమ్యూనికేషన్ స్కిల్స్ కూడా లేవు. ఆ దిశగా అనగా అవి పెంపొందించే దిశగా విద్యా విధానం సాగడం లేదు. క్లాసులు తీసుకున్నామా ? జీతాలు వచ్చాయా ? అనేది ఆలోచిస్తున్నారు తప్పితే యూనివర్సిటీలలో ర్యాంకులు వచ్చే దిశగా ప్రయత్నాలు చేయడం లేదు. ప్రభుత్వ కళాశాలలు, ప్రభుత్వ విశ్వవిద్యాల్లోకి తమ పిల్లలను పంపని సంపన్నులు సహజంగానే వాటిలో నాణ్యమైన విద్య అవసరాన్ని గుర్తించడంలేదు. అసలు ఆ విషయాన్ని పట్టించుకోవడం లేదు. తమ పిల్లలు చదువుకునే ఉన్నత విద్యా సంస్థలో మాత్రం ప్రామాణిక విద్యాబోధనను కోరుకుంటున్నారు. అయితే నేటి విశ్వవిద్యాలయాలలో అధ్యాపకుల కొరత నైపుణ్యాలు లేని అధ్యాపకులతో బోధన, విద్యార్థులకు విశ్వవిద్యాలయాల్లో సరియైన వసతులు లేక, వారికి మంచి బోధన అందడం లేదు అత్యధిక మార్కులు, ఉన్నత విద్యా సంస్థల్లో ప్రవేశాలే ఏకైక లక్ష్యంగా మారడంతో విద్యార్థులు శారీరకంగా, మానసికంగా కుంగిపోతున్నారు. ఈ పరిస్థితిని మెరుగు పరచడానికి అధ్యాపకులు గాని, సంబంధిత అధికారులు గాని ప్రయత్నిస్తున్న దాఖలాలు లేవు. ఉన్నత విద్యాసంస్థలు ఇలా తయారయ్యాయి. కనుకే దేశంలో గొప్ప వైజ్ఞానికులు మేధావులు రాను రాను విశ్వవిద్యాలయాల్లో కనుమరుగవుతున్నారు.

విశ్వ విద్యాలయాల్లో అధ్యాపకుల కొరత చాలా ఉంది. ఉస్మానియా యూనివర్సిటీ ప్రస్తుత బోధకులు 595 ఉంటే ఖాళీలు 669, కాకతీయ యూనివర్సిటీలో 182 మంది బోధకులు ఉంటే 209 ఖాళీల ఉన్నాయి. జెఎన్‌టియు హైదరాబాద్‌లో 210 మంది ప్రస్తుతానికి బోధకులుగా ఉంటే 199 మంది అవసరం ఉంది అనగా 199 ఖాళీలు ఉన్నాయి. **JNAFAU** ప్రస్తుతానికి 28 మంది బోధకులున్నారు. ఇంకా 28 ఖాళీలు ఖాళీగా ఉన్నాయి. మహాత్మాగాంధీ యూనివర్సిటీలో ప్రస్తుతానికి పనిచేస్తున్న శాశ్వత బోధకులు 36 మంది ఉంటే ఇంకా 34 ఖాళీలున్నాయి. పాలమూరు యూనివర్సిటీలో 63 మంది, శాతవాహన యూనివర్సిటీలో 40 మంది, తెలుగు యూనివర్సిటీలో 32 మంది, ఆర్‌జియుకెటి యూనివర్సిటీలో 146, తెలంగాణ యూనివర్సిటీలో 54 మంది అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 30 మంది బోధకులకు ఖాళీలున్నాయి. ఇవన్నీ భర్తీ చేసేది ఎప్పుడు అనే ప్రశ్నకు సమాధానం లేదు. ఒకవేళ భర్తీ చేస్తే నిరుద్యోగులకు నీడనిచ్చిన వారవుతారు. విద్యార్థులకు మంచి విద్యాబోధన అందుతుంది. ఈ పోస్టులను భర్తీ చేస్తే నాణ్యమైన విద్యను విద్యార్థులకు మనం అందించవచ్చు. ఇవ్వుడున్న గణాంకాల ప్రకారం దేశం మొత్తం మీద 759 విశ్వవిద్యాలయాలు, 37000 కళాశాలలున్నాయి. కాని యుజిసి ద్వారా నిధులు పొందియున్నది 217 విశ్వవిద్యాలయాలు అయితే, కళాశాలలు మాత్రం 28% మాత్రమే సరిపడ నిధులు కూడా విశ్వవిద్యాలయాలకు రాకపోవడం వల్ల విశ్వవిద్యాలయాల్లో సమయానికి పరీక్షలు నిర్వహించక, సరైన సమయంలో వాటి ఫలితాలను అందించక విద్యార్థులు ఒక సంవత్సర కాలాన్ని పోగొట్టుకుంటున్నారు. పరిశోధనలకు, పరిశోధక విద్యార్థులకు నిధులను చాలా తక్కువగా కేటాయించడం వల్ల మనదేశ యువత బయటి దేశాలలో పరిశోధనలు చేసి మంచి పేరు తెచ్చుకుంటున్నారు. కానీ మనదేశంలో ఆ పరిస్థితి లేదు. ఉన్నా కాని అర కొర వసతులతో తన పరిశోధనను పూర్తి చేస్తున్నాడు. తప్పితే వారిలో ఉన్న సృజనాత్మకత మరియు పరిశోధన శక్తిని సరిగా వెలికితీయలేక పోతున్నారు.

విశ్వవిద్యాలయాలు డబ్బులేని నిరుపేదలకు, పేదరకిం ఉన్న మేధావులకు దేవాలయాలు అంటున్నారు. కని అలాంటి మేధావులు సైతం నైపుణ్యాలను పెంపొందించుకునే విధంగా బోధనను అందించడం లేదు అనేది నగ్న సత్యం ఏది ఏమైనప్పటికి విశ్వవిద్యాలయాలను ప్రక్షాళన చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. అలా చేస్తేనే విద్యావ్యవస్థ మెరుగుపడుతుంది. అందుకోసం ప్రభుత్వం కొన్ని ఆర్థిక నిర్ణయాలు తద్వారా కొంతమంది నిరుద్యోగులకు ఉపాధి దొరుకుతుంది. తద్వారా నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందించవచ్చు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఇవుడున్న బడ్జెట్‌లో విద్యావ్యవస్థకు, పరిశోధనలకై అధికంగా బడ్జెట్ కేటాయించాలి. కొత్త పరిశోధనలకై ప్రోత్సహించాలి. అవుడే కొత్త ఆవిష్కరణలు జరుగుతాయి. విశ్వ విద్యాలయాలను మెరుగు పరచడానికి వెంటనే శాశ్వత అధ్యాపకులను నియమించాలి. అవ్పుడే మెరుగైన విద్యను అందించడం జరుగుతుంది. ఇవ్వుడున్న విశ్వవిద్యాలయాల వి.సి.ల నియామకం ఒక పద్ధతి ప్రకారం జరగలేదనే చెప్పాలి. కనీసం ప్రొఫెసర్‌గా 10 సం॥లు అనుభవమున్న వారినే వి.సి. గా నియమించాలి అనే నిబంధనను తుంగలో తొక్కి అనుభవం లేని వారిని అందలం ఎక్కించారు. ఇలా ఒక్క విషయం చెప్పలేము విసిల నియామకంలో రాజకీయ ప్రజాప్రతినిధుల జోక్యం ఉండకుండా ఉంటే మంచి లక్షణాలు, ఉత్తమ అనుభవం ఉన్నవారు విసిలు అవుతారు, తద్వారా విశ్వవిద్యాలయాలు మెరుగుపడుతాయి. ఉన్నత విద్యకు నిలయాలైన విశ్వవిద్యాలయాలలో పరీక్షల నిర్వహణలో అవకతవకలు జరుగుతున్నాయి. అది ఉస్మానియా కావచ్చు, కాకతీయ కావచ్చు, తెలుగు విశ్వవిద్యాలయం కావచ్చు ఇలా చెవ్పుకుంటూ పోతే చాలా ఉన్నాయి. కాకతీయ విశ్వవిద్యాలయాలలో జరిగిన ఎంఫిల్, పి.హెచ్.డిలలో అవకతవకలు, డిగ్రీ ఫలితాల వెల్లడిలో జాప్యం వల్ల విద్యార్థులు తమ అమూల్యమైన సమయాన్ని కోల్పోవడం జరుగుతుంది. ఈ సంవత్సరం ఇవ్వాల్సిన ఫలితాలు సరైన సమయంలో ఇవ్వక కొన్ని నెలలు గడిచిన తర్వాత ఇవ్వడం వల్ల వారు ఒక అకాడమిక్ ఇయర్ కోల్పోతున్నారు. జెఎన్‌టియు 2 సంవత్సరాలుగా ఎంబిఎ చేసినవారికి ప్రాజెక్ట్ పేరు చెప్పి మరొక సంవత్సరకాలం నష్టపోవడం, కాకతీయ పరీక్షలో 100 గాను 105 మార్కులు ఇవ్వడం ఎవరి (ఆధ్వర్యంలో) విధి నిర్వహణలో తప్పులు దొర్లాయో వారినే రిజిస్ట్రార్‌ను చేయడం, ఇంతకన్నా దారుణమైన పరిస్థితి మరొకటి ఉండదు. ఇవన్నీ ప్రక్షాళన చేయాల్సిన అవవిసరం ఎంతైనా ఉంది. ఈ విద్యాసంవత్సరంలో ఇటీవల తెలుగు విశ్వవిద్యాలయంలో పరీక్ష పేపర్‌లీకై పరీక్ష రద్దైన విషయం కూడా తెలిసిందే దీనికి ముఖ్యకారణం విశ్వ విద్యాలయాల్లో పార్ట్ టైమ్ పనిచేస్తున్న అధ్యాపకుల జోక్యం వల్ల పరీక్ష పేపర్ బయటకు రావడం, ఓ వ్యక్తి తన చేతిపైన జవాబులు వ్రాసుకొని రావడం, తద్వారా పరీక్ష రద్దయినది ఇందుకు కారణం సరైన నియంత్రణ లేకపోవడమనేది చెప్పవచ్చు. భారతదేశం ప్రస్తుతం ఆధునిక శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానాల కోసం విదేశాల మీద అత్యధికంగా ఆధారపడాల్సి రావడానికి ఇదే ప్రధాన కారణం. విదేశాల్లోని భారతీయ విద్యార్థులు అద్భుత పరిశోధనలతో గొప్ప గొప్ప ఆవిష్కరణలతో సంచలనాలు సృష్టిస్తున్నారు. అలాంటి సంచలనాలు ఇవుడు మనదేశంలో ఒక నోబెల్ బహుమతిని సాధించలేదు. సాధించే దిశగా ప్రయత్నం చేయాలి. విద్యార్థులను పరిశోధన రంగాలవైపు మళ్లించాలి. అన్ని రంగాలలో విశ్వవిద్యాలయాలను అభివృద్ధి పరచాలి. అలా చేసినవుడే మన విశ్వవిద్యాలయాలు ప్రపంచంలోనే అత్యున్నత స్థానాన్ని ఆక్రమిస్తాయి. అలా అన్ని రంగాలలోను, విద్యార్థుల నైపుణ్యాలను మెరుగుపరిచి ఉన్నత ప్రమాణాలకు పట్టం కడుతాయని ఆశిద్దాం!.

చరిత్రలో ఈరోజు

ఆగస్టు 16

మరణాలు
1886: స్వామి రామకృష్ణ పరమహంస, ఆధ్యాత్మిక గురువు
1996: చర్ల గణపతిశాస్త్రి, వేద పండితులు, గాంధేయవాది మరియు ప్రాచీన గ్రంథాల అనువాదకులు.
2001: అన్నా మణి, భారత భౌతిక శాస్త్రవేత్త మరియు వాతావరణ శాస్త్రవేత్త
2004: జిక్కి, తమిళ, కన్నడ, మలయాళ, సింహళ మరియు హిందీ భాషలలో ప్రసిద్ధ సినీ గాయకురాలు.
2012: టీ.జి. కమలాదేవి, తెలుగు సినిమా నటి

చర్ల గణపతి శాస్త్రి


చర్ల గణపతిశాస్త్రి (జనవరి 1, 19091 – ఆగష్టు 16, 1996) వేద పండితుడు, గాంధేయవాది మరియు ప్రాచీన గ్రంథాల అనువాదకుడు. ఈయన తొలి అనువాద కావ్యం మేఘ సందేశం 1927లో పూర్తయింది. తరువాతి కాలంలో ఈయన 150కి పైగా ప్రాచీన సంస్కృత గ్రంథాలను, దర్శనాలను, విమర్శనలను, నాటకాలను తెలుగులోకి అనువదించాడు. ఈయన రచనలలో ముఖ్యమైనవి గణపతి రామాయణ సుధ, స్వతంత్రదీక్ష, బిల్హణ చరిత్ర, రఘువంశము,సాహిత్య సౌందర్య దర్శనం, వర్ధమాన మహావీరుడు, నారాయణీయ వ్యాఖ్యానము, భగవద్గీత, చీకటి జ్యోతి. 1961లో హైదరాబాదులో లలితాప్రెస్ ప్రారంభించాడు. లియోటాల్ స్టాయ్ ఆంగ్లంలో రచించిన నవలను చీకటిలో జ్యోతి పేరుతో తెలుగులోనికి గణపతిశాస్త్రి అనువదించారు.

అన్నామణి



అన్నామణి (1918 ఆగస్టు 23– 2001 ఆగస్టు 16 ట్రాన్స్‌కోర్‌లో గల పీరుమేడులో జన్మించారు. ఆమె తండ్రి ఒక సివిల్ ఇంజనీరుగా పనిచేసేవారు. రుబీ మరియు వజ్రం యొక్క దృశా ధర్మాలను పరిశోధించారు. ఆమె ఐదు పరిశోధనా పత్రాలను రచించింది. కానీ ఈమె భౌతిక శాస్త్రంలో మాస్టర్స్ డిగ్రీ చేయని కార ణంగా పి.హె.డిని పొందలేకపోయింది. అవుడు ఆమె భౌతిక శాస్త్రం అధ్యయనం చేయుటకు బ్రిటన్ వెళ్ళింది. కానీ ఇంపీరియల్ కాలేజిలో వాతావరణ రంగానికి చెందిన పరికరాలపై పరిశోధనలు కొనసాగించారు. భారతదేశానికి వచ్చిన తర్వాత పూనేలో గల వాతావరణ శాఖలో చేరారు. ఆమె వాతావరణ రంగంలో వివిధ పరికరాలపై విశేషమైన పరిశోధనలు చేసి పత్రాలను ప్రచురించారు. భారత మెటెరోలోజికల్ శాఖ నుండి డిప్యూటీ డైరక్టరు జనరల్‌గా పదవీవిరమణ పొందారు.


రామకృష్ణ పరమహంస



శ్రీ రామకృష్ణ పరమహంస (ఫిబ్రవరి 18, 1836– ఆగష్టు 16, 1886) ఒక ఆధ్యాత్మిక గురువు. విభిన్న మతాలు భగవంతుడిని చేరడానికి విభిన్న మార్గాలు అని అనుభవపూర్వకంగా మొట్టమొదటి సారిగా చాటి చెప్పిన వ్యక్తి. బెంగాల్ సాంస్కృతిక వునరుజ్జీవనంలో ఈయన ప్రభావము చాలా ఉంది. భారతదేశములో మతగురువుల బోధనలకు ఎక్కువ ప్రాముఖ్యాన్ని ఇచ్చి, తేదీలు మరియు ఇతర విషయాలకు తక్కువ ప్రాముఖ్యతను ఇస్తారు. కాని రామకృష్ణుని జీవితములోని చాలా విషయములకు ఎన్నో ఆధారములు ఉన్నాయి. చాలా మంది రామకృష్ణుని శిష్యులు ఉన్నత విద్యావంతులు, ఆధారములు దొరకనిదే విషయములు ప్రకటించకుండా ఉండడము దీనికి కారణము. అతని శిష్యుడు స్వామీ శారదా నంద రామకృష్ణుని చుట్టూ పెరుగుతూ ఆతని జీవితచరిత్రను చాలా మటుకు రచించాడు. వీరి పేరు ప్రపంచ ప్రఖ్యాతి పొందడానికి దోహదం చేసినది వివేకానందులు. వివేకానందులు నిజంగా భగవదనుభం పొందిన వారిని అన్వేషిస్తూ ఎందరినో కలిసి నిరాశకు లోనై చివరికి రామకృష్ణులను కలిశారు. మీరు భగవంతున్ని చూసారా? అని ప్రశ్నించి సానుకూల సమాధానం పొందాడు.

కన్నీళ్ల నేరెళ్లను ఓదారుద్దాం

- ఇసుక మాఫియా వల్లే ఇబ్బంది
- వేల లారీల రొద
- వేగ నియంత్రణలేక ప్రమాదాలు
- వనరుల దోపిడీని పట్టించుకోని ప్రభుత్వం
- జాతీయ స్థాయిలో చర్చవుతున్న నేరెళ్ళ



నీరు వివిధ రూపాలుగా మారుతుంది మన అవసరాలను బట్టి.. కన్నీరుగా కూడా కారుతుంది మన మానసిక స్థితినిబట్టి..ఇసుక అడుగున నీరుంటుంది.. సైకత తోడేళ్ళ ఇనుప గోళ్ళు తోడేకొద్దీ అది ఉబికి వస్తుంది.. ఇసుక అడుగు నుండే కాదు మనిషి కళ్ళనుండీ..నీరు తీరు అనేక రూపాలుగా మారటం నిత్యం అందరం చూస్తుంటాం. రీచుల కొద్దీ నీరు ఎలా దుఖజనిస్తుందో కన్నీటి కార కంగా ఎలా పరివర్తనం చెందుతుందో చూడాలంటే రండి వెళదాం నెత్తు రోడుతున్న పల్లెకు కన్నీళ్ళ నేరేళ్ళకు. సిరిసిళ్ళ రాజన్న జిల్లా ఇప్పుడు ఉశికె కళ్ళ నేరెళ్ళ సాధారణ గ్రామం ఇప్పుడు జాతీయ స్థాయి చర్చానీ యాం శంబాధితుల ఆర్తనాదాలు అంతగా ప్రతిధ్వనించటమే ఇందుకు కారణం. ప్రశ్నించటం నేరం కాదు ఉద్యమం పోరాటం తప్పు కాదు కానీ రాజ్యాంగం కల్పించిన ఆ హక్కులు నేరేళ్ల ఊరోళ్ళకు హరించబడుతున్నయ్. అంబేద్కర్ బొమ్మ సాక్షిగా కాలరాయబడుతున్నాయ్. ఇసుక కాంట్రాక్టర్లకు చెందిన లారీలను నేరెళ్ళ స్థానికులు ధ్వంసం చేయటం పట్ల ప్రభుత్వం ప్రతిస్పందించి ంది. వాహనాలకు నిప్పు పెట్టారన్న ఆరోపణలపై పోలీసులు కొందరిని చిత్ర హింసలకు గురిచేశారు. ఇసుక రీచులకు సంబందించిన వేయ్యికిపైగా లారీల సంచారంతో తమ గ్రామ పర్యావరణ విధ్వంసం జరుగుతోంది ప్రశాంతంగా జీవించే హక్కుకు భంగం కలుగుతోంది అని స్థానికులు అంతకు ముందు మొరపెట్టుకున్నా స్పందించలేదు.అంటే గెలవటం కోసం ఓటింగ్ యంత్రాలకు ప్రాధాన్యం ఇస్తున్న పార్టీలు ప్రభుత్వాలుగా మారాక మనిషి ప్రాణం కన్న మర యంత్రాలకే ప్రాముఖ్యమిస్తున్నాయని ఈ సంఘటన రుజువు చేస్తోంది. థర్డ్ డిగ్రీ ప్రయోగించి లాకప్పులో కుళ్ళ బొడిచి మర్మాంగాల కుకరెంట్ షాకిచ్చి. ఎంతటి భయానక రాజ్య హింస. ఇంతకీ వారు ఉగ్రవాదులో కనీసం తీవ్ర వాదులో కాదు సాధారణ పౌరులు వారు చేసిన నేరం దోపిడీని ప్రశ్నిం చటం అక్రమాన్ని అడ్డగించటం.చిత్ర హింసల ద్వారా పాలకులు ప్రకటించింది ఏంటంటే..ఎన్ని ఇబ్బందులకు గురౌతున్నా సరే భరించాలి ఎంత కష్టానైనా సహించాలి. మాఫియా సామ్రాజ్యానికి ఎదురు చెప్పకూడదు వాళ్ళ ఆధిపత్య చర్యలను ప్రశ్నించకూడదు. అయితే ఈ కళ్ళెందుకు చూపెందుకు చూపుడు వేలెందుకు ఈ స్వాతంత్రమెందుకు.. సామ్రాజ్య వాద ప్రభువులకు వత్తాసు పలికిన అప్పటి ఆ ద్రోణుడు ఎరుకల ఏకలవ్యుడిని బలి కోరింది బొటన వేలే తప్ప చూపుడు వేలుకాదు భవిష్యత్తులో ఏ ఏకలవ్యుడూ పాలకులు ప్రభువులను ప్రశ్నించకుండా ఉండటానికి. సాధారణ జన జీవనానికి తీవ్ర విఘాతం కలగటమే నేరెళ్ళ లొల్లికి అసలు కారణం..ఒకటి కాదు రెండు కాదు అనుమతించిన లారీలు ట్రక్కులే వెయ్యి అనధికారికంగా మరో అయిదు వందల వరకూ వాహనాలు రేయింబవళ్ళూ ఆ పల్లె గుండెల మీద రయ్ రయ్ మని రాకపోకలు సాగిస్తూ కంటి మీద కునుకు లేకుండా చేయటమే కాదు అధిక స్పీడు అజాగ్రత్త డ్రైవింగులతో స్థానికుల ప్రాణాలకు ప్రమాదం కలిగిస్తున్నాయ్. ఈ కారణంగా ఆ గ్రామంలో ఎందరో గాయపడ్డారు మరికొందరు ప్రాణాలు పోగొట్టు కు న్నారు. ప్రమాదాల తీవ్రత ఎంత అంటే ప్రమాదాలకు గురైన వారు కోలుకోక ముందే మరెవరో గాయపడటం ప్రాణాలు కోల్పోయిన సంఘటన మరువ కమునుపే మరెవరికో ఆపద వాటిల్లటం. ఇసుక రీచులనుండి కోట్లు తవ్వ కోవటం తెలిసిన కాంట్రాక్టర్లు గ్రామంలో వేగాన్ని నియంత్రించే స్పీడ్ బ్రేకర్లు తగు జాగ్రత్తలు చేపట్టక పోవటంతో రోడ్లు తదితర సహజ వనరుల విధ్వంసంతోపాటు ప్రాణాలను మూల్యంగా చెల్లించాల్సి వస్తోంది. దుమ్ము ధూళి వాహనాల పొగ లౌడ్ హారన్ల రొదలతో వాతావరణ కాలుష్యం గ్రామాన్ని ప్రశాంత పల్లె జీవనాన్ని అన్ని విధాలా విచ్చిన్నం చేస్తుండటం తో గ్రామస్తుల తిరుగుబాటు మొదలయ్యింది.

(కంచర్ల శ్రీనివాస్)



మోదీ ప్రసంగాన్ని ప్రశంసించిన నారాయణమూర్తి

బెంగళూరు: 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీ ఎర్రకోటపై నుంచి జాతినుద్దేశించి చేసిన ప్రసంగం అద్భుతంగా ఉందని ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకులు నారాయణ మూర్తి కొనియాడారు. పోటీతత్వ సహకార సమాఖ్య(కాంపిటీటివ్ కోఆపరేటివ్ ఫెడరలిజమ్) ఆలోచన ఏంతో గొప్పదని పేర్కొన్నారు. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మోదీ ప్రసంగిస్తూ.. నేను గతంలో ముఖ్యమంత్రిగా చాలా కాలం పనిచేశాను. దేశాభివృద్ధిలో రాష్ట్రాలకు ఎంతో ప్రాధాన్యత ఉంటుంది. ముఖ్యమంత్రులు, రాష్ట్ర ప్రభుత్వాలకు ఉండే ప్రాధాన్యాన్ని అర్థం చేసుకోగలను. అందుకే రాష్ట్రాల మధ్య సహకార సమాఖ్య వ్యవస్థపై మేం దృష్టి పెట్టాం. ప్రస్తుతం పోటీతత్వ సహకార సమాఖ్యపై దృష్టిసారించాం. ఇప్పుడు మేం అన్ని నిర్ణయాలను కలిసి తీసుకుంటాం అని అన్నారు. ప్రధాని చేసిన ఈ వ్యాఖ్యలను నారాయణ మూర్తి ప్రశంసించారు. మోదీ ఇచ్చిన నినాదంతో రాష్ట్రాల మధ్య పోటీతత్వ వాతావరణం నెలకొంటుందని పేర్కొన్నారు. పెట్టుబడిదారులను, వ్యాపారవేత్తలను తమ రాష్ట్రాలవైపు ఆకర్షించుకుంటాయని.. దీని ద్వారా ఆయా రాష్ట్రాల్లో మరిన్ని ఉద్యోగాలు లభిస్తాయని మూర్తి అన్నారు. కొన్ని సందర్భాల్లో రాష్ట్రాలు ఒకదానికొకటి పోటీపడాల్సి ఉంటుంది.. మరికొన్ని సందర్భాల్లో ఒకదానికొకటి సహకరించుకోవాల్సి ఉంటుందని ఆయన వెల్లడించారు.

టెల్కోలను భయపెడుతున్న జియో ఉచిత ఫోన్?

● జియో ఫోన్‌తో తమ మార్జిన్లు ఇంకా పడిపోతాయని భావిస్తున్న టెలికం కంపెనీలు

● ప్రధాన నష్టం ఎయిర్‌టెల్, ఐడియాలకు

● ఇప్పటికే కుంచించుకు పోయిన ఆదాయం

● వోడాఫోన్‌కు మరింత నష్టం

న్యూఢిల్లీ: జియో ఫోన్ ఇంకో 15 రోజుల్లో మార్కెట్‌లోకి వచ్చేస్తోంది. ఇప్పటికే ఈ ఫోన్ టెస్టింగ్ కూడా ప్రారంభమైంది. జియో ఫోన్‌తో వచ్చే నష్టాలపై దేశీయ రెండో అతిపెద్ద టెలికాం కంపెనీ వొడాఫోన్ ముందుగానే ఆందోళన వ్యక్తంచేస్తోంది. అపరిమిత కాలింగ్ సౌకర్యంతో ఉచితంగా జియో ఫోన్‌ను అందిస్తే, టెలికాం ఆపరేటర్ల రెవెన్యూలు మరింత పతనం కానున్నాయని పేర్కొంది. ఇప్పటికే జియో ఎంట్రీతో కుదేలైన తమ రెవెన్యూలు, భారీగానే కుంగిపోనున్నాయని పేర్కొంది. ఈ క్రమంలో ఇండస్ట్రీని కాపాడేందుకు ప్రభుత్వం విధిస్తున్న లెవీలను తగ్గించాలని వొడాఫోన్ కోరుతోంది. జీరోకే ఫీచర్ ఫోన్, దాంతో పాటు అపరిమిత వాయిస్ కాలింగ్ వంటి వాటితో కొత్త ఆపరేటర్ ధరల దూకుడుతనాన్ని కొనసాగిస్తుందని వొడాఫోన్ ఆరోపించింది. దీంతో ఇప్పటికే మార్కెట్‌లో ఉన్న ఆపరేటర్ల రెవెన్యూలు మరింత పతనం కానున్నాయని తెలుపుతూ టెలికాం కమిషన్ మెంబర్ (ఫైనాన్స్) అనురాధ మిత్రాకి కంపెనీ ఓ లేఖ రాసింది. రిలయన్స్ ఇండస్ట్రీస్ అధినేత, ఎండీ ముఖేష్ అంబానీ ఇటీవలే జియో 4జీ ఫీచర్ ఫోన్‌ను ఆవిష్కరించారు. ఒక్కో యూనిట్‌కు రూ.1500 రీఫండబుల్ డిపాజిట్ చెల్లించి దీన్ని కొనుగోలు చేసుకోవచ్చని పేర్కొన్నారు. మూడేళ్ల తర్వాత ఈ మొత్తాన్ని తిరిగి ఇచ్చేయనున్నారు. ఆగస్టు 24 నుంచి ఈ ఫోన్ బుకింగ్స్ కూడా ప్రారంభం కాబోతున్నాయి. జియో దెబ్బకు వొడాఫోన్ రెవెన్యూలు భారీగా పడిపోతున్నాయి. 2017 జూన్ క్వార్టర్‌లో కంపెనీ మరో 3.41 శాతం ధమాలమంది. స్పెక్ట్రమ్ చెల్లింపుల్లో ఆలస్యానికి విధిస్తున్న వడ్డీరేటు తగ్గించాల్సినవసరం ఉందని, ఇది టెలికాం ఆపరేటర్లపై భారాన్ని కూడా తగ్గిస్తుందని వొడాఫోన్ పేర్కొంది. ప్రస్తుతమున్న 10 శాతం రేటును 6.25-6.5 శాతం మధ్యలో ఉంచాలని వొడాఫోన్ కోరుతోంది. అంతేకాక యూఎస్ఓ లేవీని కూడా 5 శాతం నుంచి 3 శాతానికి తగ్గించాలని కూడా డీఓటీని వొడాఫోన్ అభ్యర్థిస్తోంది.



ఉద్యోగుల చేతుల్లోకి జియోఫోన్: స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా తొలి బ్యాచ్ జియో ఫోన్లు అందుబాటులోకి వచ్చేస్తున్నాయి. బీటా ట్రయల్స్‌కు కోసం ఆగస్టు 15 నుంచి ఈ ఫోన్‌ను ఎంపికచేసిన యూజర్లకు రిలయన్స్ జియో అందిస్తోంది. సెప్టెంబర్‌లో ప్రజలకు అందించే ముందు ఈ ఫోన్‌ను టెస్ట్ చేయాలని రిలయన్స్ జియో నిర్ణయించిన సంగతి తెలిసిందే. ఈ విషయాన్ని రిలయన్స్ ఇండస్ట్రీస్ తన ఏజీఎంలోనే ప్రకటించింది. తొలుత ఈ ఫోన్‌ను బీటా ట్రయల్స్‌కు అందుబాటులోకి తీసుకొచ్చిన తర్వాత, మార్కెట్‌లోకి తెస్తామని తెలిపింది. ప్రస్తుతం తన ఉద్యోగులు, తమ నెట్‌వర్క్ పరిధిలోని వ్యక్తులతో జియో ఫోన్‌ను రిలయన్స్ బీటా టెస్ట్ చేస్తుంది. ఈ ట్రయల్స్‌లో సాఫ్ట్‌వేర్, హార్డ్‌వేర్ సమస్యలు ఏమైనా ఉన్నాయో కంపెనీ గుర్తించనుంది.


ఇప్పటివరకు ఫీచర్ ఫోన్లలో మనం చూడని చాలా ఫీచర్లను జియో ఫోన్ ఆవిష్కరించింది. దేశంలో 22 భాషలను ఇది సపోర్టు చేస్తుంది. వాయిస్ కమాండ్ ద్వారా పనిచేస్తుంది. జియో సినిమా యాప్‌లో సినిమాలు, టీవీ ఛానల్స్ ఉచితంగా చూడొచ్చు. 4జీ వాయిస్‌ఓవర్ ఎల్‌టీఈ ఇంటర్నెట్, మల్టీమీడియా యాప్స్ అందుబాటులో ఉండనున్నాయి. ఈ ట్రయల్ కాలంలోనే ఈ ఫీచర్లు ఎలా పనిచేయనున్నాయో రిలయన్స్ పరీక్షించనుంది.

జియో ఫోన్ బుకింగ్స్: అధికారికంగా ఆగస్టు 24 నుంచి ఈ ఫోన్ బుకింగ్స్ ప్రారంభమవుతున్నప్పటికీ, ఇప్పటికే ఢిల్లీ-ఎన్‌సీఆర్ పరిధిలో కొన్ని ఆఫ్‌లైన్ స్టోర్లు ఈ ఫోన్ బుకింగ్స్‌ను చేపడుతున్నాయి. ఆధార్ కార్డుతో ఈ ఫోన్ బుకింగ్ చేసుకోవచ్చని ఆ ఆఫ్‌లైన్ స్టోర్లు చెబుతున్నాయి. అయితే ఒక్కో వినియోగదారినికి కేవలం ఒకే ఒక్క యూనిట్‌ను మాత్రమే బుక్ చేస్తున్నట్టు తెలిసింది. ప్రస్తుతం ఈ ఫోన్‌ను బుక్ చేసుకున్న వారికి సెప్టెంబర్ 1 నుంచి సెప్టెంబర్ 4 మధ్యలో డెలివరీ చేయనున్నట్టు తెలుస్తోంది. బుకింగ్ సమయంలో కాకుండా.. ఫోన్ డెలివరీ చేసిన సమయంలోనే రూ.1500 రీఫండబుల్ సెక్యూరిటీ డిపాజిట్ చెల్లించే అవకాశముంది.

'డేటా కీ ఆజాదీ' ఆఫర్: స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రముఖ టెలికాం కంపెనీ రిలయన్స్ మొబైల్ తమ వినియోగదారుల ముందు అద్భుత ఆఫర్ను ఉంచింది. ఆగస్టు 16 లోగా రూ.70 రూపాయలతో రీచార్జ్ చేసుకుంటే ఏడాది పాటు ఉచితంగా అపరిమిత 2జీ డేటాను అందుకోవచ్చని తెలిపింది. 'డేటా కీ ఆజాదీ' ఆఫర్ పేరుతో ఈ సదుపాయాన్ని అందిస్తున్నట్లు పేర్కొంది. ఈ ఆఫర్లో డేటా మాత్రమే కాకుండా 56 రూపాయల టాక్ టైమ్‌ను కూడా అందుకోవచ్చని పేర్కొంది. ఇటీవలే ఇదే కంపెనీ రూ.299 నెలవారీ రెంటల్ ప్లాన్తో అన్లిమిటెడ్ కాల్స్, టెక్ట్స్, డేటాను అందించనున్నట్టు ప్రకటించిన విషయం తెలిసిందే. మార్కెట్లో జియో ఇస్తోన్న పోటీతో మిగతా కంపెనీలన్నీ పోటీలు పడి ఆఫర్లు ప్రకటిస్తున్నాయి.

పిల్లలను గుడ్డిగా మాత్రం నమ్మకండి

తల్లిదండ్రులకు 'రేమాండ్' బాస్ సలహా



న్యూఢిల్లీ: పుత్రరత్నాలను నమ్మి వారికి సర్వస్వమూ అప్పగించి, ఇప్పుడు కనీస నీడ లేక, కోర్టులో పోరాడుతున్న 'రేమాండ్' వ్యవస్థాపక అధినేత విజయ్ పథ్ సింఘానియా, తల్లిదండ్రులకు ఓ సలహా ఇచ్చారు. తన కుమారుడు గౌతమ్ సింఘానియాకు రేమాండ్ లో రూ. 1000 కోట్ల విలువైన తన వాటానంతా ఇచ్చి, ఇప్పుడు తన జీవితం గడిచేందుకు అవస్థలు పడుతున్న ఆయన, మీ పిల్లలను ప్రేమించండి. వారి ఆలనా పాలనా చూడండి. అయితే, గుడ్డిగా మాత్రం నమ్మవద్దు అంటున్నారు. తన 79 ఏళ్ల జీవితంలో, కుటుంబంలో విభేదాలను కోర్టు వరకూ తీసుకు వెళతానని ఎన్నడూ భావించలేదని అన్నారు. తనకున్నదంతా బిడ్డకు ఇచ్చేసి నిలువ నీడలేని వాడినయ్యానని, ఈ పరిస్థితి మరే తల్లిదండ్రులకూ రాకూడదని కోరుకుంటున్నట్టు తెలిపారు. కాగా, తన పోషణ నిమిత్తం నెలకు రూ. 7 లక్షలు ఇవ్వాలని విజయ్ పథ్ సింఘానియా కుమారుడిపై న్యాయపోరాటం చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ కేసులో సమస్యను చర్చల ద్వారా పరిష్కరించుకోవాలని బాంబే హైకోర్టు గత వారంలో కోరింది. తండ్రిని గౌరవంగా చూసుకోవడం బాధ్యతని గౌతమ్ కు సూచించింది. కాగా, తానేం చేస్తున్నానన్న విషయంలో తనకు స్పష్టత ఉందని, తాను తప్పేమీ చేయడం లేదని గౌతమ్ సింఘానియా వ్యాఖ్యానించడం గమనార్హం.

అతి చవకైన స్మార్ట్ టీవీ లాంచ్


న్యూఢిల్లీ: మితాషి కంపెనీ అతి చవకైన స్మార్ట్ టీవీని లాంచ్ చేసింది. తన పోర్ట్‌ఫోలియోను విస్తరించుకునే ప్రణాళికలో భాగంగా కొత్త ఉత్పులను మార్కెట్లో పరిచయం చేస్తోంది. ఈ క్రమంలో 32, 39 అంగుళాల స్మార్ట్ ఎల్ఈడీ టీవీలకు వినియోగదారులకు భారతీయ మార్కెట్‌లో ప్రవేశపెట్టింది. 32 అంగుళాల స్మార్ట్ ఎల్ఈడీ టీవీ ధరను రూ. 22,990గాను, 39 అంగుళాల స్మార్ట్ ఎల్ఈడీ టీవీధరను రూ. 39,990గా ను నిర్ణయించింది. ఇవి రెండూ ఆన్‌లైన్ రీటైలర్ అమెజాన్‌లో ప్రత్యేకంగా లభించనున్నాయి. అమెజాన్ లో ప్రత్యేక ఆఫర్‌లో రూ. 20,990, రూ. 34,990 ధరలకే విక్రయిస్తోంది. అలాగే దేశీయంగా ఆఫ్‌లైన్ స్టోర్లలో కూడా అందుబాటులో ఉన్నట్టు కంపెనీ ఒక ప్రకటనలో తెలిపింది. మూడు సంవత్సరాల వ్యారెంటీ కూడా అందిస్తోంది. ఇక ఫీచర్ల విషయానికి వస్తే...ఆండ్రాయిడ్ 4.4 కిట్ క్యాట్ ఆపరేటింగ్ సిస్టం, కర్వ్‌డ్ స్క్రీన్‌శి 1గిగాహెర్ట్జ్ కోర్టెక్స్ఏ7 ప్రాసెసర్ విత్ మాలి 400 2 జీపీయూ . 1 జీబీ ర్యామ్, 8 జీబీ స్టోరేజ్, డబుల్ స్పీకర్స్. వైఫై, మితాషి ఎడ్యూటెన్మెంట్ చెర్మన్, ఎండీ, రాకేష్ దుగర్ తెలిపారు.

కిల్లర్ గేమ్‌పై కేంద్రం కన్నెర్ర

'బ్లూ వేల్ ఛాలెంజ్' గేమ్‌ను తొలగించండి - సామాజిక మాధ్యమాలకు కేంద్రం ఆదేశం

న్యూఢిల్లీ: గూగుల్, మైక్రోసాఫ్ట్, యాహూ, ఫేస్ బుక్, వాట్స్ యాప్, ఇన్‌స్టాగ్రామ్‌ల నుంచి తక్షణం బ్లూవేల్ ఛాలెంజ్ గేమ్ కు సంబంధించిన లింకుల్ని తొలగించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. అమాయక పిల్లల్ని బలి తీసుకుంటున్న బ్లూవేల్ ఛాలెంజ్ గేమ్ వల్ల ఎలాంటి ఉపయోగం లేదని, దాని వల్ల అపార నష్టం సంభవిస్తోందని, తల్లిదండ్రులకు కడుపుకోత మిగులుతోందని కేంద్రం ఆవేదన వ్యక్తం చేసింది.

ఈ నేపథ్యంలో ఆ గేమ్ కు సంబంధించిన లింకులన్నీ తక్షణం తొలగించాలని ఇంటర్నెట్ దిగ్గజ సంస్థలన్నింటిని కోరింది. ఈ గేమ్ బారినపడి ప్రపంచవ్యాప్తంగా అమాయక పిల్లలు ప్రాణాలు కోల్పోగా, తాజాగా భారత్ లోని పశ్చిమ మిద్నాపూర్‌లో ఒకరిని, ముంబైలో మరొకరిని బలిగొంది. ఒక బాలుడు బిల్డింగ్ పై నుంచి దూకగా, ఇంకో బాలుడు పాలిథీన్ కవర్ తో ఊపిరాడకుండా చేసుకుని ప్రాణం తీసుకున్నాడు. దీంతో ఈ గేమ్ ను తక్షణం నిషేధించాలని దేశంలో పలువురు డిమాండ్ చేశారు.



ఈ నేపథ్యంలో ఆన్ లైన్ దిగ్గజ సంస్థలకు ఈ గేమ్ ను తొలగించాలంటూ కేంద్ర ఐటీ మంత్రిత్వ శాఖ ఈ నెల 11న లేఖ రాసింది. కాగా, 2013లో రష్యాలో ప్రారంభమైన ఈ బ్లూవేల్ ఛాలెంజ్ 50 రోజుల పాటు సాగుతుంది. దీనిని నిపుణులు సైకో గేమ్ అని చెబుతుంటారు. 50 రోజులపాటు రోజుకో టాస్క్ ఇచ్చి చేయాలని ఆదేశిస్తుంటుంది. మెల్లమెల్లగా చిన్నచిన్న టాస్క్ లతో గెలిచేలా చేస్తూ ఆకట్టుకుంటుంది.

పూర్తిగా అందులో లీనమయ్యాక అసలు రంగు విప్పుతుంది. ఈ గేమ్ లో టాస్క్ పూర్తి చేసినట్టు సాక్ష్యం పెట్టాలని కోరుతుంది. దానిని పెట్టిన తరువాత అభినందిస్తుంది. ఆ అభినందనలకు అదెలా చెబితే పిల్లలు అలా చేస్తారు. ఇదే ప్రమాదకరంగా ఉంది.

ఎన్‌ఎండీసీలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు

హైదరాబాద్: ఎన్ఎండిసి సిబ్బంది దేశాభివృద్ధి కోసం అంకితభావంతో పనిచేస్తూ ఈ స్వాంతంత్ర్య దినోత్సవాన్ని సంకల్ప్ పర్వ్‌గా నిర్వహించాలని ఎన్ఎండిసి సిఎండి ఆర్ శ్రీధరన్ కోరారు. మంగళవారం ఎన్ఎండిసిలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో శ్రీధరన్ పాల్గొన్నారు. సంస్థ అభివృద్ధికి కృషి చేస్తున్న సిబ్బందికి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎన్ఎండిసి డైరెక్టర్(టెక్నికల్) కె నంద మాట్లాడుతూ సంస్థాగతంగా అత్యుత్తమ ప్రతిభ చూపుతూ అత్యధిక ఉత్పాదకత సాధించిన సిబ్బందిని అభినందలతో ముంచెత్తారు.





పాకిస్తాన్‌పై పంజా విసిరిన భారత హ్యాకర్లు

500 వెబ్ సైట్లు హ్యాక్



న్యూఢిల్లీ: పాకిస్తాన్ స్వాతంత్ర్య దినోత్సవం (ఆగస్టు 14) సందర్భంగా భారత హ్యాకర్లు ఆదేశానికి చుక్కలు చూపించారు. స్వాతంత్ర్య దినోత్సవం రోజున పాక్ కు చెందిన సుమారు 500 వెబ్ సైట్లను హ్యాక్ చేశారు. అందులో పాకిస్తాన్ ప్రభుత్వానికి చెందిన పలు ప్రధాన వెబ్ సైట్లు కూడా ఉండడం విశేషం. హ్యాక్ చేసిన వెబ్ సైట్లలో భారత్ ను కీర్తిస్తూ పోస్టులు పెట్టారు. పాక్ రక్షణ మంత్రిత్వ శాఖ, పర్యావరణ శాఖ, ఇంటర్-ప్రొవిన్షియల్ సహకార శాఖ, జలవనరులు-విద్యుత్ శాఖ, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ వంటి పలు మంత్రిత్వ శాఖల అధికారిక వెబ్ సైట్లపై హ్యాకర్లు విరుచుకుపడ్డారు. కొన్ని వెబ్ సైట్లను వేగంగా పునరుద్ధరించగా, ఇంకా పునరుద్ధరణ జరగని సైట్లలో వెబ్ సైట్ అండర్ మెయింటెనెన్స్...విల్ బి బ్యాక్ సూన్...సారీ ఫర్ ది ఇన్ కన్వీనియెన్స్ అంటూ సందేశాలు కనిపిస్తున్నాయి. కాగా, లూలూసెక్ ఇండియా అని పిలుచుకుంటున్న ఓ హ్యాకర్ల బృఎందం ఈ నిర్వాకానికి పాల్పడినట్టు పాకిస్తాన్ ఐటీ శాఖ అధికారి వెల్లడించారు. కాగా, దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన వెలువడలేదు. ఈ మధ్య కాలంలో భారత వైబ్ సైట్లపై దాడి చేసేందుకు పాక్ హ్యాకర్లు ప్రయత్నించడం...ఆ వెంటనే భారత హ్యాకర్లు ప్రతీకార చర్యలకు దిగడం వెంటవెంటనే జరిగిపోతున్నాయి.

చిన్న ఉడుత వల్ల భారీ నష్టం




లండన్: ఉడుత ఎవరికీ ఎలాంటి హాని చేయదన్న సంగతి తెలిసిందే. ఆహారం కోసం దొరికిన ప్రతిదానిని ఉడుత కొరుకుతుంటుంది. ఈ అలవాటు ఒక పెద్ద కంపెనీ కొంపముంచింది. దాని వివరాల్లోకి వెళ్తే.. బ్రిటిష్ కొలంబియాలోని బుర్నాబై నగరంలో స్కార్డిల్లో చీజ్ కంపెనీ అతిపెద్దది. ఇది జున్ను తయారు చేస్తుంది. ఆ కంపెనీలో వేలాది లీటర్ల పాలతో జున్నును తయారు చేస్తుంటారు. ఈ మధ్య ఓ ఉడత ఆ కంపెనీ సమీపంలో ఉన్న విద్యుత్ తీగను కొరికింది. దీంతో ఆ కంపెనీతో పాటు నగరానికి కూడా విద్యుత్ సరఫరా నిలిచిపోయింది. జనరేటర్ వ్యవస్థ పనిచేయకపోవడంతో 12 గంటలు ఆ కంపెనీకి విద్యుత్ సరఫరా లేకుండాపోయింది. అప్పటికి కంపెనీలో 81 వేల లీటర్ల పాలు జున్ను తయారీకి సిద్ధంగా ఉన్నాయి. అయితే విద్యుత్ అంతరాయం వల్ల ఫ్రీజర్లు పని చేయకపోవడంతో అవి ఉండాల్సిన ఉష్ణోగ్రతలో లేకుండా పోయాయి. దీంతో ఆ పాలు జున్నుతయారీకి పనికిరాకుండా పోయాయి. దీంతో వారం రోజుల ఉత్పత్తి ఒక ఉడుత వల్ల నిలిచిపోయింది. దీంతో ఆ కంపెనీకి భారీ నష్టం వాటిల్లింది.

త్రివర్ణ గూగుల్ డూడుల్



న్యూఢిల్లీ: భారత 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా గూగుల్ సంస్థ డూడుల్ ను త్రివర్ణంలో పోస్ట్ చేసింది. కాషాయం, తెలుపు, ఆకుపచ్చ రంగుల్లో ఉన్న పార్లమెంట్ భవనం, దానికి ఇరువైపులా మన జాతీయ పక్షి నెమలి, మధ్యలో అశోకచక్రంతో ఉన్న డూడుల్ ను తయారు చేశారు. ఈ డూడుల్ ను ముంబైకి చెందిన ఆర్టిస్ట్ సబీనా కార్నిక్ రూపొందించారు. గతంలోనూ భారత స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా పలు రకాల డూడుల్స్ ను గూగుల్ రూపొందించింది.

ఐపీఆర్ హక్కుల తస్కరణపై విచారణకు ఆదేశించిన ట్రంప్



వాషింగ్టన్: తమ ఐపీఆర్ (ఇంటలెక్చువల్ ప్రాపర్టీ రైట్స్ - మేధోసంపత్తి హక్కులు)లను చైనా తస్కరిస్తోందన్న ఆరోపణలపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విచారణకు ఆదేశించారు. న్యూజర్సీలో 17 రోజుల పాటు విశ్రాంతి తీసుకున్న ఆయన, వైట్ హౌస్ కు రాగానే, చైనా ఐపీఆర్ హక్కులపై విచారించాలన్న దస్త్రంపై సంతకం చేశారు. ఆపై నార్త్ కోరియా నిర్వహిస్తున్న అణు పరీక్షలు, నెలకొన్న తాజా ఉద్రిక్తతలపై అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు. అమెరికాకు అతిపెద్ద వాణిజ్య భాగస్వామిగా చైనా ఉన్న తరుణంలో ఈ తరహా విచారణ, ఇరు దేశాల మధ్య ఉన్న సంబంధాలను సంక్లిష్టం చేస్తుందని దౌత్యాధికారులు భావిస్తున్నారు. ట్రంప్ ఇలాంటి ఆదేశాలు ఇవ్వడం కీలక చర్యని అభివర్ణిస్తున్నారు. కాగా, సుమారు 600 బిలియన్ డాలర్ల విలువైన ఐపీఆర్ హక్కులను చైనా దొంగతనం చేసిందని ట్రంప్ పరిపాలనా అధికారులు అంచనా వేస్తున్న నేపథ్యంలోనే నిజానిజాలను వెలికి తీయాలని ఆయన భావిస్తున్నట్టు తెలుస్తోంది.

పెద్దల కోసం భద్రతతో కూడిన సరికొత్త పెన్షన్ పాలసీ

'ప్రధాన మంత్రి వయ వందన యోజన'

● 60 ఏళ్ల తరువాత తక్షణ పెన్షన్ కోసం సరికొత్త స్కీమ్ ● కనీస పెట్టుబడి రూ.1,44,578 ● గరిష్ఠంగా రూ. ఏడున్నర లక్షల వరకూ పెట్టుకునే అవకాశం

● నెలవారీ లేదా త్రైమాసిక, ద్వైవార్షిక, వార్షిక పెన్షన్ ఆప్షన్‌లు

న్యూఢిల్లీ: వృద్ధాప్యంలో భద్రతతో కూడిన స్థిరమైన రాబడులను ఇచ్చే సాధనాలకే పెద్దలు ఎక్కువగా ఓటేస్తారు. ఈ తరహాకు చెందిన ఓ సంప్రదాయ పెన్షన్ పాలసీని కేంద్ర సర్కారు ప్రధానమంత్రి వయవందన యోజన పేరుతో తీసుకొచ్చింది. ఇందులో ఉన్న సానుకూల, ప్రతికూలతలపై ఆర్థిక నిపుణులు ఏమంటున్నారో చూద్దాం...

మన దేశంలో అవ్యవస్థీకృత రంగంలోని వారు, స్వయం ఉపాధితో జీవితాన్ని నెట్టుకొచ్చిన వారికి 60 ఏళ్ల తర్వాత తక్షణం నెలవారీ పెన్షన్ ఇచ్చే పాలసీలు మార్కెట్లో పరిమితంగానే ఉన్నాయి. ఎన్ పీఎస్, యూనిట్ ఆధారిత పెన్షన్ పథకాలు, బీమా కంపెనీలు అందించే ఇతర పెన్షన్ పథకాలన్నీ కూడా భవిష్యత్తులో రిటైర్ అయ్యే వారి కోసం. ఇక యాన్యుటీ అంటూ పెట్టుబడి పెట్టిన మొత్తంపై మరుసటి నెల నుంచే ఆదాయాన్నిచ్చే పథకాలూ ఉన్నాయి. కాకపోతే వీటిపై రాబడి తక్కువే. నెలవారీ ఆధాయాన్నిచ్చే పథకాల్లో ప్రస్తుతం సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్ ఒక్కటే 8.3 శాతం రాబడినిస్తుంది. మిగతావన్నీ8 శాతంలోపు వడ్డీ రేటున్నవే. మరి ఈ సమయంలో కేంద్ర ప్రభుత్వం వయవందన యోజన అంటూ 8 శాతం వడ్డీ రేటుతో పథకాన్ని తీసుకొచ్చింది. ఈ పథకం నిర్వహణ బాధ్యతను ఎల్ఐసీ చూస్తోంది.

60 ఏళ్లు దాటిన ప్రతి ఒక్కరూ ఇందులో ఇన్వెస్ట్ చేసేందుకు అర్హులే. గరిష్ట వయ పరిమితి అంటూ లేదు. 60 ఏళ్ల తర్వాత ఏ వయసు వారైనా పెట్టుబడి పెట్టి ఆదాయం పొందొచ్చు. 10 ఏళ్ల కాల వ్యవధి. అప్పటి వరకు 8 శాతం వార్షిక వడ్డీ ప్రాతిపదికన నెలవారీ చెల్లింపులు చేస్తారు. జీఎస్టీ కింద దీన్ని మినహాయించారు. ఈ ఏడాది మే 4న దీన్ని అందుబాటులోకి తీసుకురాగా, ఇప్పటికే ఎల్ఐసీ 58 వేలకు పైగా పాలసీలను జారీ చేయడంతోపాటు రూ.2,700 కోట్లను వసూలు చేసింది. కాకపోతే అధికారికంగా విడుదల చేసింది మాత్రం కొద్ది రోజుల క్రితమే. ఆన్ లైన్, ఆఫ్ లైన్ లోనూ పాలసీని కొనుగోలు చేయవచ్చు. వచ్చే ఏడాది 2018 మే 3 వరకే ఈ పథకంలో చేరేందుకు అవకాశం ఉంటుంది. ఆ తర్వాత ఇందులో చేరేందుకు అవకాశం ఉండదు. నెలవారీ, మూడు నెలలకోసారి, అర్థ సంవత్సరం, ఏడాదికోసారి పెన్షన్ పొందే సౌలభ్యం ఉంది.

ప్రతీ నెలా పెన్షన్: నెలవారీ పెన్షన్ పొందాలంటే కనీసం రూ.1,44,578 రూపాయలు ఇన్వెస్ట్ చేయాలి. గరిష్ఠంగా రూ.7,22,892 పెట్టుబడి పెట్టుకోవచ్చు. అప్పుడు ప్రతీ నెలా కనిష్ఠ పెట్టుబడిపై రూ.1,000 రూపాయలు, గరిష్ఠ పెట్టుబడిపై రూ.5,000 పెన్షన్ గా అందుతుంది.

మూడు నెలలకోసారి పెన్షన్: కనీసం రూ.1,47,601 పెట్టుబడి పెట్టాలి. గరిష్ఠంగా రూ.7,38,007 ఇన్వెస్ట్ చేయవచ్చు. అప్పుడు మూడు నెలలకోమారు కనిష్ఠ పెట్టుబడిపై రూ.3,000 గరిష్ఠ పెట్టుబడిపై రూ.15,000 పెన్షన్ వస్తుంది.



ఆరు నెలలకోసారి: కనిష్ఠంగా రూ.1,49,068, గరిష్ఠంగా రూ.7,45,342 ఇన్వెస్ట్ చేయాల్సి ఉంటుంది. అప్పుడు ప్రతీ ఆరు నెలలకు కనిష్ఠ మొత్తంపై రూ.6,000, గరిష్ఠ మొత్తంపై రూ.30,000 పెన్షన్ గా చెల్లిస్తారు.

ఏడాదికోసారి: కనిష్ఠంగా రూ.1,50,000, గరిష్ఠంగా రూ.7,50,000తో పాలసీ తీసుకోవచ్చు. అప్పుడు కనిష్ఠ మొత్తంపై రూ.12,000, గరిష్ఠ మొత్తంపై రూ.60,000 పెన్షన్ అందుకోవచ్చు.

మరింత సరళంగా చెప్పుకోవాలంటే ప్రతీ రూ.1,000 పెట్టుబడిపై నెలవారీ అయితే రూ.80, మూడు నెలలకోసారి కోరుకుంటే రూ.80.50, ఆరు నెలలకోసారి తీసుకుంటే రూ.81.30, ఏడాదికోసారి తీసుకుంటే రూ.83 ఆదాయంగా లభిస్తుంది.

కొన్ని పరిమితులు

ఇక్కడ పేర్కొన్న గరిష్ఠ పెన్షన్ ఒక కుటుంబం మొత్తానికి అని అర్థం చేసుకోవాలి. పెన్షనర్, వారి జీవిత భాగస్వామి, పెన్షనర్ పై ఆధారపడిన వారిని కలిపి ఓ కుటుంబంగా పరిగణిస్తారు. ఒకే కుటుంబంలో ఇద్దరు, ముగ్గురి పేర్లపై ఇన్వెస్ట్ చేయకుండా ఈ పరిమితి విధించారు. పెన్షన్‌ను నేరుగా బ్యాంకు ఖాతాలో జమ చేస్తారు. పాలసీ కాల వ్యవధి ముగిసేలోపు (10 ఏళ్లలోపు) పాలసీదారుడు మరణిస్తే పెట్టుబడి మొత్తాన్ని నామినీ లేదా వారసులకు చెల్లించేస్తారు. పెన్షన్ ను ఎప్పటికప్పుడు చెల్లిస్తుంటారు గనుక గడువు తీరిన తర్వాత అసలు మాత్రమే చెల్లిస్తారు. కాల వ్యవధి తీరేలోపే ఈ పథకం నుంచి వైదొలగాలంటే ప్రత్యేక కారణాల్లో అనుమతిస్తారు. తీవ్ర అనారోగ్యానికి లోనై చికిత్స తీసుకోవాలనుకునే వారు పెట్టుబడి మొత్తంలో 98 శాతాన్ని వెనక్కి తీసేసుకోవచ్చు. మూడేళ్ల తర్వాత అవసరం అనుకుంటే రుణం తీసుకునేందుకు అవకాశం ఉంది. పెట్టుబడి మొత్తంలో 75 శాతాన్ని రుణంగా ఇస్తారు. రుణంపై 10 శాతం వడ్డీ పడుతుంది. పెట్టుబడి పెట్టి, పాలసీ తీసుకున్న తర్వాత అందులోని నిబంధనలు, ఇతర అంశాలు నచ్చకపోతే వెనక్కిచ్చేయవచ్చు. ఆన్ లైన్ లో అయితే 30 రోజులు, ఆఫ్ లైన్ లో అయితే 15 రోజుల్లోపల ఈ అవకాశం ఉంది. ఈ పథకంలో పెట్టే పెట్టుబడి, వడ్డీ రాబడికీ ఎటువంటి పన్ను ప్రయోజనాలు లేవు.

ప్రయోజనమేనా?

రాబడికి హామీతోపాటు 8 శాతం వడ్డీ రేటు అన్నది ఫర్వాలేదనే చెప్పుకోవాలి. దీనికంటే సీనియర్ సిటిజన్ సేవింగ్స్ స్కీమ్‌లో మాత్రమే పెట్టుబడిపై 8.3 శాతం వడ్డీ అమల్లో ఉంది. మిగిలిన పథకాలన్నీ కూడా తక్కువ వడ్డీ రేటున్నవే. ఇందులో ప్రతీ నెలా గరిష్ఠ పెన్షన్ రూ.5,000 మాత్రమే. రూ.7.5 లక్షలకు మించి పెట్టుబడికి అవకాశం లేదు. ఇది ఓ కుటుంబానికి పూర్తిగా సరిపోయే అమౌంట్ కాదు. ముఖ్యంగా రిటైర్ అయిన వారికి ఈ ఆదాయం అన్ని అవసరాలనూ తీర్చలేదు. దీనికంటే కూడా మంచి డెట్ మ్యూచువల్ ఫండ్స్ లో ఇన్వెస్ట్ చేసి నెలవారీ క్రమానుగత ఉపసంహరణ రూపంలో ఆదాయం పొందడం నయమని ముంబైకి చెందిన ఫైనాన్షియల్ ప్లానర్ సురేష్ శడగోపన్ అభిప్రాయపడ్డారు. నెలకు తక్కువ మొత్తంలో అవసరాలున్నవారికే ఇది అనుకూలమన్నారు.

చీర కట్టుకుని మురిసిపోయిన మేరీ కే!

న్యూఢిల్లీ: న్యూఢిల్లీలోని అమెరికా రాయబార కార్యాలయ వ్యవహారాలు పరిశీలించే అధికారిణి మేరీ కే కార్ల్ సన్, 71వ భారత స్వాతంత్ర్య దినోత్సవ శుభవేళ, పట్టుచీర కట్టుకుని మురిసిపోయారు. వేడుకలకు ఎటువంటి చీర కట్టుకోవాలో తనకు సలహా ఇవ్వాలని ఆమె 'శారీ సెర్చ్' పేరిట ట్విట్టర్ లో సలహా కోరగా, వేలాది మంది తమ అభిప్రాయాలను వెల్లడించగా, అత్యధికులు సూచించినట్టుగా కంచి పట్టు చీరను కట్టుకున్న ఆమె, ఆ చిత్రాన్ని తన ట్విట్టర్ ఖాతాలో పంచుకున్నారు. జామ్ దానీ, తుస్సార్, దుపియన్ తదితర వెరైటీ చీరలకు కూడా మంచి ఓట్లు వచ్చినప్పటికీ, 'కంజీవరం'కే అత్యధికులు ఓకే చెప్పారని, తనకూ ఈ చీర చాలా నచ్చిందని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. మెరూన్ రంగులో ఉన్న చీరకు, గోల్డ్ కలర్ బార్డర్, ఆకుపచ్చ లైన్లతో పైటంచు ఉన్న ఈ చీరలో ఆమె అద్భుతంగా కనిపిస్తున్నారని వేలాది మంది కితాబిచ్చారు.



శిల్పా చక్రపాణిరెడ్డి రాజీనామా ఆమోదం


- రాజకీయాలు ఎక్కడికి పోతున్నాయి
- శిల్పా చక్రపాణి రెడ్డి

అమరావతి, మేజర్‌న్యూస్ : ఇటీవల వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరిన ఎమ్మెల్సీ శిల్పా చక్రపాణిరెడ్డి రాజీనామా ఆమోదం పొందింది. కేవలం పదిరోజుల్లోనే ఆయన రాజీనామాను శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ ఆమోదించారు. టీడీపీ నుంచి వైసీపీలో చేరుతున్న సందర్భంగా ఎమ్మెల్సీ పదవికి శిల్పా చక్రపాణిరెడ్డి రాజీనామా చేశారు. టీడీపీలో ఎమ్మెల్సీగా ఉన్న శిల్పా చక్రపాణి రెడ్డి తన సోదరుడు నంద్యాల ఉప ఎన్నికల వైసీపీ అభ్యర్థి శిల్పా మోహన్‌రెడ్డి అభ్యర్థన మేరకు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరేందుకు నాడు సిద్ధమయ్యారు. ఆ సమయంలో టీడీపీ ఇచ్చిన ఎమ్మెల్సీ పదవీకి రాజీనామా చేసి రావాలని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత వై.ఎస్.జగన్మోహన్‌రెడ్డి పెట్టిన షరత్తుకు అనుగుణంగా శిల్పా చక్రపాణిరెడ్డి తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. నంద్యాలకు తొలిసారి వెళ్లిన జగన్ బహిరంగ సభలో శిల్పా చక్రపాణిరెడ్డి తన ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేస్తూ సంతకం చేసిన లేఖను శాసనమండలి ఛైర్మన్‌కు ఫ్యాక్స్ ద్వారా పంపి ఆ లేఖను సభలో చూపించిన విషయం తెలిసిందే. అనంతరం ఆయన రాజీనామాను శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్ ఆమోదించిన విషయం తెలిసిందే. విలువలకు కట్టుబడి ఎమ్మెల్సీ పదవికి తాను చేసిన రాజీనామాను ఆమోదింపచేసుకున్నానని వైసీపీ నాయకుడు శిల్పా చక్రపాణిరెడ్డి తెలిపారు. తన రాజీనామాను ఆమోదించినందుకు శాసనమండలి డిప్యూటీ ఛైర్మన్‌కు ధన్యవాదాలు తెలిపారు. మంగళవారం సాయంత్రం ఆయన మీడియాతో మాట్లాడుతూ పార్టీ ఫిరాయించిన 20 మంది ఎమ్మెల్యేలు రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. డబ్బులు తీసుకుని పార్టీ మారిన వారు తమపై విమర్శలు చేయడం విడ్డూరంగా ఉందన్నారు. శిల్పా కుటుంబం నైతిక విలువలకు కట్టుబడివుంటుందని, మైనార్టీలు తమ కుటుంబ సభ్యులాంటివారని స్పష్టం చేశారు. వైసీపీ కార్యకర్తలపై టీడీపీ నేతలు దాడులు చేయిస్తున్నారని ఆరోపించారు. తమ కుటుంబానికి కార్యకర్తలే బలమని, వారికి కాపాడుకుంటామని భరోసాయిచ్చారు. తమ మాటలను వక్రీకరిస్తూ అధికార పార్టీ నాయకులు అసత్య ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రతి మాటను వక్రీకరిస్తున్నారు, రాజకీయాలు ఎక్కడికి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. జగన్ సభలకు వస్తున్న ఆదరణ చూసి టీడీపీ నేతలకు దిక్కుతోచడం లేదని, ఒక్కొక్కరికీ రూ. 300 ఇచ్చి జగన్ వెంట వెళ్లొద్దని బతిమాలుతున్నారని ఎద్దేవా చేశారు. బీజేపీతో పొత్తుపై టీడీపీ నేతలు రోజుకోరకంగా మాట్లాడుతున్నారని విమర్శించారు. పొత్తు లేకపోతే బీజేపీ మంత్రులతో



రాజీనామా చేయించాలన్నారు. మైనార్టీ ఓట్ల కోసం టీడీపీ నాయకులు డ్రామాలాడుతున్నారని, నంద్యాలలో మైనార్టీలకు అన్ని విషయాలు తెలుసునని అన్నారు. ఉప ఎన్నిక ద్వారా టీడీపీకి ప్రజలు కచ్చితంగా బుద్ధి చెబుతారని చక్రపాణిరెడ్డి విశ్వాసం వ్యక్తం చేశారు

టిడిపితో ఇమడలేక... ప్రభుత్వంపై పోరాడలేక...?



- ఏపీలో బిజెపిది వింత పరిస్థితి
- కేంద్ర ప్రభుత్వ పథకాలపైనే ప్రచారం
- కేంద్రంపై తెలుగు తమ్ముళ్లు విమర్శలు చేసినప్పుడే ప్రతిఘటన
- స్వతహాగా పోరాటాలు చేయని వైనం
- ఇక ఏపీలో ఎదిగేదెట్లా ?

హైదరాబాద్, మేజర్‌న్యూస్ః ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో స్వతహాగా ఎదగాలని యోచిస్తున్న బిజెపి అందుకు తగ్గ అస్త్రాలను సిద్దంచేసుకోవడంలేదన్న విమర్శలు ఆ పార్టీ శ్రేణులనుంచే వ్యక్తమవుతున్నాయి. అధికార టిడిపిపై ఏపీ బిజెపిలోని ఒక వర్గం గుర్రుగా ఉన్నా ఇంకో వర్గం ప్రదర్శిస్తున్న సానుకూలత వల్ల రాష్ట్రంలో ఆ పార్టీ పరిస్థితి అంతంతమాత్రంగానే ఉందన్న విమర్శలున్నాయి. స్వతహాగా పోరాట పంథాను రూపొందించుకోలేకపోతున్న ఏపీ బిజెపి నాయకత్వం కేంద్ర ప్రభుత్వ విధానాలను ప్రచారం చేసుకోవడానికే పరిమితమవుతోంది. కేంద్ర ప్రభుత్వ విధానాలపై టిడిపి నేతలు విమర్శలు చేసినప్పుడు వారిని తిప్పికొట్టేందుకు తప్పా మిగితా సమయాలలో అధికార పక్షంపై బిజెపి దూకుడు పెంచలేకపోతోందన్న విమర్శలువెల్లువెత్తుతున్నాయి. రాష్ట్రంలో అనేక ప్రజా సమస్యలున్నా వాటిపైనా ఆ పార్టీ పోరాటం చేయడంలేదని విమర్శలున్నాయి. ఈ పరిస్థితుల్లో మున్ముందు తమ భవిష్యత్తు ఏమిటీ అన్న బెంగ ఆ పార్టీ క్షేత్రస్థాయి నేతల్లో నెలకొంది. ఏ పార్టీఅయిన ప్రభుత్వ విధానాలపై పోరాటం చేసినప్పుడే ఆ పార్టీకి జనాద్దరణ వస్తుంది. కానీ ఏపీలోని బిజెపి నేతలు అటు అధికారపక్షానికి మిత్రపక్షంగా ఉండలేక ఇటు స్వతహాగా ప్రతిపక్షంగా వ్యవహరించలేక తన పార్టీ నేతలను సైతం ఆ పార్టీ నాయకత్వం గందరగోళానికి గురిచేస్తోందన్న విమర్శలు వెల్లువెత్తుతున్నాయి.

భవిష్యత్ ఎలా...?

ఏపీ రాష్ట్రానికి బిజెపి జాతీయ అధ్యక్షుడు అమీత్‌షా వచ్చినప్పుడు ఈ రాష్ట్రంలో తమ పార్టీని అధికారంలోకి తీసుకొస్తామని ప్రకటించారు. బిజెపి స్వతహాగా బలపడుతుందని పేర్కొన్నారు. దీంతో రాష్ట్రంలో అధికారంలో టిడిపితో కలసి బిజెపి భాగస్వామ్యం పంచుకొన్నా ప్రభుత్వ విధానాలపై మాత్రం ఆ పార్టీ పోరాడుతుందన్న సంకేతాలు నాడు ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు అమీత్‌షా ఇచ్చారు. కానీ నేడు అందుకు భిన్నమైన పరిస్థితి కొనసాగడంపై ఏపీ బిజెపి నేతల్లో నైరాశ్యం నెలకొంది. టిడిపి ప్రభుత్వ విధానాలపై ఇతర ప్రతిపక్షాలు పలు అంశాలలో పోరాటాలు చేస్తున్నారు. ఏపీకి ప్రత్యేకహోదా విషయంలో కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని టిడిపి సర్కార్‌పైనా ఇతర ప్రతిపక్షాలు పోరాడుతున్నాయి. అయితే బిజెపికి ప్రత్యేకహోదా అంశంపై నోరెత్తే అవకాశం లేకున్నా టిడిపి సర్కార్‌కు చెందిన ఇతర విధానాలపై గళ్లం ఎత్తే అవకాశాలు లేకపోలేదన్న వాదన ఆ పార్టీ నేతల్లోనే ఉంది. అయితే ఇటీవల టిడిపి సర్కార్‌కొన్ని ఆలయాల కూల్చివేతల నిర్ణయం తీసుకొన్నప్పుడు పోరాడటం తప్పా బిజెపి ఏపీ నాయకత్వం ఇతర ప్రజా సమస్యలపై ఆ రకమైన ధోరణిని ప్రదర్శించలేదన్న విమర్శలున్నాయి. ఈ విషయాన్ని స్వయంగా ఏపీ బిజెపి నేతలే అంగీకరిస్తున్నారు. టిడిపి ప్రభుత్వ నిర్ణయావల్ల క్షేత్రస్థాయిలో ప్రజలు పలు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, వాటిపై గళ్లం ఎత్తే అవకాశం మాత్రం తమకు దక్కడంలేదని బిజెపికి చెందిన కిందిస్థాయి నేతలు అసహనం వ్యక్తంచేస్తున్నారు. కేంద్రంపై టిడిపి నేతలు ఎప్పుడైనా విమర్శలు చేస్తే వాటిని ప్రతిఘటించడం తప్పా ఆ ప్రభుత్వ విధానాలపై తాము పోరాడలేని దుస్థితి అని బిజెపి నేతలే స్వయంగా వ్యాఖ్యనిస్తున్నారు. ఏపీ రాష్ట్రంలో స్వతహాగా బలపడాలంటే ప్రతిపక్ష పాత్రను పోషించకతప్పదని బిజెపి నేతలు వ్యాఖ్యనిస్తున్నారు. ఈ విషయంలో ఏపీ బిజెపి నాయకత్వం ఓ విధానపరమైన నిర్ణయాన్ని తీసుకోవాలని కోరుతున్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలపై ప్రచారం చేసుకోవడం తప్పా ఏపీలో బిజెపికి ప్రత్యేక కార్యచరణ లేకుండా పోతోందని ఆ పార్టీకి చెందిన ఓ సీనియర్ నేత వ్యాఖ్యనిస్తున్నారు. కేంద్ర, రాష్ట్రాలలో టిడిపి, బిజెపి అధికార భాగస్వాములైనా ఏ రాష్ట్రంలో ఆ రాష్ట్ర పార్టీలు స్వతహాగా పోరాటం చేసే స్వేచ్చ ఇవ్వాలని కొందరు బిజెపి నేతలు పేర్కొంటున్నారు. లేకపోతే ఏపీలో బిజెపి స్వతహాగా ఎదగకపోగా తోకపార్టీగా మిగిలే ప్రమాదముందని వారు చెబుతున్నారు. ఏపీలో బలపడాలని భావిస్తున్నప్పుడు బిజెపి జాతీయ నాయకత్వం స్వతహాగా ఈ రాష్ట్రంలో ప్రత్యేక కార్యచరణను ప్రకటిస్తే ప్రయోజనం కలుగుతుందని వారు పేర్కొంటున్నారు.

టీఆర్ఎస్‌లోకి సినీనిర్మాత దిల్‌రాజు?

- ఉద్యమంలో వెన్నంటి నిలిచిన ముస్లింలు
- ముస్లింలకు సేవ చేయడం తన బాధ్యత
- మైనార్టీలకు కార్పొరేట్ విద్యనందిస్తున్నాం
- ఒకొక్క విద్యార్థిపై 1.50 లక్షలు ఖర్చు
- 2024నాటికి రాష్ట్ర బడ్జెట్ ఐదులక్షల కోట్లు
- హజ్ యాత్రికులకు వీడ్కోలు పలికిన సీఎం కేసీఆర్

హైదరాబాద్, మేజర్‌న్యూస్: ఐదేళ్ల తమ పాలనకు రెఫరెండంగా జరగనున్న 2019 అసెంబ్లీ ఎన్నికల్లో ఎలాగైనా విజయం సాధించి టీఆర్ఎస్‌పార్టీ మరోసారి అధికార పీఠం కైవసం చేసుకోవాలని భావిస్తోంది. ఎంతలేదన్నా ఎంతోకొంత ప్రజావ్యతిరేకత ఖాయమని భావిస్తున్న అధికారపార్టీ నాయకత్వం, అందుబాటులో ఉన్న అన్ని అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలనుకుంటోంది. అభివృద్ధి నినాదంతో పాటు ఈసారి పార్టీకి సినీ గ్లామర్‌ను అద్దాలని ప్రయత్నిస్తోంది. సినీపరిశ్రమలోని తెలంగాణ ప్రాంత నటీ, నటుల్ని, సాంకేతిక నిపుణుల్ని, హాస్యనటుల్ని పార్టీలోకి ఆహ్వానించాలని నిర్ణయించినట్లు తెలుస్తోంది. గతంలో టీఆర్ఎస్‌పార్టీకి లేడీ అమితాబ్ విజయశాంతి ప్రత్యేక ఆకర్షణగా కొనసాగారు. ఆమె పార్టీవీడిన తరువాత బాబుమోహన్, గత ఎన్నికల్లో టీఆర్ఎస్ తరుపున పోటీచేసిన విజయం సాధించారు. అయితే గత ఎన్నికల్లో టీఆర్ఎస్ విజయానికి సినీగ్లామర్ పెద్దగా దోహదప దకపోయినప్పటికీ, ఈసారి ప్రజావ్యతిరేకతను అధిగమించేందుకు సినీగ్లామర్ని ఉపయోగించుకోవాలని అధికారపార్టీ నాయకత్వం భావిస్తోంది. తెలుగు సినీపరిశ్రమలో తనకంటూ ప్రత్యేక స్థానాన్ని సంపాదించుకున్న ప్రముఖ నిర్మాత దిల్‌రాజు అధికార పార్టీలో చేరే అవకాశాలున్నట్లు తెలు స్తోంది. దిల్‌రాజు ఒకవేళ పార్టీలో చేరితే ఆయన్ని నిజామాబాద్ లేదా జహీ రాబాద్ లోక్‌సభ స్థానాల్లో ఏదో ఒక నియోజకవర్గం నుంచి పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని గులాబీదళపతి భావిస్తున్నారని పార్టీ వర్గాలంటున్నాయి. నిజామాబాద్ ఎంపీగా కొనసాగుతున్న ఎంపీ కవిత రాష్ట్ర రాజకీ యాలపై ఆసక్తి ప్రదర్శిస్తు



న్నారని, దానితో ఆమె ఒకవేళ అసెంబ్లీకి పోటీ చేయాలని భావిస్తే ఆస్థానం నుంచి దిల్‌రాజుకు అవకాశం కల్పిస్తే కల్పించవచ్చునని అంటున్నారు. ఇక జహీరాబాద్ ఎంపీగా ప్రాతినిధ్యం వహిస్తున్న బీబీపాటిల్ పనితీరు పట్ల ముఖ్యమంత్రి కేసీఆర్ అసంతృప్తితో ఉన్నారని పార్టీ వర్గాలంటున్నాయి.

మొదటి పేజీ తరువాయి

శ్రమించి సాదిద్దాం

చేరుకున్న ప్రధాని త్రివిధ దళాల గౌరవ వందనం స్వీకరించిన తర్వాత జెండా ఆవిష్కరణ చేశారు. కాగా, ఈ వేడుకల్లో కేంద్రమంత్రులు, ఎంపీలు, మాజీ ప్రధాన మంత్రులు మన్మోహన్, దేవెగౌడ, విదేశీ అతిథులు తదితరులు పాల్గొన్నారు. అసోం, బీహార్ వరద బాధితులను ఆదుకుంటామని ప్రధాని మోడీ హామీ ఇచ్చారు. ఆయా రాష్ట్రాల సీఎంలతో ఫోన్‌లో మాట్లాడిన మోడీ, అక్కడి వరద పరిస్థితులపై ఆరా తీశారు. అసోంలో వరదలపై కేంద్ర ప్రభుత్వం నిరంతరం పర్యవేక్షిస్తోందని చెప్పారు. కాగా, బీహార్ రాష్ట్రంలో గత మూడు రోజులుగా కురుస్తున్న వర్షాల కారణంగా కిషన్ గంజ్, అరారియా, పుర్ణియా, కతిహార్ జిల్లాల్లో వరదలు పోటెత్తాయి. ఇప్పటి వరకు 41 మృతి చెందినట్లు బీహార్ అధికారులు తెలిపారు. వరద ప్రభావిత ప్రాంతాల్లో సీఎం నితీశ్ కుమార్ ఏరియల్ సర్వే నిర్వహించారు. వరద ప్రభావంతో బీహార్ లో మొత్తం 33 రైళ్లను రద్దు చేయగా, 11 రైళ్లను మార్గమధ్యంలో నిలిపివేశారు. పాకిస్థాన్ ప్రాంతంలో ఒక్కసారి చేసిన లక్షిత దాడులతో ఇండియా సత్తా ఏంటో శత్రు దేశానికి తెలిసి వచ్చిందని ప్రధాని నరేంద్ర మోడీ వ్యాఖ్యానించారు. జాతిని ఉద్దేశించి ప్రసంగించిన మోడీ, త్రివిధ దళాలు చేస్తున్న కృషిని అభినందించారు. స్వేచ్ఛా భారతావని కొనసాగాలంటే, దేశాన్ని రక్షించుకోవడం ఎంతో ముఖ్యమైనది. ప్రపంచానికి మన బలం ఏంటన్న విషయం చూపించేందుకు సర్జికల్ దాడులు సాక్ష్యంగా నిలిచాయి అన్నారు. భారత సైన్యంలోని ఏ విభాగంలో ఉన్న సైనికుడైనా... ఆర్మీ అయినా, నేవీ అయినా, ఎయిర్ ఫోర్స్ అయినా జాతి సేవలో నిమగ్నమై ఉన్నారని, వారి త్యాగాలను ప్రతి ఒక్కరూ నిత్యమూ స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. భారత జవాన్లు దేశంలోకి చొరబడుతున్న ముష్కరులు, ఉగ్రవాదులపై అవిశ్రాంత పోరాటం చేస్తున్నారని కొనియాడారు. ఎర్ర కోటపై నా ప్రసంగాన్ని గంటలోపే ముగిస్తాను.. ఇటీవలి 'మన్ కీ బాత్' రేడియో ప్రసంగంలో మోడీ చేసిన వ్యాఖ్య ఇది. 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేళ మోడీ అలాగే చేశారు. జాతిని ఉద్దేశించి చేసిన తన ప్రసంగాన్ని ముందు చెప్పి నట్టుగానే గంటలోపే ముగించారు. గడచిన నాలుగేళ్లలో నరేంద్ర మోడీ, ఎర్రకోటపై ఇంత తక్కువ సేపు ప్రసంగించడం ఇదే ప్రథమం. మన్ కీ బాత్ ప్రసంగానికి ముందు స్వాతంత్ర్య దినోత్సవం నాడు తాను ఏం మాట్లాడాలన్న విషయమై మోడీ సలహాలు, సూచనలు కోరగా, అత్యధికులు ప్రసంగ సమ యంపై ఫిర్యాదు చేసిన సంగతి తెలిసిందే. నాడు తన ప్రసంగాన్ని గంటలోపే ముగిస్తానని చెప్పిన ఆయన అన్నట్టే చేశారు. కాగా, 2014లో 65 నిమిషాలు ప్రసంగించిన మోడీ, 2015లో 86 నిమిషాలు, 2016లో 94 నిమిషాలు మాట్లాడారు. ఈ సంవత్సరం ఆయన కేవలం 54 నిమిషాల్లోనే ప్రసంగాన్ని ముగించడం గమనార్హం. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్, ఎవరూ ఊహించని వేళ భారత ప్రధాని నరేంద్ర మోడీకి ఫోన్ చేశారు. ఇండియాలో 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరువుకుంటున్న వేళ, ట్రంప్ ఫోన్ చేసి మోడీకి శుభాకాంక్షలు తెలిపారు. అమెరికా అధ్యక్షుడు తనకు ఫోన్ చేసి మాట్లాడినట్టు మోడీ స్వయంగా తన ట్విట్టర్ ఖాతాలో పేర్కొన్నారు. రెండు దేశాల మధ్య మరింత సత్సంబంధాలు పెంచుకునేందుకు కృషి చేస్తున్నట్టు ఆయన పేర్కొన్నారు. కాగా, ఇటీవల మోడీ, అమెరికా పర్యటనకు వెళ్లిన సంగతి తెలిసిందే. ఆ సమయంలో రెండు దేశాల అధినేతలూ పలు నిర్ణయాలు తీసుకున్నారు. భవిష్యత్తులో రెండు దేశాలూ అటు రక్షణ, ఇటు ద్వైపాక్షిక సంబంధాల విషయంలో కలిసి సాగాలని నిర్ణయించారు కూడా. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఎర్రకోటపై ప్రధాని భద్రతా సిబ్బందిని ఒక పతంగి బెంబేలెత్తించింది. ఆ ఘటన వివరాల్లోకి వెళ్తే... స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసు కోకుండా దేశరాజధానిలో పటిష్ఠ భద్రతా ఏర్పాట్లు చేశారు. చారిత్రక ఎర్రకోట వద్ద 9,100 మంది సిబ్బందితో భద్రత చేపట్టారు. ఈ నేపథ్యంలో సరిగ్గా ప్రధానమంత్రి ప్రసంగించే వేదిక పోడియం వద్దకు నల్లని పతంగి ఎగురు కుంటూ వచ్చింది. అది ప్రధాని ప్రసంగానికి ఎలాంటి ఆటంకం కలిగించ చకుండా పోడియం కింద ఆగిపోయినప్పటికీ భద్రతాధికారులు మాత్రం ఆందోళన చెందారు. మంగళవారం ఉదయం ఎర్రకోట వేదికగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుగుతున్న వేళ, భారత ప్రధాని నరేంద్ర మోదీ మరోసారి ప్రొటోకాల్‌ను పక్కన పెట్టడంతో, సెక్యూరిటీ సిబ్బంది ఉరుకులు పెట్టాల్సి వచ్చింది. తన ప్రసంగం ముగిసిన తరువాత, వేదిక దిగి కిందకు వచ్చిన మోడీ, అక్కడే ఉండి జాతీయ గీతాలను పాడి ఆహూతులను అలరించిన చిన్నారుల మధ్యకు వచ్చారు. ఆనందంగా వారిని పలకరించి ప్రేమను కురిపించారు. చిన్నారులు సైతం మోడీతో ఫోటోలు దిగాలన్న ఉత్సాహాన్ని చూపించారు. నిన్ననే కృష్ణాష్టమి పర్వదినాన్ని జరువుకున్న పలువురు చిన్నారులు కృష్ణుని వేషంలోనే ఎర్రకోట వద్దకు రాగా, వారిని మోడీ పలకరించారు. చిన్నారుల మధ్యకు మోడీ వెళ్లిన వేళ, సెక్యూరిటీ సిబ్బంది ఆయన్ను చుట్టుముట్టిన పిల్లలను అదుపు చేసేందుకు శ్రమించాల్సి వచ్చింది. ఆపై అందరికీ అభివందనం చేస్తూ, మోడీ తన వాహనం ఎక్కి అక్కడి నుంచి వెళ్లిపోయారు.


బోరుబావిలో రెండేళ్ల బాలుడు

శశిధర్ కూడా ఘటనా స్థలికి రానున్నట్లు అధికారులు చెప్పారు. బాలుడిని రక్షించేందుకు అవసరమైన అన్నిరకాల చర్యలను తీసుకుంటామని తెలిపారు. బావిలో చిక్కుకుపోయిన చిన్నారికి పైపుల ద్వారా ఆక్సిజన్‌ను అందిస్తున్నారు. గుంటూరు రూరల్ ఎస్పీ అపాల యుడు ఘటనా స్థలికి చేరుకుని సమాయక చర్యలను పర్యవేక్షిస్తున్నారు. బాలుడి కుటుంబ సభ్యులు తీవ్ర విషాదంలో మునిగిపోయారు. పరిసర గ్రామాల ప్రజలు సైతం అక్కడికి చేరుకుని సహాయక చర్యల్లో భాగస్వాములైయ్యారు. రాత్రి కావస్తుండటంతో సహాయక చర్యలకు ఏలాంటా ఆటంకం కలగకుండా అందుకు ప్రత్యామ్నయ ఏర్పాట్లు చేస్తున్నారు. ఈక్రమంలో కలెక్టర్ ఆదేశాల మేరకు షామియానాలు, టెంట్లు ఏర్పాటు చేశారు. ఈ చిన్నారిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చేందుకు ఎన్డీఆర్ఎఫ్ బృందాలు తీవ్రంగా శ్రమిస్తున్నాయి. చిన్నారిని సురి తంగా తీసుకొస్తామని ఎన్‌డీఆర్ఎఫ్ అధికారులు చెబుతున్నారు.రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ నిరుపయోగంగా ఉన్న బోరుబావుల్లో చిన్నపిల్లలు పడిపోవడం పరిపాటిగా మారింది. కొద్ది నెలల కిందట తెలంగాణలోని రంగారెడ్డి జిల్లా చేవెళ్ల మండలం చన్‌వెల్లిలో బోరుబావిలో పడిన చిన్నారి మీనా మృతి చెందిన విషయం తెలిసిందే.

ఘటనపై ముఖ్యమంత్రి బాబు ఆరా ! : బోరుబావిలో చిన్నారి పడిపోయిన ఘటనపై ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఎలాగైనా సరే బాలుడిని రక్షించాలని సంబంధిత అధికారులకు, మంత్రులకు ఆదేశాలు జారీ చేశారు. ఈక్రమంలో ఎపి హోంశాఖ మంత్రి నిమ్మకాయల చిరరాజప్ప, వైద్య ఆరోగ్య శాఖ మంత్రి కామినేని శ్రీనివాస్ ఆరా తీశారు. ఘటనాస్థలంలో చేపట్టిన చర్యల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. బాలుడిని సురక్షితంగా బయటకు తీసుకొచ్చేందుకు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

ఘటనా స్థలానికి కలెక్టర్ : ఈ ఘటనపై సమాచారం అందుకున్న కలెక్టర్ కోన శశిధర్ అన్ని శాఖల్ని అప్రమత్తం చేశారు. వెనువెంటనే ఆయన అక్కడికి బయల్దేరారు. ఘటనా స్థలికి రావాల్సిందిగా ఎన్డీఆర్ఎఫ్ బృందానికి కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు. బాలుడిని వెలికి తీసేందుకు ప్రత్యేక పరికరాలు తీసుకొని ఎన్డీఆర్ఎఫ్ బృందం ఘటనాస్థలికి చేరుకొంది. సహాయక చర్యలు ముమ్మరం చేసి బాలుడిని సురక్షితంగా బయటకు తీయాలని వైద్య, ఆరోగ్య సిబ్బందికి కలెక్టర్ ఆదేశాలు జారీచేశారు.

స్వాతంత్ర్య వేడుకల్లో ఒడిశా సీఎంకు అస్వస్థత



భువనేశ్వర్: స్వాతంత్ర్య వేడుకల్లో పాల్గొన్న ఒడిశా సీఎం నవీన్ పట్నాయక్ స్వల్ప అస్వస్థతకు గురయ్యారు. ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లో నిర్వహించిన స్వాతంత్ర్యదినోత్సవ వేడుకల్లో ఆయన పాల్గొన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం ప్రసంగిస్తున్న సమయంలో ఆయన అస్వస్థతకు గురయ్యారు. దీంతో, వెంటనే స్పందించిన సిబ్బంది నవీన్ పట్నాయక్‌కు వైద్య చికిత్స అందించారు. ఈ విషయాన్ని మీడియాకు ఒడిశా ముఖ్యమంత్రి కార్యాలయం తెలిపింది. సముద్ర తీర ప్రాంతం కావడంతో వాతావరణం వేడిగా ఉండటం, ఉక్కబోత వాతావరణం కారణంగా ఆయన స్వల్ప అస్వస్థతకు గురయ్యారని పేర్కొంది. ప్రస్తుతం ఆయన పరిస్థితి మెరుగ్గానే ఉందని, ముందుగా నిర్ణయించిన ప్రకారం ఆయా కార్యక్రమాల్లో నవీన్ పట్నాయక్ పాల్గొంటారని తెలిపింది.

మహిళా స్టంట్ మాస్టర్ మృతి

న్యూయార్క్: హాలీవుడ్ మూవీ డెడ్ పూల్ పార్ట్ 2 షూటింగ్ లో అపశ్రుతి చోటు చేసుకుంది. బ్రిటిష్ కొలంబియాలోని వాన్ కవర్ కన్వెన్షన్ సెంటర్ వద్ద నిన్న ఓ యాక్షన్ సన్నివేశం చిత్రీకరించారు. ఈ క్రమంలో మహిళా స్టంట్ మాస్టర్ ఎస్ జె హర్రిస్ రిహార్సల్స్ చేస్తుండగా ఈ విషాదం చోటుచేసుకుంది. వేగంగా బైక్ నడువుతూ అక్కడ ఉన్న సిగ్నల్ ను క్రాస్ చేసిన ఆమె, అక్కడే ఉన్న మలువులను గమనించలేకపోయింది. దీంతో, పక్కనే ఉన్న షా టవర్‌లోని ఓ షాపింగ్ మాల్ తలువులను బలంగా ఢీకొట్టిన ఆమె అక్కడికక్కడే మృతి చెందింది. కాగా, ఈ సంఘటనపై ఈ చిత్ర నటుడు ర్యాన్ రెనాల్డ్స తన ట్విట్టర్ ఖాతా ద్వారా స్పందించాడు. మంగళవారం డెడ్ పూల్ షూటింగ్ లో చిత్ర యూనిట్ లోని ఒకరిని మేము పోగొట్టుకున్న బాధాకరమైన రోజు ఇది. ఈ సంఘటనతో మా గుండెలు పగిలిపోయాయి.. అప్పటిదాకా మాతో నవ్వుతూ ఉన్న స్టంట్ మాస్టర్ ప్రాణాలు విడిచింది. ఆమె కుటుంబ సభ్యులకు నా ప్రగాఢ సంతాపం తెలియజేస్తున్నా అని వాపోయాడు.

విరిగి పడుతున్న కొండచరియలతో భయాందోళన

గ్యాంగ్‌టక్: హిమాచల్‌ప్రదేశ్‌లో కొండచరియలు విరిగి బస్సులపై పడిన ప్రదేశం ఏ మాత్రం సురక్షితం కాదని అధికారులు అంటున్నారు. ఈ నేపథ్యంలో మండీ-పఠాన్ కోట్ జాతీయ రహదారికి సమీపంలో ఉన్న గ్రామం మొత్తాన్ని ఖాళీ చేయించాల్సిందేననే నిర్ణయానికి అధికారులు వచ్చారు. కొండచరియలు విరిగి పడేందుకు అవకాశం ఉన్న మార్గాల్లో రాత్రపూట సర్వీసుల్ని హిమాచల్ రోడ్డు రవాణా సంస్థ రద్దు చేసింది. కాగా, హిమాచల్ ప్రదేశ్ లో ఇటీవల జరిగిన బస్సుల ప్రమాదంలో కనీసం 46 మంది చనిపోగా, మరికొంతమందికి తీవ్ర గాయాలయ్యాయి. సోమవారం మరో నాలుగు మృాఎతదేహాలను గుర్తించారు. తీవ్రంగా దెబ్బతిన్న మృాఎతదేహాలను గుర్తించేందుకు ఫోరెన్సిక్ నిపుణులను రప్పించారు. ఇదిలా ఉండగా హిమాచల్ ప్రమాదంలో చిక్కుకున్న బస్సుల్లో తమ బస్సు లేదని వోల్వో సంస్థ స్పష్టం చేసింది.

ఆయుధ కార్ఖానా బహిర్గతం

కోల్‌కతా: పశ్చిమబెంగాల్‌లోని మాల్డా జిల్లాలో ఆయుధాలను అక్రమంగా తయారుచేస్తున్న స్థావరం గుట్టురట్టయింది. పెద్ద సంఖ్యలో ఆయుధాలను, తయారీకి వినియోగించే సామగ్రిని పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. జిల్లా ఎస్పీ అర్నాబ్ ఘోష్ తెలిపిన వివరాల ప్రకారం.. విశ్వసనీయ సమాచారం మేరకు పోలీసులు కలియాచెక్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని దేబీపూర్ గ్రామంలోని ఓ ఇంటిపై దాడి చేశారు. ఈ సందర్భంగా వినియోగానికి సిద్ధంగా ఉన్న 9మిమీ, 7మిమీ సామర్థ్యమున్న 48 పిస్టళ్లను స్వాధీనం చేసుకున్నారు. తయారీ కేంద్రం నడుస్తున్న ఇంటి యజమానితోపాటు ఆయుధాల తయారీలో పాల్గొన్న బీహార్‌కు చెందిన ఆరుగురిని అదుపులోకి తీసుకున్నారు. చాలా ఏళ్ల నుంచి ఇది కొనసాగుతోందని తేలింది. తయారైన ఆయుధాలను చుట్టుపక్కల రాష్ట్రాల్లో విక్రయిస్తున్నట్లు వెల్లడయింది. ఈ సందర్భంగా రూ. 50వేల విలువైన నకిలీ కరెన్సీని కూడా స్వాధీనం చేసుకున్నారు.

మొదటి పేజీ తరువాయి

గవర్నర్ విందుకు హేమా హెమీలు

ముఖ్యమంత్రులు ఎడముఖం, పెడముఖం అన్నట్లు వ్యవహరించేవారు. కానీ ఈసారి అందుకు భిన్నంగా ముఖ్యమంత్రులిద్దరి మధ్య సఖ్యత నెలకొంది. ఢిల్లీ పర్యటనలోను, ఆ తర్వాత కేసీఆర్ తన పాత మిత్రుడికి స్నేహహస్తం చాపారు. విభజన సమస్యలపై కలిసి మాట్లాడుకుని పరిష్కరించుకుందామని చంద్రబాబుతో చెప్పినట్లు కేసీఆర్ తెలిపారు. చంద్రబాబు కూడా మొదటి నుంచి అదే చెబుతూ వస్తున్నారు. ఈ తరుణంలో ఇద్దరు చంద్రులు భేటీ ఆసక్తికరంగా మారింది. ఎట్‌హోం కార్యక్రమానికి కేంద్రమంత్రులు బండారు దత్తాత్రేయ, సుజనా చౌదరి, తెలంగాణ ఉపముఖ్యమంత్రులు కడియం శ్రీహరి, మహమూద్ అలీ, మంత్రులు నాయిని నర్సింహారెడ్డి, కేటీఆర్, చందూలాల్, తలసాని శ్రీనివాస్ యాదవ్, లక్ష్మారెడ్డి, మహేందర్‌రెడ్డి, రాజ్యసభ సభ్యులు కేకే, డీఎస్, సుబ్బిరామిరెడ్డి, కాంగ్రెస్ నేతలు జానారెడ్డి, ఉత్తమ్ కుమార్‌రెడ్డి, షబ్బీర్ అలీ, బీజేపీ నేతలు లక్ష్మణ్, కిషన్ రెడ్డి, మాజీ గవర్నర్ రోశయ్య, ఏపీ శాసనసభ స్పీకర్ కోడెల శివప్రసాద్, భారత మాజీ క్రికెటర్ లక్ష్మణ్, బ్యాడ్మింటన్ కోచ్ గోపిచంద్, క్రీడాకారుడు శ్రీకాంత్, డీజీపీ అనురాగ్ శర్మ, నగర పోలీసు కమిషనర్ మహేందర్‌రెడ్డి, ఏకే ఖాన్, పలువురు ఐఏఎస్, ఐపీఎస్ అధికారులు హాజరయ్యారు. అందరికీ గవర్నర్ దంపతులు సాదర స్వాగతం పలికారు.

నిరుద్యోగులకు బోనాంజా

పునరుద్ధరిస్తామని చెప్పారు. కోటి ఎకరాలకు పైగా సాగునీరు అందించడమే లక్ష్యమని అన్నారు. కులవృత్తులకు ప్రోత్సాహకాలు కల్పిస్తున్నామని అన్నారు. అన్నివర్గాలకు సమన్యాయం చేస్తూ పాలన సాగిస్తున్నామని ఆయన వివరించారు. తెలంగాణలో పోలీసు వ్యవస్థ పటిష్ఠంగా ఉందని అన్నారు. డ్రగ్స్‌పై ప్రభుత్వం రాజీలేని పోరాటం చేస్తోందని తెలిపారు. తెలంగాణలో కొత్తగా 525 గురుకులాలను ప్రారంభించామన్నారు. తెలంగాణ రాష్ట్రం పారిశ్రామికంగానూ దూసుకెళ్తున్నామని వివరించారు. నవంబర్‌లో హైదరాబాద్‌లో అంతర్జాతీయ పారిశ్రామిక సదస్సు ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. ఈ సదస్సుకు ఇవాంకా ట్రంప్ హాజరవుతున్నారని చెప్పారు. సీఎం కేసీఆర్ నిరుద్యోగులకు శుభవార్త అందించారు. త్వరలో 84,877 ఉద్యోగాల నియామక ప్రక్రియ చేపట్టనున్నట్లు ప్రకటించారు. తెలంగాణ ఆవిర్భవిస్తే లక్ష ఉద్యోగాలు సిద్ధిస్తాయని ఉద్యమ సమయంలో చెప్పామని ఇప్పుడు దాన్ని నెరవేర్చనున్నట్లు చెప్పారు. ప్రభుత్వం ప్రస్తుతం 1,12,536 ఉద్యోగాలను భర్తీ చేస్తోందని.. వాటిలో ఇప్పటికే 27,660 ఉద్యోగాలకు నియామక ప్రక్రియ చేపట్టినట్లు వెల్లడించారు. వచ్చే ఏడాది ఏర్పడే ఖాళీలను భర్తీ చేసేందుకు ఈ ఏడాదే నియామకం చేపట్టాలని ఆదేశించినట్లు చెప్పారు. తమ ప్రయత్నాలకు విఘాతం కలిగించేందుకు ఎన్నో కుట్రలు జరుగుతున్నాయని.. ప్రజల ఆశీస్సులతో వాటిని అధిగమించి ముందుకు వెళ్తామని సీఎం కేసీఆర్ వెల్లడించారు.

సూర్య
హైదరాబాద్
బుధవారం
16 ఆగస్టు 2017



పేదప్రజల అభ్యున్నతే తెలంగాణ ప్రభుత్వ ధ్యేయం

జోగులాంబ గద్వాల, మేజర్‌న్యూస్. తెలంగాణలోని పేద ప్రజల అభ్యున్నతికే ప్రభుత్వం పనిచేస్తున్నదని రాష్ట్ర పశుసంవర్ధక శాఖ మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ తెలిపారు. మంగళవారం 71 వ స్వాతంత్ర్య దినొత్సవ వేడుకలలొ జొగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ వద్ద గల పరేడ్ గ్రౌండ్ లొ నిర్వహించిన కార్యక్రమంలోజాతీయ పతాకం ఆవిష్కరించారు. పొలీసుల గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆయనమాట్లాడుతు ఎందరొ త్యాగధనుల త్యాగాలవల్ల స్వాతంత్ర్యంవచ్చిందని అలాగే అనేక మంది పొరాటాల వల్ల తెలంగాణవచ్చిందని బంగారు తెలంగాణ సాదనలొ ప్రతి ఒక్కరు తరలి రావాలని సూచించారు. పేద ప్రజల అభ్యునితికి ముఖ్యమంత్రి అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపడుతున్నారని మిషన్ భగీరథవల్ల మార్చి నాటికి ఇంటింటికి తాగునీరు అందిస్తామన్నారు. అలాగే మిషన్ కాకతీయ వల్ల రాష్ట్రంలొనిఇ 47 వేల చెరువులకు పునరుజ్జీవనం కల్పించి నీరందిస్తున్నట్లు తెలిపారు. రాష్ట్రంలొ అన్ని ప్రాజెక్టులు చేపట్టి కోటి ఎకరాలకు సాగునీరు అందించడమే తమ ధ్యేయమన్నారు. కళ్యాణమస్తు, షాదిముబారక్ పథకాలు అనేక మంది పేద జీవితాలలొ వెలుగులు నింపుతున్నాయన్నారు. అలాగే రైతులకు ఉచిత 9 గంటల కరెంటు ప్రజలకు 24 గంటల విద్యుత్ సరఫరా చేస్తున్నట్లు తెలిపారు. ఎకరాకు రూ. 4వేలు త్వరలొ రైతులకు అందుతాయన్నారు. ఇంకా అనేకే పథకాలతొ దేశంలొనే మన రాష్ట్రం ముందంజలొ ఉందన్నారు. ఈసందర్బంగా 51 మంది ఉత్తమ ఉద్యొగులను మంత్రి సన్మానించారు. గొర్రెల పథకానికి సంబందించిన యూనిట్ల లబ్దిదారులను అడిగి తెలుసుకున్నారు. ఈసందర్బంగా ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలల విదా4ర్థుల సాంస్కృతిక కార్యక్రమాలుపలువురుని అలరించాయి. ఈకార్యక్రమంలో జిల్లా కలెక్టర్ రజత్‌కుమార్ శైనీ, ఎస్పీ విజయ్‌కుమార్, జేసి డాక్టర్ సంగీత, డిఆర్‌ఒ వేణుగొపాల్, ఆర్డీఒస్వర్ణలత, మార్కెట్ చైర్మెన్ లు బండ్ల లక్ష్మిదేవి, విష్ణువర్ధన్ రెడ్డి, జిల్లా శాఖల అదికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఉద్యమంలో చెప్పినట్లుగానే త్వరలోనే ఉద్యోగాల భర్తీ

- త్వరలోనే లక్షా 12 వేల 536 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్
- గోల్కొండకోట వేదికగా ప్రకటించిన ముఖ్యమంత్రి కేసీఆర్
- తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ అనంతరం 27, 660 ఉద్యోగాల భర్తీ
- మరో 36, 806 ఉద్యోగాల నియామక ప్రక్రియ కొనసాగింపు
- త్వరలోనే 48,070 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్లు జారీ



హైదరాబాద్, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే లక్ష ఉద్యోగాలు సిద్ధిస్తాయని ఉద్యమంలో చెప్పానని, ప్రభుత్వం త్వరలోనే లక్షా 12 వేల 536 ఉద్యోగాలను భర్తీ చేస్తోందని ముఖ్యమంత్రి కేసీఆర్ తెలిపారు. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా, గోల్కొండ కోటపై జాతీయ జెండా ఆవిష్కరించిన అనంతరం సీఎం ప్రసంగిస్తూ ఇప్పటివరకు 27,660 ఉద్యోగాలకు నియామక ప్రక్రియ చేపట్టామన్నారు. త్వరలోనే మరో 84,877 ఉద్యోగాల నియామక ప్రక్రియ చేపడతామని చెప్పారు. వచ్చే ఏడాది ఏర్పడే ఖాళీలను భర్తీ చేసేందుకు ఈ ఏడాదే నియామకం చేపట్టాలని ఆదేశాలు జారీచేసినట్లు కేసీఆర్ వెల్లడించారు.

ఇప్పటికే 27, 660 ఉద్యోగాలు భర్తీ చేశామన్న ఆయన, మరో 36 వేల 806 ఉద్యోగాలకు నియామక ప్రక్రియ కొనసాగుతున్నదన్నరు. త్వరలో 48 వేల 70 ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్ జారీ చేయనున్నట్లు వెల్లడించారు.

కొత్త ఉద్యోగాల భర్తీలో భాగంగా పోలీస్ శాఖలో 37 వేల 820 పోస్టులు భర్తీ చేయనున్నారు. ఇప్పటికే పోలీస్ శాఖలో 10 వేల 499 పోస్టులు భర్తీ చేశారు. ప్రస్తుతం ఉన్న 27,440 ఖాళీలను త్వరలో భర్తీ చేసేందుకు కసరత్తు చేస్తున్నారు. అలాగే పంచాయితీరాజ్ శాఖలో మొత్తం 3 వేల 528 పోస్టులు ఉండగా వాటిలో, 123 పోస్టులు భర్తీ చేశారు. ఖాళీగా ఉన్న 3,405 పోస్టుల భర్తీ ప్రక్రియ త్వరలో చేపట్టనున్నారు. వ్యవసాయ శాఖలో మొత్తం పోస్టులు 2,435 ఉండగా ఇప్పటికే 1,757 పోస్టులు భర్తీ చేశారు. ఖాళీగా ఉన్న 1,418 పోస్టులను త్వరలో భర్తీ చేయనున్నారు. ఎంఏయూడీలో 1952 పోస్టులు ఉండగా 102 పోస్టులను భర్తీ చేశారు. సింగరేణిలో మొత్తం పోస్టులు 7,485 ఉండగా వాటిలో 5,515 పోస్టులను భర్తీ చేశారు. ప్రస్తుతం ఖాళీగా ఉన్న 1,970 పోస్టులను త్వరలో భర్తీ చేయనున్నారు.

రెవెన్యూ శాఖలో 2,506 పోస్టులు, విద్యుత్ శాఖలో 12,961 పోస్టులు, అటు 12 వేల 5 ఉపాధ్యాయ ఖాళీలు, రెసిడెన్షియల్ స్కూళ్లలో 12 వేల 436 పోస్టులు, ఆరోగ్య శాఖలో 8,347 పోస్టులు ఖాళీగా ఉన్నాయి.

అటవీశాఖలో 2,033, ఉన్నత విద్యాశాఖలో 1,678 పోస్టులు ఖాళీగా ఉన్నాయి. నీటి పారుదల శాఖలో 1,058 పోస్టులు, ఆర్థిక శాఖలో 720 ఖాళీలుండగా, స్త్రీ, శిశు సంక్షేమశాఖలో 587 పోస్టులు, రోడ్లు- భవనాల శాఖలో 513 ఉద్యోగాలు ఖాళీలు ఉన్నట్లు అధికారులు గుర్తించారు. ఇప్పటికే ఆర్టీసీలో 3 వేల 950 పోస్టులు భర్తీ చేయగా, ఎక్సైజ్ శాఖలో 340 పోస్టులు, రవాణా శాఖలో 182 పోస్టులను ప్రభుత్వం భర్తీ చేసింది. వివిధ శాఖల్లోని ఖాళీలను భర్తీ చేస్తామని ముఖ్యమంత్రి ప్రకటించడం పట్ల నిరుద్యోగ యువతీ, యువకులు హర్షాతిరేకాలు వ్యక్తం చేస్తున్నారు.

వరంగల్‌లో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు...!




మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధిః 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు వరంగల్ నగరంలో ఘనంగా జరిగాయి. హన్మకొండ పరేడ్ గ్రౌండ్‌లో జరిగిన వేడుకలకు ఉప ముఖ్యమంత్రి కడియం శ్రీహరి ముఖ్య అతిథిగా హజరయ్యారు. జెండావిష్కరణ చేసిన అనంతరం ప్రభుత్వ పథకాలను ప్రజలకు వివరించారు. ఈ సందర్భంగా కడియం శ్రీహరి మాట్లాడుతూ తెలంగాణ ప్రజలు ఎన్నో ఏళ్లుగా పోరాడి తెలంగాణ రాష్ట్రాన్ని సాదించుకున్నారని కితాబిచ్చారు. ఈ తెలంగాణలో సిఎం కెసిఆర్ నాయకత్వంలో అట్టడుగు ప్రజలకు మేలు చేసేందుకు ప్రయత్నిస్తున్నామని వివరించారు. ఇటీవలే ప్రభుత్వం ఎస్ఆర్ఎస్పీ ప్రాజెక్టుకు రివర్స్ పంపింగ్ ద్వారా నీటిని పంపించడం ద్వారా ఉమ్మడి వరంగల్ జిల్లాలోని పూర్తి ఆయకట్టు సాగులోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్, మిషన్ కాకతీయ, మిషన్ భగీరథ వంటి కార్యక్రమాలు ప్రజల మన్ననలు పొందాయన్నారు. ఈ కార్యక్రమంలో కలెక్టర్ ఆమ్రాపాలి కాట, పోలీస్ కమీషనర్ సుధీర్‌బాబు, ఎమ్మెల్యేలు వినయ్‌భాస్కర్, కొండా సురేఖ, ఆరూరి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

మత్స్యకారుల అభివృద్ధికి రూ. వెయ్యి కోట్లు



సిద్ధిపేట, మేజర్‌న్యూస్ః మత్స్యకారుల అభివృద్ధి కోసం రూ. వెయ్యి కోట్లు కేటాయించామని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రి హరీశ్ రావు తెలిపారు. మంగళవారం సిద్ధిపేటలో నిర్వహించిన మత్స్యకారుల అవగాహన సదస్సులో పాల్గొన్న ఆయన.. వారికి అభివృద్ధికి ప్రభుత్వం ఎలాంటి చర్యలు తీసుకుంటుందో వివరించారు. ఈ ఏడాది 74 కోట్ల చేప పిల్లలను ఉచితంగా ఇస్తున్నామని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్ట్ పూర్తిచేసి ఏడాదిలోపు సిద్దిపేటకు గోదావరి నీళ్లు తెస్తామన్నారు. మిషన్ కాకతీయతో చెరువుల్లో జలకళ సంతరించుకుందని సంతోషం వ్యక్తం చేశారు.

ప్రశ్నించే గొంతులను ప్రభుత్వం అణచివేస్తుంది: తమ్మినేని



సిద్దిపేట,మేజర్‌న్యూస్: ప్రశ్నించే గొంతులను టీఆర్ఎస్ ప్రభుత్వం అణచివేస్తుందని సీపీఎం రాష్ట్ర కార్యదర్శ తమ్మినేని వీరభద్రం ఆరోపించారు. ఇసుక దందా, భూదందాలు చేసిన వారిని అరెస్టు చేయకుండా..ప్రజల్లో చైతన్యం తెచ్చే వ్యక్తులను అరెస్టు చేయడం సరికాదని ఆయన అన్నారు. తెలంగాణ ఉద్యమంలో కీలకపాత్ర పోషించిన కోదండరాంనే అరెస్టు చేస్తే..సామాన్యుడి పరిస్థితి ఏంటి? అని ఆయన ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

ఎస్ఐ ఖలీల్ మృతి కేసులో సంచలన విషయాలు



హైదరాబాద్,మేజర్‌న్యూస్: ఇటీవల అప్పా సమీపంలో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఎస్ఐ ఖలీల్ కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వచ్చాయి. హిమాయత్ సాగర్ దగ్గర రోడ్డు ప్రమాదం కంటే ముందు ఆరె మైసమ్మ ఆలయం దగ్గర ఎస్ఐ ఖలీల్ హల్‌చల్ చేశారు. తన కారుకు అడ్డొచ్చిన వారితో ఖలీల్ ఘర్షణకు దిగారు. సీపీ మనిషినంటూ అరగంట సేవు హంగామా చేశారు. ఆ తరవాత ఖలీల్‌కు కానిస్టేబుల్ నుంచి ఫోన్ రావడంతో అప్పాకు వేల్లిపోయాడు. గొడవ పడిన గంట వ్యవధిలోనే రోడ్డు ప్రమాదంలో ఖలీల్ మృతి చెందాడు. ఖలీల్ మృతిపై కేసు నమోదు చేసిన పోలీసులు.. దర్యాప్తు చేయగా పై విషయాలు వెలుగులోకి వచ్చాయి.

అడువుల ఖిల్లాలో అధికార పార్టీకి సవాల్





- భూపాలపల్లి జిల్లాలో టీఆర్ఎస్ ఆధిపత్యం
- ములుగులో మంత్రి అజ్మీరాకు సవాల్
- స్పీకర్ నియోజకవర్గంలో వేల కోట్ల అభివృద్ధి పనులు
- రాజకీయంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న చారి
- మంథనిలో మసకబారిన టీఆర్ఎస్ ప్రతిష్ట
- జిల్లాపై ప్రత్యేక దృష్టి కేంద్రీకరించిన టిడిపి
- కాంగ్రెస్ పార్టీకి ఎదరవుతున్న ఇబ్బందులు

మేజర్‌న్యూస్ తెలంగాణ ప్రతినిధిః అడవుల ఖిల్లాగా పేరొందిన ఆచార్య జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో టిఆర్ఎస్‌కు ఇబ్బందులు ఎదరవుతున్నాయి. జిల్లాలో ప్రస్తుతం ముగ్గురు ఎమ్మెల్యేలు ఉన్నారు. వారంతా అధికార టిఆర్ఎస్‌కు చెందిన వారే కావడం విశేషం. ఇందులో భూపాలపల్లి నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా గెలిచిన మధుసూదనాచారి అసెంబ్లీ స్పీకర్‌గా ఉన్నత స్థానంలో ఉన్నారు. ములుగు ఎమ్మెల్యే అజ్మీరా చందులాల్ రాష్ట్ర మంత్రి వర్గంలో సభ్యులుగా ఉన్నారు. మంథని ఎమ్మెల్యేగా పుట్ట మధు టిఆర్ఎస్ నుండి పోటీ చేసి భారీ మెజారిటీ తో గెలుపొందారు. వీరంతా అధికార టిఆర్ఎస్ పార్టీకి పెద్ద దిక్కుగా వ్యవహరిస్తుండగా, జిల్లాలో పట్టు పెంచుకునేందుకు ప్రతిపక్షాలు కూడ తీవ్రంగానే ప్రయత్నిస్తున్నాయి. గత ఎన్నికలలో ఓటమి పాలైన నేతలు అధికార పార్టీ నాయకులకు చుక్కలు చూపిస్తున్నారు. మంథనిలో సీనియర్ నేతగా పట్టు సాదించిన మాజీ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబుపై రోజు రోజుకు సానుభూతి పెరుగుతుంది. అదే సమయంలో పుట్ట మధుపై పలు అవినీతి ఆరోపణలు రావడం సమస్యగా మారింది. ఈ నియోజకవర్గంలో టిఆర్ఎస్‌పై సానుకూల పరిస్థితులు ఉన్నప్పటికి ఎమ్మెల్యేల తీరుపై మాత్రం వ్యతిరేకత ఏర్పడుతుంది. సమ్మక్క సారలక్క పేరుతో ములుగు నియోజకవర్గ కేంద్రాన్ని జిల్లాగా ప్రకటించాలనే డిమాండ్ ఈ ప్రాంతంలో బలంగా వినిపిస్తుంది. ఉద్యమ మొదలైన సందర్భంలో మంత్రి చందులాల్ ఉద్యమ కారులకు అండదండగా ఉన్నారు. సిఎం కెసిఆర్ మాత్రం ములుగును జిల్లా కేంద్రంగా ప్రకటించడం సాధ్యం కాదని తేల్చి చెప్పడంతో ఆయన కూడ వెనక్కి తగ్గారు. అయితే ఈ ప్రాంత వాసులు మాత్రం జెఎసిగా ఏర్పడి ఉద్యమాలు నిర్వహిస్తున్నారు. వీరికి మాజీ ఎమ్మెల్యేలు ధనసరి అనసూయ, పోడెం వీరయ్య మద్దతునిస్తుండడంతో అజ్మీరా చందులాల్‌కు ఇక్కట్లు ఎదరవుతున్నాయి. గిరిజన మహిళా నేతగా సీతక్కపై ఈ ప్రాంత ప్రజలలో ప్రత్యేక అభిమానం ఉంది. మాస్ లీడర్‌గా ఆమె ఎక్కువ కాలం ప్రజలతో ఉండేందుకు ఆసక్తి చూపిస్తున్నారు. టిడిపి అధినేత చంద్రబాబు, రాజ్యసభ ఎంపి గరికపాటి మోహన్‌రావు అండదండలు ఆమెకు పుష్కలంగా ఉన్నాయి. వ చ్చే ఎన్నికలలో టిడిపి గట్టి పోటీ ఇచ్చే నియోజకవర్గంలో ములుగు కూడ ఉండే అవకాశాలు ఉన్నాయి. భూపాలపల్లిలో గండ్ర సత్యనారాయణ రావు తన పలుకుబడిని పెంచుకునేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. నిత్యం ఏదో ఒక కార్యక్రమంతో ఆయన దూసుకుపోతున్నారు.

భూపాలపల్లి నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి పెట్టిన స్పీకర్

గత సార్వత్రిక ఎన్నికలలో టిఆర్ఎస్ అభ్యర్థిగా పోటీ చేసి విజయం సాదించిన మధుసూదనాచారి తెలంగాణ అసెంబ్లీ మొట్టమొదటి స్పీకర్‌గా ఎన్నికయ్యారు. సిఎం కెసిఆర్‌కు అత్యంత సన్నిహితంగా ఉండే ఆయన నియోజకవర్గ అభివృద్ధిపై ప్రత్యేక దృష్టి సారించారు. సిఎం కెసిఆర్ కూడ ఇదివరకే ఒక సారి అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. అభివృద్ధి నిధుల కింద ఇప్పటికే నాలుగు వందల కోట్ల రూపాయలు నిధులు కెటాయించారు. ప్రతి గ్రామంలో కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులను చేపడుతున్నారు. స్పీకర్‌గా మధుసూదనాచారి వ్యవహరిస్తుండడంతో రాజకీయ వ్యవహారాలకు ఆయన దూరంగా ఉండాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి. తన తనయులు ముగ్గురు కూడ చురుకుగా వ్యవహరిస్తున్నారు. నూతన జిల్లాకు పార్టీ అధ్యక్షులుగా సిరికొండ ప్రశాంత్‌ను నియమించాలని ఆయన అధిష్ఠానానికి విన్నవిస్తున్నారని సమాచారం. రేగొండ మండలంలో ఉన్న చెంచుల అభివృద్ధికి ప్రత్యేక చర్యలు చేపడుతున్నారు. సింగరేణి కార్మికులకు వారసత్వ ఉద్యోగాలు ఇచ్చేందుకు సిఎం కెసిఆర్ అంగీకరించడం పార్టీకి కలిసివస్తుందని టిఆర్ఎస్ నేతలు అంచనా వేస్తున్నారు. అయితే ఆయన కుమారుల వ్యవహర శైలిపై పలు విమర్శలు వస్తుండడం మైనస్‌గా మారింది. మంత్రి చందులాల్ అనారోగ్యంతో బాధపడుతుండడంతో ఆయన కుమారుడు అజ్మీరా ప్రహ్లద్ రాజకీయ వ్యవహారాలలో చక్రం తిప్పుతున్నారు. ప్రస్తుతం ఆయన ములుగు మార్కెట్ కమిటీ ఛైర్మన్‌గా ఉన్నారు. సిఎం కెసిఆర్ ములుగు నియోజకవర్గ అభివృద్ధి కోసం వంద కోట్ల రూపాయల నిధులను కెటాయిస్తానని హామీ ఇవ్వడం ఆయనకు ఏ మేరకు లాభిస్తోందనన్న చర్చ జరుగుతుంది.

కాంగ్రెస్ పార్టీ రథ సారథులుగా దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, గండ్ర

ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీని భూపాలపల్లి జిల్లాలో నడిపించే వ్యవహారాలను మాజీ మంత్రి శ్రీధర్‌బాబు, గండ్ర వెంకటరమణారెడ్డిలు తమ భుజ స్కందాలపై వేసుకున్నారు. ఇప్పటికే మంథని నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ తన పట్టును కొనసాగిస్తోంది. మేడిగడ్డ ప్రాజెక్టు భూ నిర్వాసితులకు న్యాయం చేయాలని డిమాండ్‌తో కాంగ్రెస్ నిర్వహించిన ఆందోళన విజయవంతమైంది. క్యాడర్ చేజారిపోకుండా శ్రీధర్‌బాబు అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నారు. భూపాలపలి నియోజకవర్గంలోను కాంగ్రెస్‌కు బలమైన క్యాడర్ ఉన్నారు. ప్రభుత్వ చీఫ్ విప్‌గా పనిచేసిన కాలంలో గండ్ర చేసిన అభివృద్ధి పనులతో ఆయనకు ప్రజలలో సానుభూతి వ్యక్తమవుతుంది. అయితే ఓ వైపు స్పీకర్ మరోవైపు టిడిపి నేత గండ్ర సత్యనారాయణ రావుకు కూడ అంతే స్థాయిలో ప్రజాధరణ ఉండడంతో గండ్ర కాస్తా ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. ములుగు నియోజకవర్గ ఇంఛార్జీగా ఉన్న పోడెం వీరయ్య ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటుడం సమస్యగా మారింది. గడిచిన స్థానిక సంస్థల ఎన్నికలలో ఆ పార్టీకి చెప్పుకోదగ్గ స్థానాలలో గెలుపొందింది. అదే ఊపును సార్వత్రిక ఎన్నికలలో మాత్రం కొనసాగించలేక చేతులెత్తేసింది. వచ్చే ఎన్నికల నాటికి మాత్రం బలమైన శక్తిగా ఎదిగేందుకు ప్రయత్నాలు చేస్తుంది.

ఒకే కాన్పులో నలుగురు జననం

శ్వాస తీసుకోలేక ముగ్గురి మృతి



ఎర్రుపాలెం,మేజర్‌న్యూస్: నాలుగు సంవ త్సరాల తర్వాత పిల్లలు పుట్టారని ఆ దంప తులు ఎంతో సంతోషించారు. అయితే ఆ సంతోషం కొన్ని గంటలకు వరకు మాత్రమే నిలిచింది. ఒకే కాన్పులో నలుగురు శిషువులకు జన్మనిచ్చిన మాతృమూర్తి. ఖమ్మం జిల్లా ఎర్రుపాలెం మండలం మామునూరు గ్రామానికి చెందిన గంతాల రామకృష్ణ భార్య భవాని(22) మంగళవారం తొలి సాధారణ కాన్పులో నలుగురు బిడ్డలకు జన్మ నిచ్చింది. అయితే బలహీనంగా ఉన్న పసికందులు ముగ్గురు చనిపోగా ఒక బిడ్డే బతికింది.కృష్ణా జిల్లా తిరువూరు పట్టణంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో భవానీని చేర్పించారు. మద్యాహ్నం ఆమెకు ముగ్గురు ఆడ, ఒక మగ శిశువులు జన్మించారు. తొలుత పుట్టన వారందరూ క్షేమంగానే ఉన్నట్లు తెలిసి ఆనందించారు. అయితే కొద్దిసేపటికే శిశువులు సరిగ్గా శ్వాస తీసుకోవడం లేదని డాక్టర్ తెలిపారు. అక్కడి నుంచి విజయవాడలోని పిల్లల ఆసుపత్రికి రిఫర్ చేశారు.దీంతో వారు వెంటనే విజయవాడకు అంబులెన్స్‌లో తీసుకెళ్లారు. అక్కడి వైద్యులు పరీక్షించి శిశువుల ఆరోగ్య పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు. ఖర్చు భరించలేమని భావించిన ఆ నిరుపేద దంపతులు తిరిగి వరంగల్ ఎంజీఎంకు బయలుదేరారు. కంచికచర్ల సమీపంలో ముగ్గురు ఆడ శిశువులు మృతి చెందారు. ప్రాణాలతో ఉన్న మగ శిశువు మళ్లీ తిరువూరు ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చారు. వైద్యసేవలు అందిస్తున్నట్లు వైద్యాధికారులు పేర్కొంటున్నారు.

పట్టిసీమకు రెండేళ్లు

విజయవంతంగా ముందుకు సాగుతున్న ఎత్తిపోతల పథకం



విజయవాడ, సూర్య బ్యూరో : సరిగ్గా రెండేళ్ల క్రితం... పట్టిసీమ ప్రాజెక్టుకు జాతికి అంకితం చేశారు. ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడి చేతులు మీదగా పట్టిసీమ ప్రాజెక్టును ప్రారంభించారు. ఆ ప్రాజెక్టు ఇవుడు అనూహ్యా మైన ఫలితాలు సాధించింది. దాదావు వంద టి.ఎం.సి.ల నీళ్లు కష్ణమ్మకు చేరవేసింది. పట్టిసీమ వద్ద దాదావు 13వందల కోట్ల రూపాలయతో దీనిని నిర్మించారు. అక్కడ నుంచి పైవుల ద్వారా పోలవరం ప్రాజెక్టు కుడి కాలవకు నీటిని మళ్లించేందుకు ప్రణాళిక రూపొందించారు. సరిగ్గా ఇదే సమయంలో కుడి కాలువ పెండింగ్ పనులను ఆగమేఘాలపై పూర్తి చేశారు. పశ్చిమగోదావరి, కష్ణాజిల్లాల్లో ఉన్న ఇబ్బందులను తొలగించారు. దీంతో కుడి కాలువ పూర్తయింది. దేశంలోనే తొలిసారిగి రెండు జీవనదులను అనుసంధానం చేసిన ఘనత ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వానికి దక్కింది. అయితే మొదట్లో ఈ ప్రాజెక్టు సరైన ఫలితాలు సాధించలేదని చాలా మంది ఆరోపణలు చేశారు. అయితే వాటన్నింటికీ పట్టిసీమ సాధించిన ఫలితాలు సమాధానం చెబుతున్నాయి. ప్రాజెక్టు ప్రారంభించిన తొలిసీజన్ లో దాదావు 5 టి.ఎం.సి. నీరు కష్ణమ్మకు వచ్చి చేరింది. ఇక రెండో సంవత్సరం రికార్డ్ స్థాయిలో 55 టి.ఎం.సి. నీరు దాటి వచ్చింది. ప్రస్తుతం మూడో సంవత్సరంలో సీజన్ జరుగుతుంది. ఇంతవరకూ 34 టి.ఎం.సి. నీరు వచ్చిచేరింది. అంటే దాదావు వంద టి.ఎం.సి. వరకూ నీరు ప్రకాశం బ్యారేజీ కి వచ్చింది. ఈ ఏడాది మొత్తం 80 టి.ఎం.సి. వరకూ నీరు తీసుకుని వస్తామని అధికారులు ధీమా వ్యక్తం చేస్తున్నారు. క ష్టమ్మ కష్టాలకు ఇకపై చెక్ చెబుతామని అధికారులు చెబుతున్నారు. లక్షల ఎకరాల పంటకు పట్టిసీమ నీరు ఇస్తుంది. గ్రాఫిక్స్ మొదటి సంవత్సరం 4.80 టి.ఎం.సి., రెండో సంవత్సరం 55.60 టి.ఎం.సి., మూడో సంవత్సరం (ఇంతవరకూ) 34.టి.ఎం.సి. ఇదే రోజున వురుషోత్తం పట్టణం ఎత్తిపోతల పథకాన్ని ముఖ్యమంత్రి ప్రారంభించటం ఎంతో ఆనందంగా ఉందని జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, తెలుగుదేశం ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరిస్తుందని అన్నారు. పోలవరం ప్రాజెక్టు నిర్మాణం చేపట్టినవుడు ప్రతిపక్షాలు అర్ధం పర్ధం లేని ఆరోపణలు చేశాయని మంత్రి దేవినేని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వాటికి సమాధానం చెబుతూ పట్టిసీమ ద్వారా నీళ్లందించి మొదటి సమాధానం చెప్పామన్నారు మంత్రి దేవినేని. అదే విధంగా రెండేళ్లలో పోలవరం ప్రాజెక్టు పూర్తి చేసి తీరతామని మంత్రి అన్నారు. పట్టిసీమ ప్రాజెక్టుతో లక్షల ఎకరాలకు నీరందటమే కాకుండా రైతులకు మేలు జరుగుతుందని ఇవి ప్రతిపక్షాలకు కనిపించటం లేదని మంత్రి దేవినేని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇవుడు వురుషోత్తం పట్టణం కూడా రెఢీ అయిందన్నారు. రానున్న రోజుల్లో ఆంధ్రప్రదేశ్‌ను అన్నపూర్ణగా తీర్చిదిద్దటమే తమ అంతిమ లక్ష్యమని మంత్రి తెలిపారు. పట్టిసీమ ఫలితాలే ప్రభుత్వ పనితీరుకుఆధర్శమని మంత్రి దేవినేని వివరించారు.


పంద్రాగస్టు వేదికగా కాంగ్రెస్ వరెస్స్ టిఆర్ఎస్ వర్గపోరు

- పబ్లిక్ క్లబ్‌లో జెండా ఎగుర వేయుటకు వివాదం కాంగ్రెస్ నాయకుల అరెస్టు విడుదల
- అరెస్టులకు నిరసనగా మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి గాంధీ విగ్రహం ముందు దీక్ష
- దీక్షకు మద్దతుగా హజరైన కోదాడ ఎమ్మేల్యే ఉత్తమ్ పద్మవతి
- మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి ఆస్వస్థతతో హాస్పటల్ తరలింపు



సూర్యాపేటప్రతినిధి, మేజర్‌న్యూస్: గత కొంత కాలంగా పబ్లిక్ క్లబ్‌లో విషయంలో టిఆర్ఎస్ మరియు కాంగ్రెస్ పార్టీల మధ్య హోరాహోరిగా వివాదం జరుగుతున్న విషయం తెలిసిందే. పంద్రాగస్టు వేదిక గా బుధవారం పట్టణంలో వారి మధ్య నెలకొన్న వివాదం చిలికిచిలికి గాలి వానగా మారింది. పబ్లిక్ క్లబ్‌లో జెండ ఎగురు వేయుటకు వివాదం చేటుచేసుకుంది. కాంగ్రెస్‌పార్టీ సినియర్ నాయకులు కోప్పుల వేణారెడ్డి, 29వ వార్డు కౌన్సిలర్ షాహిన్‌బేగంఅంజద్ అలీలతో పాటు 13 మందిని అరెస్టు చేసి కోదాడ నియోజక వర్గంలోని మేళ్ళ చేర్వు పోలీస్ స్టేషన్ కు త రలించారు.ముందుగా పట్టణంలోని కొత్త బస్టాండ్ ముందు ధర్నా నిర్వహించారు. కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి తమ నాయకులు, కార్యకర్తలతో కలసి 71వ స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా జాతీయ నాయకుల చిత్రపటాలకు పూల మాలు వేసి జెండాను ఎగురవేసి వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం నాయకులు అరెస్టులకు నిరసనగా పార్టీచెందిన కార్యకర్తలు, నాయకులు పెద్ద ఎత్తున గాంధీ విగ్రహం వద్ద కు చేరుకొని గాంధీ విగ్రహనికి పూలమాలు వేసి పెద్ద ఎత్తు న టిఆర్ఎస్ నాయకులు, పోలీసుల అవలంభిస్తున్న తీరుపై నినదాలు చేశారు. ఈసందర్బంగా మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్‌రెడ్డి మాట్లాడుతూ సూర్యాపేటలో టిఆర్ఎస్ నాయకులు, మంత్రి అనుసరిస్తున్న తీరుపై నిప్పులు చెరిగారు. వారి పద్దతిని మార్చుకోవాలని ప్రజలకు నిజాయయితీతో కూడిన పాలన అందించాలని పేర్కొన్నారు. క్లబ్ విషయం కోర్టు ఉన్నందున్నా ఇప్పటి వరకు ప్రస్తుతం ఉన్న వారికే క్లబ్ పై సర్వహక్కులు ఉంటాయని అన్నారు. గాంధీ విగ్రహం ముందు బైఠాయించారు. ఒక్కసారిగా పట్టణం మొత్తం వేడి క్కింది. అక్కడికి పోలీసు చేరుకొని దీక్షలో ఉన్న వారికి గంటపై సమయం ఇచ్చా రు. అనంతరం అందరిని పోలీసు వ్యాన్‌లో స్టేషన్ తరలించారు. గాంధీ విగ్ర హం ముందు ఏర్పాటుచేసిన దీక్షలో పలువురు నాయకులు మాట్లాడారు. ఈదీక్షకు కోదాడ ఎమ్మేల్యే దీక్షకు మద్దతు తెలిపారు. దీక్షలో పాల్గొన్న రాంరెడ్డి దామోదర్ రెడ్డి కి షుగర్, బీపి పల్స్ తగ్గడంతో పట్టణలోని ఏరియా హాస్పటల్‌కు తరిలించారు. అక్కడి నుండి వైద్యం కోసం ఓ ప్రైవేట్ హాస్పటల్ తరలించి మెరు గైన వైద్యం కోసం హైద్రాబాద్‌కు తరిలించారు. అనంతరం కాంగ్రెస్ నాయకులు విద్యుత్, ఎస్సీ అభివృద్ధి శాఖ మంత్రి జి. జగదీష్‌రెడ్డి దిష్టి బోమ్మను దహనం చేశారు. దీక్షలో మాజీ ఎమ్మేల్యే దోసపాటి వెంకయ్య, పట్టణ అధ్యక్షులు అయూబ్‌ఖాన్, చెవిటి వెంకన్న, తండు శ్రీనివాస్‌యాదవ్, బైరు వెంకన్నగౌడ్, 29వ వార్డు కౌన్సిలర్ షాహిన్‌బేగంఅంజద్‌అలీ, కుమ్మరికుంట్ల వేణు, చోక్కయ్యగౌడ్, శైలెందర్, బాలుగౌడ్, జహీర్,డా,,వడ్డెపల్లిరవి,అలేటిమాణిక్యంలు పాల్గొన్నారు.

అణచివేతను కొనసాగిస్తున్న పాలకులు



హైదరాబాద్, మేజర్‌న్యూస్ః 70 ఏళ్ళ స్వాతంత్ర చరిత్రలో గతంలో ఎన్నడు లేని విధంగా పాలకులు అణచివేత కొనసాగిస్తున్నారని టీ-పీసీసీ ఉపాధ్యక్షుడు మల్లు రవి అన్నారు. మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా ఆయన గాంధీభవన్‌లో టీ-పీసీసీ అధికార ప్రతినిధులు సునితారావు, ఇందిరా శోభన్‌లతో కలిసి విలేకర్లతో మాట్లాడుతూ కాంగ్రెస్ పాలకులు ప్రజల కోసం ఎన్నో చట్టాలు తెచ్చి స్వేచ్ఛ, సమానత్వాన్ని అందించే ప్రయత్నం చేస్తే నేటి పాలకులు వాటిని తొక్కి పెడుతూ ప్రజలకు హక్కులను కాలరాస్తున్నారని విమర్శించారు. ప్రజలకు సామాజిక, ఆర్థిక, రాజకీయ న్యాయం అందించేందుకు కాంగ్రెస్ చేసిన ప్రయత్నాలను నేటి పాలకులు విఫలం చేస్తున్నారని ఆయన ఆరోపించారు. స్వాతంత్ర ఫలాలు అందకుండా అడ్డుకుంటున్నారని ఆరోపించారు. అణచివేతకు పాల్పడుతన్న పాలకులపై ప్రజలు తిరగబడే రోజులు రానున్నాయని మల్లురవి అన్నారు.

అమర వీరుల పోరాట ఫలితమే మన స్వాతంత్ర్యం

తాడేపల్లిగూడెం మేజర్ న్యూస్ : క్విట్ ఇండియా ఉద్యమ స్పూర్తితో చైనా దేశపు వస్తువులను బహిష్కరించి స్వదేశి వస్తువులను వినియోగించాలని రాష్ట్ర దేవాదాయశాఖ మంత్రి పైడికొండల మాణిక్యాలరావు పిలుపునిచ్చారు. దేశ సరిహద్దులో చైనా దుందుడుకు చర్యలను భారత ప్రధాని నరేంద్ర మోడి ప్రభుత్వం ప్రపంచ దేశాల దృష్టికి తీసుకువెళ్ళి దౌత్యపరంగా చైనాను దోషిగా నిలిపిందన్నారు. 71వ స్వాతంత్ర్య దినోత్సవ సంద్బంగా తాడేపల్లిగూడెంలో జరిగిన కార్యక్రమాలలో మంత్రి పాల్గొని జాతీయ జెండాను అవిష్కరించారు. ఈ సందర్భంగా స్ధానిక మున్సిపల్ కార్యలయంలో జరిగిన జాతీయ జెండా అవిష్కరణ కార్య5కమంలో పాల్గొన్న మంత్రి మాణిక్యాలరావు మాట్లాడుతూ దేశ బ్రదతను ఆందోళలోకి నెడుతున్న చైనాను ఆర్ధికంగా దెబ్బతీసి తగిన బుద్ధి చేప్పాలని అన్నారు. చైనాలో తయారుచేసిన వస్తువులను కొనకుండ ప్రజలక అవగాహన కలిగించి వాటిని నడిరోడ్డు తగలబెట్టాలని పిలువు నిచ్చారు. మునిపల్ చైర్మన్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ అవినీతికి తావులేకుండా పాలన జరిగెందుకు చర్యలు తీసుకోవాలని అన్నారు. స్వాతంత్ర్యం వచ్చిన నాటి నుండి కూడ దేశంలో అవినీతి విలయతాండవం చేస్తుండటం శోచనీయం అన్నారు. చైనా దుందుడుకు చర్యలను ప్రతిఓక్కరు ఖండించాలని మున్సిపల్ వైస్ చైర్మన్ కిల్లాడి ప్రసాద్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజి వైస్ చైర్మన్ గొంద్రేల శ్రీధర్, బిజేపి ఫ్లోర్ లీడర్ యెగ్గిన నాగబాబు, కౌన్సిలర్లు, మున్సిపల్ కమీషనర్ నిమ్మగడ్డ బాలాజి, తెలుగుదేశం నాయకులు, బిజేపి నాయకులు, మున్సిపల్ అధికారులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.




అభివృద్ధిని చూసి ఓటు వెయ్యండి

- గత ప్రభుత్వాలు నంద్యాల అభివృద్ధిని మరిచాయి
- ఆర్యవైశ్యలంతా తెలుగు దేశం వైపే
- భూమా బ్రహ్మానందరెడ్డి గెలుపు ఖాయం
- ఉన్మాదిగా మారిన ప్రతిపక్ష నేత జగన్మోహన్‌రెడ్డి
- వాసవీ కల్యాణ మండపంలో జాతీయ జెండాను ఆవిష్కరించిన మంత్రి శిద్ధా
- మంత్రి సమక్షంలో 4 వార్డు కోటా వీధిలోని 25 కుటుంభాలు వైకాపా నుంచి టీడీపీలోకి చేరిక
- కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించిన మంత్రి శిద్ధా



నంద్యాల, మేజర్‌న్యూస్ : గతంలో 12 సంవత్సరాలు పరిపాలించిన కాంగ్రెస్ నాయకుల చేతకాని తనం వల్లే అభివృద్ధిలో నంధ్యాల వెనుకబడిపోయిందని, ఇక నంద్యాలలో అభివృద్ధి శరవేగంగా పరుగులు పట్టనుందని, నంద్యాలకు మహర్ధశ పట్టిందని రాష్ట్ర పర్యావరణ, శాస్త్ర మరియు సాంకేతిక శాఖామంత్రి శిద్ధా రాఘవరావు అన్నారు.
అమ్మవారిశాలలో 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా జాతీయ జెండాను ఎగురవేసిన అనంతరం వాసవీ కల్యాణ మండలపంలో ఆర్యవైశ్య సంఘాలు ఏర్పాటు చేసిన సమావేశంలో మంత్రి పాల్గొని ప్రసంగించారు. దేశంలో సంస్కరణలకు అధ్యులు కేంద్రంలో మోడీ, రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడున్నారన్నారు. రోజుకు 18 గంటలు పని చేసే ముఖ్యమంత్రి మనకు ఉండటం ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రజలు అదృష్టమన్నారు. దురదృష్టవశాత్తూ భూమా నాగిరెడ్డిని విధి మనకు దూరం చేసిందని ఆ మహా నాయకుడు కలలు కన్న విధంగా నంధ్యాలను అభివృద్ధి చేసి చూపిస్తామన్నారు. కేవలం తాను తెలుగుదేశం పార్టీ కార్యకర్తగానే ఎన్నికల ప్రచారానికి వచ్చానే తప్ప మంత్రిగా రాలేదని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లో జరుగుతున్న అభివృద్ధి దేశంలో ఇతర రాష్ట్రాలకు మార్గదర్శకంగా ఉందని అన్నారు. ఒక్క నంద్యాలలోనే కాదు ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి ఒక నిరంతరం ప్రక్రియగా సాగుతుందన్నారు. నంద్యాలలోనే కాకుండా రాష్ట్రంలో ఆర్యవైశ్యులంతా తెలుగు దేశంతోనే ఉన్నారన్నారు. ఆర్యవైశ్యులంటే ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడికి అమితమైన ప్రేమ అని, ఆర్యవైశ్యుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తుందన్నారు. నంద్యాలలో తెలుగు దేశం పార్టీ అభ్యర్ధి గెలుపు నల్లేరు మీద నడక అని, 30 వేల ఓట్ల భారీ మెజార్టీతో భూమా బ్రహ్మానందరెడ్డి గెలవనున్నారన్నారు. తాను 3 రోజుల నుంచి నంద్యాలలో విస్తృతంగా పర్యటిస్తున్నాని ప్రజలు మద్దతు తెలుగు దేశం పార్టీకే ఉందని మంత్రి స్పష్టం చేశారు. ప్రజల అభీష్టం మేరకే నంద్యాలలో రోడ్డు విస్తరణ పనులు చేపట్టడం జరిగిందన్నారు. రాబోయే 20 సంవత్సరాల్లో రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో టీడీపీ అధికారంలోనే ఉంటుందన్నారు. జగన్ సంయమనం కోల్పోయి తన ఇష్టం వచ్చినట్లు మాట్లాడుతున్నారన్నారు. రాష్ట్ర చరిత్రలోనే కాదు, దేశ చరిత్రలోనే ఇటువంటి ప్రతిపక్ష నాయకుడి చూడలేదన్నారు. 4వ వార్డు కోట వీధిలో వైకాపాకు చెందిన 25 కుటుంబాలు వారు మంత్రి శిద్ధా రాఘవరావు సమక్షంలో టీడీపీలో చేరారు.
ఈ కార్యక్రమంలో మంత్రి శిద్ధా రాఘవరావుతో పాటు అంబికా కృష్ణ, సోమిశెట్టి వెంకటేశ్వర్లు, పోతుల సురేష్, చంద్రశేఖర్, గంగిశెట్టి విజయ్ కుమార్, వెంకటేశ్వర్లు తదితరులు ఆర్యవైశ్య నాయకులు పాల్గొన్నారు.

పోలవరం కోసం దేశమంతా ఎదురుచూస్తోంది



అమరావతి, మేజర్‌న్యూస్:దేశ 71వ స్వాతంత్ర్య వేడుకలు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఘనంగా నిర్వహించారు. తిరుపతిలో నిర్వహించిన వేడుకల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు పాల్గొని జెండావిష్కరణ చేశారు. మరోవైపు జిల్లా కేంద్రాల్లో నిర్వహించిన వేడుకల్లో ఆయా జిల్లాల ఇన్‌ఛార్జి మంత్రులు పాల్గొన్నారు. పోలవరం ప్రాజెక్ట్ కోసం తెలుగు ప్రజలతో పాటు దేశం మొత్తం ఎదురుచూస్తోందని జలవనరుల శాఖ మంత్రి దేవినేని ఉమామహేశ్వరరావు అన్నారు. పశ్చిమగోదావరి జిల్లాలోని పోలవరం ప్రాజెక్ట్ నిర్మాణ ప్రాంతంలో నిర్వహించిన స్వాతంత్ర్య వేడుకల్లో ఆయన పాల్గొని జెండా ఎగురవేశారు. 2019 నాటికి పోలవరం ప్రాజెక్టును పూర్తిచేసి ముఖ్యమంత్రి కలను నెరవేరుస్తామన్నారు.
శ్రీకాకుళంలో: శ్రీకాకుళంలోని కోడి రామ్మూర్తి క్రీడా మైదానంలో జరిగిన వేడుకల్లో జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పితాని సత్యనారాయణ పాల్గొన్నారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను ఆవిష్కరించి పోలీసుల గౌరవ వందనం స్వీకరించారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్యే గుండా లక్ష్మీదేవి, ఎంపీ రామ్మోహన్‌నాయుడు, జడ్పీ ఛైర్మన్ చౌదరి ధనలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.
కడపలో: భారతదేశ ప్రజలందరూ కులమతాలకు అతీతంగా ఐక్యమత్యంగా ఉండాలని మంత్రులు సోమిరెడ్డి చంద్రమోహన్‌రెడ్డి, ఆదినారాయణరెడ్డి పిలుపునిచ్చారు. కడప టీడీపీ కార్యాలయంలో జరిగిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రులు పాల్గొని జెండా ఎగురవేశారు. మహాత్మాగాంధీ చేసిన అహింసాయుత పోరాటం వల్లనే మనకు స్వాతంత్ర్యం వచ్చిందన్నారు.
గుంటూరులో: ఎందరో మహానుభావుల త్యాగ ఫలితంగానే స్వాతంత్ర్య దినోత్సవంజరుపుకొంటున్నామని మంత్రి నక్కా ఆనందబాబు అన్నారు. గుంటూరు అరండల్‌పేట లోని టీడీపీ కార్యాలయంలో ఆయన జాతీయజెండాను ఆవిష్కరించారు. స్వాతంత్ర్య ఉద్యమంలో అసువులు బాసిన అమరవీరులను స్మరించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు.

రాబోయే మూడు నెలల్లో రూ.13వేల కోట్లతో 28 సాగునీటి ప్రాజెక్టులు

పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకం ప్రారంభ సభలో సిఎం



కాకినాడ, సూర్య ప్రతినిధి : రాబోయే మూడు నెలల్లో రూ.13వేల కోట్లతో 28 సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తెలిపారు. రాష్ట్రంలో నిర్మిస్తున్న సాగునీటి ప్రాజెక్టులు ద్వారా ప్రతి ఎకరాకు సాగునీరు అందిస్తామని రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అన్నారు. మంగళవారం జగ్గంపేటలో జగ్గంపేట శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఎం మాట్లాడుతూ ఇప్పటికే ఈ ప్రాజెక్టుల మీద 44 వేల కోట్లు ఖరు చేయడం జరిగిందని ముఖ్యమంత్రి అన్నారు. స్వాతంత్ర్యం వచ్చి 70 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా, మెట్ట ప్రాంత రైతులు 40 సంవత్సరాల నుంచి చిరకాల వాంఛ అయిన పురుషోత్తపట్నం ఎత్తిపోతల పథకాన్ని ప్రారంభించడం తనకు ఎంతో సంతోషంగా వుందని ముఖ్యమంత్రి అన్నారు. ఏలేరు కాలువకు నీరు ఇవ్వడం ద్వారా అదనపు ఆయకట్టుకు నీరు అందించాలన్నది మెట్ట రైతుల ఆకాంక్షని అన్నారు. జిల్లాలో 31 లక్షల 2 వేల 852 ఎకరాలు నిమిత్తం వుండగా వ్యవసాయ యోగ్యమైన భూమి 13 లక్షల 67వేల 362 ఎకరాలు వుందని ముఖ్యమంత్రి అన్నారు. పట్టిసీమ ప్రాజెక్టుల వల్ల 11 జిల్లాలకు ప్రయోజనం చేకూరుతుందని, దీని ద్వారా 33 టిఎంసిల నీరు కృష్ణా డెల్టాకు తీసుకెళ్లడం జరుగుతుందన్నారు. ఈ రెండు ప్రాజెక్టుల వల్ల శ్రీకాకుళం, విజయనగరం, మిగిలిన అన్ని జిల్లాలకు ప్రయోజనం చేకూరుతుందని ముఖ్యమంత్రి తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపముఖ్య మంత్రి నిమ్మకాయల చినరాజప్ప, జిల్లా ఇన్‌చార్జ్ మంత్రి కిమిడి కళా వెంకట్రావు, జలవనరుల శాఖామంత్రి దేవినేని ఉమా మహేశ్వరరావు, శాసన మండలి డిప్యూటీ చైర్మన్ రెడ్డి సుబ్రహ్మణ్యం, ఎంపి తోట నరసింహం, జడ్పీ చైర్మన్ జ్యోతుల నవీన్‌కుమార్, రాజమండ్రి మేయర్ పంతం రజనీ శేషసాయి, ఎమ్మెల్సీలు లోఈ్మ శివకుమారి, చిక్కాల రామచంద్రరావు, ఎమ్మెల్యేలు ఆకుల సత్యనారాయణ, జ్యోతుల నెహ్రూ, గోరంట్ల బుచ్చియ్యచౌదరి, అయితాబత్తుల ఆనందరావు, దాట్ల బుచ్చిరాజు, పులపర్తి నారాయణమూర్తి, వేగుళ్ళ జోగేశ్వర రావు, ఎస్‌విఎస్ఎన్.వర్మ, వరుపుల సుబ్బారావు, జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా, జాయింట్ కలెక్టర్ ఎ.మల్లిఖార్జున, జెసి 2 జె.రాధాకృష్ణమూర్తి, ఇరిగేషన్ మున్సిపల్ సెక్రటరీ శశిభూషణ్, ఇఎన్‌సి వెంకటేశ్వరరావు, వ్యవసాయ శాఖ జెడి ప్రసాద్, ఇతర జిల్లా అధికారులు పాల్గొన్నారు.

ధర్నాచౌక్ ఎత్తివేత నిరసిస్తూ ఢిల్లీలో ధర్నా



హైదరాబాద్, మేజర్‌న్యూస్: ధర్నాచౌక్ పరిరక్షణ ఉద్యమం దిల్లీకి చేరనుంది. ఇందిరాపార్కు వద్ద ధర్నాచౌక్‌ను రాష్ట్ర ప్రభుత్వం ఎత్తివేయడాన్ని నిరసిస్తూ దిల్లీ జంతర్‌మంతర్ వద్ద ధర్నా చేపట్టేందుకు విపక్షాలు, ప్రజా సంఘాలు సిద్ధమయ్యాయి. ధర్నా పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ఈ నెల 21న దిల్లీలోని జంతర్‌మంతర్ వద్ద నిరసన కార్యక్రమం చేపట్టనున్నట్టు టీ-జాక్ ఛైర్మన్ కోదండరామ్ తెలిపారు. నిరుద్యోగుల సమస్యపై టీ-జాక్‌పై చాలా ఒత్తిడి ఉందని కోదండరామ్ అన్నారు. నిత్యం అనేకమంది యువతీ, యువకులు ఫోన్‌చేస్తున్నారని తెలిపారు. దసరా తర్వాత నిరుద్యోగుల సమస్యపై హైదరాబాద్‌లో బహిరంగ సభ ఏర్పాటుచేస్తామన్నారు. టీ-జాక్‌ను బలోపేతం చేసే అంశంపై గట్టిగా కృషి చేయాలని తీర్మానించినట్టు తెలిపారు. జిల్లాల యాత్రలో భాగంగా పెట్టిన కేసుల్ని ఎత్తివేయాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజాస్వామ్య హక్కులను అణిచివేస్తోందని విమర్శించారు. ప్రభుత్వ అణచివేత చర్యలను ప్రజల్లోకి తీసుకెళ్తామని అన్నారు. లోక్‌సభ మాజీ స్పీకర్ మీరాకుమార్ పర్యటన సందర్భంగా కూడా అనేక ఆంక్షలు విధించారని ఆయన విమర్శించారు. రాష్ట్రంలో సమావేశాలు, నిరసనలు తెలిపే స్వేచ్ఛలేదన్నారు.

రాష్ట్రంలో సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట

కాకినాడ, సూర్య ప్రతినిధి : సంక్షేమ కార్యక్రమాలకు ప్రాధాన్యత ఇవ్వడం ద్వారా రాష్ట్రంలో పేద, బడుగు, బలహీన వర్గాల ప్రభుత్వం విశేష కృషి చేస్తుంని విద్యుత్ శాఖ మంత్రి, జిల్లా ఇన్‌చార్జి మంత్రి కిమిడి కళావెంకట్రావు తెలిపారు. మంగళవారం స్థానిక ఎపిఎస్‌పి 3వ బెటాలియన్ మైదానంలో ఏర్పాటుచేసిన స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలకు మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించి జెండా వందనం చేసారు. ఎఆర్ ప్లటూన్, ఎన్‌సిసి తదితర దళాల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం రిజర్వ్ దళాలు ప్రదర్శించిన సాంప్రదాయ కవాతును ఆయన తిలకించారు. ఈ సందర్భంగా 71 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. గత రబీ సీజన్‌లో లక్షా 62వేల 977 హెక్టార్లలో వరిసాగు చేసి 40 బస్తాల గరిష్ఠ దిగుబడితో 99 లక్షల 86వేల మెట్రిక్ టన్నుల ఉత్పాదనతో తూర్పు గోదావరి రాష్ట్రంలోనే మొదటిస్థానంలో నిలిచిందని ఆయన తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన వ్యవసాయ అనుబంధ సంఘాలు, మహిళా అభ్యుదయం, గ్రామీణ ఉపాధి, పౌర సరఫరాలు, వైద్య ఆరోగ్య సేవలు, విద్య, సంక్షేమం, మౌలిక వసతుల ప్రగతిని వివరించారు. వివిధ శాఖలచే అమలుచేస్తున్న అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలనుద్దేశించి ప్రసంగించారు. ఈ సందర్భంగా వివిధ రంగాలలో నిష్ణాతులైన, విశిష్ట సేవలందించిన వారికి ప్రశంసాపత్రాలు అందచేసి, 90 సంవత్సరాల స్వాతంత్ర్య సమరయోధులను సన్మానించామని ఆయనన్నారు. దేశ అభివృద్ధి, రాష్ట్ర అభివృద్ధి, పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం పాటుపడడం జరుగుతుందన్నారు. విడిపోయిన రాష్ట్రాన్ని అభివృద్ధి, సంక్షేమంలో ముందుకు తీసుకువెళ్లడానికి ప్రజలు సహకరిస్తున్నారన్నారు. రాబోయే రోజుల్లో కూడా ప్రజలు, అధికారులు, ప్రజా ప్రతినిధులంతా సహకరించి రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడిపించడానికి సహకరించాలని ఆయన కోరారు. ఈ సందర్భంగా విద్యాశాఖ ఏర్పాటుచేసిన సాంస్కృతిక కార్యక్రమాల్లో విద్యార్థులు ప్రదర్శించిన నృత్య రూపకాలు ఆహూతులను ఎంతగానో అలరించాయి. వీరిలో ప్రగతి ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్థులచే ప్రదర్శించిన ఆదిత్య ఇంగ్లీషు మీడియం, శ్రీనగర్ విద్యార్థులచే ప్రదర్శించిన స్వాగతం, స్వాగతం పాటకు, సెయింటాన్స్‌గరల్స్ హైస్కూలు విద్యార్థులు ప్రదర్శించిన నృత్య రూపకం, ఆదిత్య ఇంగ్లీషు మీడియం, శ్రీనగర్ విద్యార్థులచే ప్రదర్శింపబడిన నృత్య రూపకంనకు మంత్రి మెమెంటోలు అందచేసారు. శకటాల ప్రదర్శనలో దేవాదాయశాఖ అన్నవరం, వ్యవసాయశాఖ, పౌరసరఫరాల శాఖ, విద్యాశాఖ సర్వశిక్షా అభియాన్, అటవీశాఖ, సాంఘిక సంక్షేమం-ఎస్‌సి కార్పొరేషన్, సమీకృత గిరిజనాభివృద్ధి, పర్యాటక, మత్స్య, వైద్య ఆరోగ్యశాఖ, జిల్లా నీటి యాజమాన్య సంస్థ, డిఆర్‌డిఎ-వెలుగుశాఖలు నిర్వహించే కార్యక్రమాల అంశాలతో శకటాల ద్వారా ప్రదర్శనలు నిర్వహించారు. పౌరసరఫరాల శకటానికి ప్రథమస్థానం, వ్యవసాయశాఖకు ద్వితీయ స్థానం, అటవీ శాఖకు తృతీయ బహుమతి మంత్రి, జెసి అందచేసారు. స్వాతంత్ర్య సమరయోధులు చోడేపల్లి హనుమంతరావును మంత్రి, కలెక్టర్, ఎస్‌పి సన్మానించారు. ఈ సందర్భంగా వివిధ శాఖలచే ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను ఆయన సందర్శించారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, గ్రామీణ ఉపాధిహామీ పథకం, డ్వామా, విద్యాశాఖ-సర్వశిక్షా అభియాన్, ప్రత్యేక ప్రతిభావంతుల శాఖ, మత్స్యశాఖ, మహిళా, శిశు సంక్షేమ శాఖ, పశు సంవర్ధక శాఖ, సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ, వ్యవసాయ, ఉద్యానవన శాఖ, మెట్రో ఇరిగేషన్, సాంఘిక సంక్షేమం, జిల్లా పరిశ్రమల కేంద్రం, ఎస్సీ, బిసి కార్పొరేషన్‌లచే ఏర్పాటుచేసిన స్టాల్స్‌ను మంత్రి, జెసి, డిఆర్‌ఓలు సందర్శించి, తిలకించారు. డిఆర్‌డిఎ ద్వారా 4,828 మహిళా సంఘాలకు రూ.125 కోట్లు బ్యాంక్ లింకేజీ, స్త్రీ నిధి ద్వారా 2017 మంది సంఘ సభ్యులకు రూ.25 కోట్ల, 22 లక్షల మొత్తాన్ని రుణాలుగా మంత్రి అందించారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా బ్యాంక్ లింకేజీ, సబ్సిడీ కలిపి 25 యూనిట్లకు రూ.42 కోట్ల, 67 లక్షలు, ఎన్ఎస్ఎఫ్‌డిసి 6 యూనిట్లుకు రూ.14 కోట్లు లబ్ధిదారులకు మంత్రి అందించారు. బిసి కార్పొరేషన్ ద్వారా నలుగురు లబ్ధిదారులకు ఎనిమిది లక్షలు, కాపు కార్పొరేషన్ ద్వారా రూ.13 లక్షలు రుణాలు అందచేసారు. విభిన్న ప్రతిభావంతుల సంక్షేమ శాఖ ద్వారా 10 ట్రైసైకిళ్ళు, వీల్ చైర్స్ 6, కృత్రిమ అవయవాలు ఏడుగురికి అందచేసారు. జిల్లా పరిశ్రమల కేంద్రం ద్వారా కోటి రూపాయలు విలువచేసే ఒక్కొక్కటి రూ.10 లక్షలు విలువగల పది స్కార్పియో, టాటా జెస్ట్ తదితర వాహనాలు9 మంది ఎస్సీలకు, ఒక ఎస్‌టి లబ్ధిదారునికి అందచేసారు. సాంఘిక సంక్షేమశాఖచే కులాంతర వివరాలు చేసుకున్న 84 జంటలకు ఒక్కొక్కరికి రూ.50 వేలు చొప్పున 42 లక్షల రూపాయలు మంత్రి అంద చేసారు. మార్చ్ ఫెస్టోలో ఎఆర్ ప్లటూన్ మొదటిస్థానం, ఎన్‌సిసి బాలికల విభాగానికి రెండవ, ఎన్‌సిసి బాలుర విభాగానికి మూడవ స్థానం లభించిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ కార్తికేయ మిశ్రా, ఎస్‌పి విశాల గున్ని, ఎంఎల్‌సి పిల్లి సుభాష్ చంద్రబోస్, కాకినాడ రూరల్ ఎంఎల్ఎ పిల్లి అనంతలక్ష్మి, జెసి ఎ.మల్లిఖార్జున, డిఆర్వో ఎం.జితేంద్ర, ఆర్డీఓ ఎల్.రఘుబాబు, స్టేట్ ఫుడ్ కమిషన్ మెంబర్ ఎన్.శ్రీనివాస్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజలు, విద్యార్ధినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో ఇన్‌చార్జ్ మంత్రి 'కిమిడి'



తిరుమలలో ఘనంగా గోకులాష్టమి వేడుకలు



తిరుమల, సూర్య ప్రత్యేకప్రతినిధి : కలియుగ ప్రత్యక్షదైవమైన శ్రీ వేంకటేశ్వరస్వామి కొలువై ఉన్న తిరుమల ద్యివక్షేత్రంలో మంగళవారం గోకులాష్టమి వేడుకలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఇందులో భాగంగా మధ్యా హ్నం 11 గంటలకు తిరుమలలోని గోగర్భం ఉద్యానవనాలలో జన్మాష్టమి, ఉట్లోత్సవ వేడుకలను కన్నుల పండువగా నిర్వహించారు. వుణ్య హ వచనం అనంతరం ఉద్యానవనాల్లో వెలసివున్న కాళీయమర్ధనునికి శాస్త్రోక్తంగా పూజలు నిర్వహించారు. అనంతరం గోక్షీరం, పెరుగు, తేనె, పరిమళం, చందనం ఇత్యాది ద్రవ్యాలతో అభిషేకాదులు నిర్వహించారు. ఆపై గోవర్ధనునికి తలపాగా, ఉత్తరీయం, దోవతీలను ధరింపజేసి పూలమాలలతో శోభాయమానంగా అలంకరించారు. అనంతరం జరిగిన ఉట్లోత్సవం కార్యక్రమంలో యువకులు ఉత్సాహంతో పాల్గొని ఉట్లను పగులగొట్టారు. ఈ వేడుకలను తిలకించడానికి భక్తులు విశేష సంఖ్యలో పాల్గొన్నారు. అనంతరం ప్రసాద వితరణ నిర్వహించారు. ఈ వేడుకల్లో ఉద్యానవనశాఖ ఉపసంచాలకులు శ్రీనివాస్, ఉద్యానవనశాఖ సిబ్బంది, అధికారులు పాల్గొన్నారు.

కైజాలా యాప్ క్విజ్ పోటీల్లో విజేతలకు ధ్రువపత్రాలు అందజేత

విజయవాడ, సూర్య బ్యూరో : కైజాలా యాప్ క్విజ్ పోటీల్లో పాల్గొని విజేతలుగా నిలిచిన ముగ్గురు విజేతలకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు ధ్రువపత్రాలను అందించారని ఆర్టిజి సీఈఓ బాబు.ఏ తెలిపారు. మంగళవారం 71వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా తిరుపతిలో ఘనంగా నిర్వహించిన కార్యక్రమంలో ప్రభుత్వం పనితీరుకు సంబంధించి అడిగిన మూడు ప్రశ్నలకు ప్రజల నుంచి విశేష స్పందన లభించిందని బాబు తెలిపారు. కైజాలా క్విజ్ పోటీలో 13 వ ఉదయం 10 గంటల నుంచి 10 గంటల పాటు మొత్తం 3454 మంది పాల్గొన్నారన్నారు. వీరిలో 2677 మంది సరైన సమాధానాలు చెప్పడం జరిగిందన్నారు. సరైన సమాధానం ఇచ్చిన 2677 నుంచి ముగ్గురిని లక్కీ డిప్ ద్వారా ఎంపిక చేసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా ధ్రువపత్రాలు అందచేశామన్నారు.
విజేతలు తిరుపతి కి చెందిన వి.మదన్ మోహన్, విశాఖపట్నంకు చెందిన బి.నాగబాబు, గుంటూరుకు చెందిన జె. ప్రగతిలు లక్కీడ్రా ద్వారా ఎంపిక అయ్యారు. క్విజ్ పోటీలలో భాగంగా ప్రజలకు అందిస్తున్న శిక్షణా కార్యక్రమాలు, సమాచార వ్యవస్థలో ఎస్సెమ్మెస్ ప్రక్రియ, ఎస్సెమ్మెస్ ద్వారా ఎపిసిఎంతో అనుసంధానం పై అడిగిన ప్రశ్నలకు ప్రజలు నుంచి మంచి స్పందన లభించింది అని బాబు.ఏ తెలియజేశారు. స్మార్ట్, ఆండ్రాయిడ్ ఫోన్లు ఉన్న ప్రతి ఒక్కరూ కైజాలా యాప్‌ను వారి ఫోన్స్ నందు డౌన్లోడ్ చేసుకుని, మరింత మెరుగైన సూచనలు, సలహాలు అందించేందుకు ప్రజలు ముందుకు రావాలన్నది ముఖ్యమంత్రి ఆకాంక్ష అని ఆయన తెలిపారు.

భారీ సంఖ్యలో ఆవుదూడలు పట్టివేత



కాకినాడ, సూర్య ప్రతినిధి : తుని నుండి రమణక్కపేట అడ్డదారి నుండి నాగులాపల్లి గ్రామం మీదుగా రెండు పెద్ద వ్యానుల్లో చాలా రోజుల నుండి పశువులను తరలించడం గ్రామవాసులు చూడడంతో సోమవారం రాత్రి 12 గంటల సమయంలో రెండు వ్యాన్లపై పశువులు తరలిస్తుండగా నాగులాపల్లి గ్రామవాసులు చూసి వెంటనే యు.కొత్తపల్లి పోలీసులకు సమాచారం అందించడంతో వ్యాన్లు, పశువులను పోలీసులు స్వాధీనం చేసుకుని వ్యాన్ డ్రైవర్లపై కేసు నమోదుచేసి పశువుల సంబంధించిన వారికి పంపించడం జరిగిందని కొత్తపల్లి ఎస్ఐ కెవిఎస్ సత్యనారాయణ తెలిపారు.

విజయవాడలో సేంద్రీయ, నర్సరీ ఎక్స్‌పో ప్రారంభం

విజయవాడ, సూర్య బ్యూరో : ఉద్యానరంగానికి కూడా వ్యవసాయరంగానికి ధీటుగా ప్రాముఖ్యం ఇవ్వాల్సిన అవసరం ఉందని, అపడే రైతులకు ఆదాయం పెరగడంతో పాటు నాణ్యమైన ఉత్పత్తులు ప్రజలకు అందుబాటుల్లోకి వసాయని రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాల శాఖల మంత్రి యనమల రామకృష్ణుడు చెప్పారు. మంగళవారం సిదార్ధ కాలేజ్ ఆఫ్ హెటల్ మేనేజ్‌మెంట్ అవరణలో ఉద్యానశాఖ ఏర్పాటు చేసిన మొట్టమొదటి సేంద్రీయ మరియు నర్సరీ ఎక్స్‌పో2017 ను మంత్రి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వ్యవసాయ రంగంతో పోల్చుకుంటే ఉద్యానరంగంలో ఇబ్బందులు తక్కువగా ఉంటుందని తెలిపారు. ఉద్యాన పంటలు పండించే రైతులకు ఖర్చు తక్కువ ఆదాయం ఎక్కువ వచ్చే అవకాశం ఉందని, ఆ వైవుగా రైతులను ప్రోత్సహించాల్సిన అవసరం ఉద్యానశాఖపై ఉందన్నారు. వ్యవసాయరంగంలో ఇబ్బందులు ఎక్కువగా ఉంటాయని, కారణం వ్యవసాయం ప్రకృతిపై ఆదారపడటమేనన్నారు. అదే ఉద్యానరంగంలో పంటలు పండించడానికి, లాభాలు ఆర్జించడానికి రిస్క్ శాతం తక్కువగా ఉంటుందన్నారు. ప్రభుత్వం కూడా ఉద్యానరంగానికి చేయూతను ఇస్తుందని తెలిపారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు హార్టికల్చర్ అభివృద్ధికి 1476 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందన్నారు. వ్యవసాయానికి ఎరువులు, క్రిమిసంహారక మందులు ఎక్కువగా వాడటం వల్ల భూసారాలు పడిపోయి పండించే పంటలలో సారం లేకుండా ఉండటంతో పంట ఉత్పత్తి తగ్గడంతో పాటు ప్రజలు జబ్బుల బారిన పడుతున్నారని, అందుకు సేంద్రీయ పంటలతో ఈ అనారోగ్య పరిస్థితుల నుంచి బయటకు రావడానికి అవకాశం ఉందన్నారు. రాష్ట్రంలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నదుల అనుసంధానానికి కృషి చేస్తున్నారని, పట్టిసీమ వల్ల కృష్ణాడెల్టా రైతులకు మేలు జరుగుతుందన్నారు. జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ గద్దె అనురాధ మాట్లాడుతూ యాపిల్ నుంచి మామిడి పండు వరకు ఏ పండు తిన్నా ప్రజలు అనారోగ్యాల పాలవుతున్నారని, దీన్ని నివారించడానికి సేంద్రీయ వ్యవసాయం ద్వారా పండించిన పంటలే ఆధారమవుతున్నాయన్నారు. ఉద్యాన శాఖ కమీషనర్ చిరంజీవి చౌదరి మాట్లాడుతూ సేంద్రీయ పంటల ఉత్పత్తి, మార్కెటింగ్, నర్సరీ యాజమాన్యం ఉత్పత్తుల ఎగుమతులను దృష్టిలో ఉంచుకుని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సి.ఐ.ఐ, ఐకోవా (ఐ.సి.సి.ఓ.ఏ)ల సౌజన్యంతో మొట్టమొదటి సేంద్రీయ, నర్సరీ ఎక్స్‌పోను నిర్వహిస్తున్నామన్నారు. రైతులకు ఉపయోగపడేలా వివిధ అంశాలపై సేంద్రీయ, నర్సరీ ఎక్స్‌పోలో వర్క్‌షాప్ కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ కోనేరు శ్రీధర్, డిప్యూటి మేయర్ గోగుల వెంకటరమణ, ఉద్యానవనశాఖ డిప్యూటి డైరెక్టర్ జి.హనుమంతరావు, సి.ఐ.ఐ ఆంధ్రప్రదేశ్ డైరెక్టర్ జ్యోతికుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



అదుపు తప్పితే ప్రాణాలు పోయినట్లే

భయాందోళనలతో ప్రయాణీకుల ప్రయాణాలు



కాకినాడ, సూర్య ప్రతినిధి : ఉప్పాడ నుండి కాకినాడ వైపు వెళ్ళే బీచ్ రోడ్డు మధ్యలో బ్రిడ్జి ఇరువైపుల గోడ ధ్వంసం అవ్వడంతో ప్రయాణీకులు ప్రాణాలు గుప్పిట్లో పెట్టుకుని ప్రయాణిస్తున్నారు. ఏ సమయంలో ఏ వాహనం అదుపుత ప్పినా ప్రాణాలు కోల్పోయినట్లేనని ప్రయాణీకు లు వాపోతున్నారు. రాత్రి అయ్యేసరికి బ్రిడ్జి గోడలు లేకపోవడంతో మరింత భయాందోళన చెందుతున్నామని, బ్రిడ్జి గోడ కూలిపోవడం ఒకటైతే , కనీసం హెచ్చరిక బోర్డులు కూడా లేకపోవడం వల్ల తీవ్ర భయాందోళన చెందుతున్నామని ప్రయాణీకులు వాపోయారు.



దక్షిణాఫ్రికాలో తెల్లవారి పాలన మీదా, విధించిన శిక్షల మీదా కొన్ని దశాబ్దాలపాటు జరిగిన పోరాటంలో –ఎంతోమంది మరణించగా, ఎందరో పాలకుల దాష్టీకానికి బలిఅయిపోగా....వారిపై తిరుగుబాటు చేసి... వారు విధించిన శిక్షకు 27 సంవత్సరాలు తలవొంచి కేవలం తన చిత్తశుద్ధితో, ఆత్మవిశ్వాసంతో, ధృడమైన కర్తవ్య దీక్షతో....నిశ్శబ్ద విప్లవం సాగించి.. తెల్ల పాలకుల మెడలు వంచిన ఏకైక వీరుడు నెల్సన్ మండేలా. నల్ల జాతి హక్కుల రక్షణకోసం పోరాడిన మహనుభావుడు, జాతి వివక్షకు చరమగీతం పాడిన నల్ల సూరీడు మండేలా. ప్రత్యర్థిని అగౌరవ పరచకుండానే వారిపై విజయం సాధించిన నేత. అందుకే ఆయన ప్రపంచానికే ఆదర్శప్రాయుడయ్యారు.



నల్లజాతి సూరీడు నెల్సన్‌మండేలా!

మండేలా భాల్యం – చదువు మండేలా 1918 జులై 18వ తేదీన కేప్ ప్రాంతం లోని తెంబూ వంశానికి చెందిన కుటుంబంలో జన్మించారు. అతని జన్మస్థలం ఉమాటా జిల్లాలో మవెజో. వీరు దక్షిణ ఆఫ్రికాలో కేప్ ప్రాంతంలో ట్రాన్సకెయన్ బాగాలకు సాంప్రదాయికంగా పాలకులు.. ఇతని తాతలకాలంలో వారు పాలించే తెంబూ తెగల ప్రాంతం బ్రిటిష్ వలస పాలకుల పరమయ్యింది. మండేలా తండ్రి గాడ్లా హక్కుల ప్రకారం పాలకుడు కాకపోయినా కొన్ని స్థానిక తెగలకు నాయకుడిగా గుర్తింపు కలిగి ఉండేవాడు. స్థానిక కౌన్సిల్‌లో సభ్యుడు. గాడ్లాకు నలుగురు భార్యలు. పదముగ్గురు పిల్లలు. వారిలో గాడ్లా 3వ భార్య నోసెకెని ఫాన్నీకి జన్మించిన మగబిడ్డకు రోలిహ్లాహ్లా. రోలిహ్లాహ్లా అంటే కొమ్మలు లాగేవాడు –దుడుకు స్వభావం కలవాడు అని అర్థం. నిజంగానే తెల్లజాతి జాతివవక్షా కొమ్మలను విరిచింది ఆయన దుడుకు స్వ భావమే అని చెప్పాలి. మండేలా బాల్యం తల్లి కుటుంబానికి చెందిన గూడెం (ఉమ్జీ)లో అధికంగా గడచింది. ఏడవయేట రోలిహ్లాహ్లా చదువు ప్రారంభమైంది. వారి కుటుంబంలో బడికి వెళ్ళిన మొదటి వ్యక్తి అతనే. స్కూలులోని ఒక మెథడిస్ట్ ఉపాధ్యాయుడు అతనికి నెల్సన్ అనే పేరు తగిలించాడు. రోలిహ్లాహ్లా 9వ యేట అతని తండ్రి క్షయ వ్యాధితో మరణించాడు. తరువాత నెల్సన్ మండేలా చదువు వివిధ పాఠశాలలలో సాగింది. తెంబూ తెగల ఆచారం ప్రకారం ప్రివీ కౌన్సిల్‌లో అతని తండ్రి స్థానం అతనికి సంక్రమిస్తుంది. 1937లో మండేలా ఫోర్ట్ బ్యూఫోర్ట్‌లో హీల్డ్‌టౌన్‌కాలేజిలో చేరాడు. మెట్రిక్యులేషన్ తరువాత మండేలా ఫోర్ట్‌హేర్ విశ్వవిద్యాలయంలో బి.ఎ.లో చేరాడు. అక్కడ అతనికి పరిచయమైన ఆలివర్ టాంబో అతని జీవితకాలం మిత్రుడైనాడు. అదే సమయంలో అతని తెగకు వారసత్వంగా నాయకుడు కావలసిన కైజర్ మతంజిమా కూడా మిత్రుడయ్యాడు. కాని కాలక్రమంలో వారిద్దరూ రాజకీయ ప్రత్యర్థులయ్యారు. ఒక సంవత్సరం తరువాత విశ్వవిద్యాలయం రాజకీయాలలో పాల్గొన్న ఫలితంగా మండేలాను విశ్వవిద్యాలయంనుండి తీసేశారు. ఫోర్ట్‌హేర్ వదలిన కొద్దికాలానికే మండేలా సంరక్షకుడైన జోగింతాబా మండేలాకు పెండ్లి నిశ్చయించాడు. అదే సమయంలో జోగింతాబా కొడుకుకు కూడా వివాహం నిశ్చయమైంది. ఇది ఇష్టం లేక యువకులిద్దరూ తమ సంపన్న కుటుంబాలను వదలి జోహాన్నెస్‌బర్గ్‌కు వెళ్ళిపోయారు. నగరంలో మండేలా చిన్నచిన్న ఉద్యోగాలు చేశాడు. తాను మధ్యలో ఆపివేసిన బి.ఎ. డిగ్రీ కోర్సును కరెస్పాండెన్స్ కోర్సు ద్వారా పూర్తి చేశాడు. మరోవైపు ..మండేలా జీవితంలో మూడుసార్లు పెళ్లి చేసుకున్నారు. ఆయనకి ఆరుగురు సంతానం. 29 మంది మనుమలు, ఆరుగురు మునిమనుమలు. ఆయన 80 వ యేట తనకంటే 27 సంవత్సరాలు చిన్నదయిన వ్యక్తిని పెళ్లి చేసుకున్నారు. జీవితమంతా తను నమ్మిన నిజాల కోసం పోరాటం సాగించాడు.

ఇంతింతై వటుడింతై.... ఇక దక్షిణాఫ్రికా దేశానిక్కి పూర్తి స్థాయి ప్రజాస్వామ్యంలో ఎన్నికైన మొట్టమొదటి నాయకుడు. ఆయన 1994 – 99 మధ్య కాలంలో దక్షిణాఫ్రికా అధ్యక్షుడిగా పనిచేశారు. అధ్యక్షుడు కాకముందు ఇతను జాతి వివక్ష వ్యతిరేఖ ఉద్యమ కారుడు మరియు ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ కు, దానికి సాయుధ విభాగం అయిన ఉంకోంటో విసిజ్వేకు అధ్యక్షుడు. జాతి వివక్షకు వ్యతిరేకంగా జరిపిన పోరాటంలో జరిగిన ఒక మారణకాండకు సంబంధించి 27 సంవత్సరాల పాటు రోబెన్ అనే ద్వీపంలో జైలు శిక్షననుభవించాడు. 20వ శతాబ్దపు అత్యంత ప్రసిద్ధులైన ప్రపంచ నాయకులలో ఒకడు. నల్లజాతి సూరీడు అని పలు తెలుగు వ్యా సాలలో ఈయన గురించి వర్ణించారు. జాతి వివక్షతకు వ్యతిరేకంగా జరిపే పోరాటాలకు, వర్ణ సమానతకు నెల్సన్ మండేలా సంకేతంగా నిలిచాడు. జైలునుండి విడుదల అయిన తరువాత నెల్సన్ మండేలా రాజకీ యంగా తన లక్ష్యాన్ని సాధించడానికి, దేశంలో నెలకొన్న జాతి వైర్యాన్ని నివారించడానికి, అందరి మధ్య సయోధ్య పెంచడానికి కృషి చేశారు. ప్రత్యర్థుల నుంచి కూడా ప్రశంసలు అందుకొన్నాడు. వందకు పైగా అవా ర్డులు, సత్కారాలతో వివిధ దేశాలు, సంస్థలు మండేలాను గౌరవించాయి. వాటిలో 1993లో లభించిన నోబెల్ శాంతి బహుమతి ముఖ్యమైనది. స్వదేశంలో మండేలాను మదిబా అని వారి తెగకు సంబంధించిన గౌరవసూ చకంతో పిలుస్తారు. ఆయనకు 25కు పైగా అవార్డులు వచ్చాయి. భారత దేశం మండేలాను 1990 లో 'భారత రత్న', జవహర్‌లాల్ నెహ్రూ అంతర్జాతీయ సయోధ్య బహుమతితో సత్కరించింది. భారత దేశం నుండి మండే లాకు ఎంతో సమర్ధన లభించింది.పశ్చిమ దేశాలు కూడా హక్కుల ఉద్యమ కారులైన అబ్రహం లింకన్, మార్టిన్ లూథర్‌కింగ్‌లతో సమానంగా ఆయన్ను గౌరవిస్తున్నాయి. హింసా మార్గంలో ప్రారంభించిన ఉద్యమాన్ని గాం ధేయ మార్గంలోకి ఆయన మలచుకున్న తీరు ఆయనకు దక్షిణాఫ్రికా గాంధీగా పేరు తెచ్చింది. నోబెల్ శాంతి బహుమతితో అంతర్జాతీయ సమాజం ఆయన్ను గౌరవించింది. 2013 డిసెంబర్ 5 న నల్లజాతి సూరీడు అస్తమించాడు.






నెల్సన్ మండేలా ఏ పరిచయం అవసరం లేని పేరు. అతను దక్షిణాఫ్రికాలోని వర్ణవివక్ష ఆచరణ పతనానికి కారణమైన ఉద్యమకారుడు . అతను ఒక నోబెల్ శాంతి బహుమతిని గెలుచుకున్నప్పటికీ, అతను వాస్తవానికి స్వేచ్ఛ పొందడానికి హింసాత్మక మార్గాల అవలంబించాడు.

27 ఏళ్ల జైలు జీవితం .. మండేలా దక్షిణాఫ్రికాలో తెల్లవారి వివక్షకు వ్యతిరేకంగా సాగించిన సమరంలో ఆయన 27 ఏళ్లు ఆయన జైలులోనే గడిపారు. మండేలా రాబిన్ ద్వీపంలో 18 సంవత్సరాలు జైలులో ఉన్నారు. బి తరగతి ఖైదీల విభాగంలో ఒంటరిగా అతన్ని బంధించారు. 8 అడుగుల పొడవు, 7 అడుగుల వెడల్పుగల గదిలో కాంక్రీటు నేలమీద ఒక గడ్డి చాపమీద పడుకునేవాడు. ఎందరో తెల్లజాతి వార్డన్లు రాసి రంపాన పెట్టేవారు. పగలు రాళ్లని పిండికొట్టే చాకిరీ. తర్వాత చెక్కసున్నం క్వారీని తవ్వేపని. నల్లకళ్లద్దాలు పెట్టుకోవడాన్ని వార్డన్లు నిషేధించారు. సున్నం తాకిడికీ, వెలుగు సున్నంలోంచి కళ్లమీదికి ప్రతిబింబిస్తూండగా కంటిచూపు శాశ్వతంగా దెబ్బతింది. రాత్రవేళల్లో ఎల్ఎల్‌బి (న్యాయ శాస్త్రం) చదువుకునేవాడు. వార్తాపత్రికలు ఆయనకి ఇచ్చేవారు కాదు. తోటి ఖైదీలు దయతలిచి ఆయనకి పేపర్ల కట్టింగులు అందిస్తే –వాటిని సంపాదించుకున్నందుకు ఎన్నో సందర్భాలలో ఆయన్ని ఏకాంతంగా బంధించి ఉంచేవారు. ఆయన నాలుగో తరగతి ఖైదీగా లెక్క. ప్రతీ ఆరునెలలకీ ఒక్కరు మాత్రం కలిసేవారు. ఒక్క ఉత్తరాన్ని బాగా సెన్సారు చేసి యిచ్చేవారు. ఆయన జైల్లో ఉన్నప్పుడు –1968లో ఆయన తల్లి ఒక్కసారే ఆయన్ని చూడనిచ్చారు. తర్వాత ఆమె కన్నుమూసింది. ఆయన కొడుకు కారు ప్రమాదంలో మరణించాడు. కాని రెండు విషాదాల్ని పంచుకోడానికి ఆయనకి అనుమతి లభించలేదు. ఆయన భార్య విన్నీ ఒకటి రెండుసార్లు మాత్రమే ఆయన్ని చూడగలిగింది. తర్వాత రాజకీయమైన ఉద్యమాలకు ఆమెనీ అరెస్టు చేశారు. 1982 –88 మధ్య పోల్స్ మూర్ జైలులో నిబంధనలను సడలించారు. ఒక నిర్దుష్టమైన మానవ సంకల్పం, అకుంఠితమైన కార్యదీక్షా వీరుల చిత్తశుద్ధిని ఛిన్నాభిన్నం చేయలేకపోవడమే చరిత్ర. 1988 –90 మధ్య విక్టర్ వెర్స్టర్ జైలుకి మార్చారు. ఫిబ్రవరి 2, 1990న దక్షిణాఫ్రికా అధ్యక్షుడైన ఫ్రెడెరిక్ డీ క్లర్క్ ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్, ఇతర జాతి వివక్ష వ్యతిరేఖ పోరాట సంస్థల మీద నిషేధాన్ని ఎత్తి వేస్తున్నట్లు, మండేలా తొందరలో విడుదలవబోతున్నట్లు ప్రకటించాడు. దాంతో మండేలా విక్టర్ వెర్స్టర్ జైలు నుంచి ఫిబ్రవరి 11, 1990న విడుదలయ్యారు. జైలు నుంచి విడుదలైన తరువాత ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ నాయకత్వ పగ్గాలను తిరిగి స్వీకరించాడు. 1990 మరియు 1994 మధ్యలో బహుళ పక్షాలతో సమావేశాన్ని ఏర్పరిచి దేశంలో మొట్టమొదటిసారిగా అన్ని జాతుల వారికీ కలిపి ఎన్నికలను నిర్వహించేటట్లు చేశాడు. ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్, దాని మీద నిషేధం ఎత్తివేసిన తరువాత మొదటిసారిగా 1991లో జాతీయ సమావేశాన్ని ఏర్పాటు చేసి మండేలాను అధ్యక్షుడిగా ఎన్నుకుంది. మండేలా జైలులో ఉన్నపుడు పార్టీ పగ్గాలు చేపట్టిన పాత స్నేహితుడు ఆలివర్ టాంబో జాతీయ అధ్యక్షుడయ్యాడు.

మండేలా జీవిత చరిత్రే దక్షిణాఫ్రికా చరిత్ర.. దక్షిణాఫ్రికాకు రెండు జీవిత చరిత్రలు. ఒకటి ఆ దేశానిదయితే రెండోది మండేలాది. మండేలా లేకపోతే దక్షిణాఫ్రికా లేదంటారు. మండేలా జీవిత చరిత్రే దక్షిణాఫ్రికా జీవిత చరిత్ర అంటారు. మావో, లెనిన్, గాంధీలా మండేలా తన జాతి ప్రజలకు విముక్తి ప్రదాత. ప్రపంచ దేశాల ప్రియతమ నేతగా నిలిచిపోయారు. భయం లేకపోవడమే ధైర్యం అని నేను నమ్మడం లేదు. భయాన్ని జయించ డం ధైర్యమని అంటాడు మండేలా. అంతేకాదు జీవితంలో ఎప్పుడూ భయపడనివాడు కాదు ధైర్యస్థుడు. భయాన్ని శాశ్వతంగా జయించినవాడు నిజమైన ధైర్యస్థుడు అంటారు. మండేలా ఈ రెండు సూత్రాలను జీవితంలో పాటించి ఆకాశమంత ఎత్తున నిలిచాడు.

పరిచయం అవసరం లేని పేరు మండేలా....!!

నెల్సన్ మండేలా ఏ పరిచయం అవసరం లేని పేరు. అతను దక్షిణాఫ్రికాలోని వర్ణవివక్ష ఆచరణ పతనానికి కారణమైన ఉద్యమకారుడు . అతను ఒక నోబెల్ శాంతి బహుమతిని గెలుచుకున్నప్పటికీ, అతను వాస్తవానికి స్వేచ్ఛ పొందడానికి హింసాత్మక మార్గాల అవలంబించాడు. మారువేషంలో దాచుకోవడంలో మండేలా ప్రసిద్ధుడు. 1962లో అతన్నిఅరెస్ట్ చేసి నప్పుడు డ్రైవరు యొక్క మారువేషంలో వున్నాడు. నెల్సన్ మండేలా ఫౌండేషన్ మరియు ఎల్డర్స్ వంటి పలు సంస్థలను ప్రారంభించారు. అధ్యక్షుడుగా ఉన్నప్పుడూ సమస్య పరిష్కారం కోసం తన సమయాన్ని కేటాయించ డం కుదరలేదని విచారం వ్యక్తం చేసేవారు. 2001లో ప్రోస్టేట్ క్యాన్సర్‌కి చికిత్స పొందిన తర్వాత, అతను ఇతర రోగాలతో బలహీనుడయ్యాడు. తన ప్రజా ప్రదర్శనలు తగ్గాయి. అతని పేరు టెర్రర్ వాచ్ జాబితాలో 2008 వరకు నమోదయింది. ఎందుకంటే ఆఫ్రికన్ నేషనల్ కాంగ్రెస్ సభ్యులతో వర్ణవివక్ష వ్యతిరేకంగా వారి సాయుధ తిరుగుబాటు చేసినందుకు ఆ జాబితాలో పేరు నమోదు చేశారు. మండేలా హాండ్రిప్రింట్ ఆఫ్రికన్ ఖండం ఆకారాన్ని పోలి ఉంటుంది. మొత్తానికి నల్లజాతి పోరాట వీరుల త్యాగాలతో స్ఫూర్తి పొందిన మండేలా, తెల్ల వారి ప్రలోభాలకు లొంగకుండా జాతి వివక్షపై పోరాడారు. తదనంతరం దక్షిణాఫ్రికాలో ఎన్నికైన తొలి నల్లజాతి అధ్యక్షునిగా చరిత్రపుటలకెక్కారు. నల్లజాతి సూరీనిగా కీర్తి గడించారు.



ప్రాచీన చరిత్ర, సంపదలకు నిలువెత్తు సాక్ష్యం కొండవీడు కోట. 1700 అడుగుల ఎత్తైన ఈ గిరి దుర్గం శత్రు దుర్భేధ్యంగా ప్రసిద్ధి చెందింది. కొండవీడును శతృదుర్భేధ్యమైన రాజ్యంగా తీర్చిదిద్దడమేగాకుండా, ప్రజారంజకంగా పాలనను కొనసాగించిన ఘనత రెడ్డిరాజులది. వారు కొండవీడుకోటను రాజధానిగా చేసుకుని క్రీస్తుశకం 1325 నుంచి 1420 వరకు పరిపాలించారు. రాజ్యాన్ని ఉదయగిరి నుంచి కటక్ వరకు విస్తరింపజేసిన పరాక్రమ ధీరులు రెడ్డిరాజులు. వీరి పాలనాకాలం వ్యాపార, సంగీత, సాహిత్య, నాట్యాలకు సువర్ణయుగంగా భాసిల్లింది.

రెడ్డి రాజుల రాజసానికి సాక్ష్యం కొండవీడు కోట

కాకతీయుల సామ్రాజ్యం ముగిశాక తెలుగు గడ్డను రక్షించుకునేందుకు కాకతీయ సామ్రాజ్యంలో సామంతులుగా ఉన్న 74 మంది రాజులు ఏకతాటిపై ఉండి ముస్లిం పాలకుల చెర నుంచి కోస్తా ఆంధ్ర విముక్తికి ప్రతినబూనారు. రెడ్డి రాజులలో ప్రథముడు ప్రోలయ వేమారెడ్డి క్రీస్తుశకం 1325లో అద్దంకిని రాజధానిగా చేసుకుని స్వతంత్ర రాజ్యాన్ని ఏర్పాటు చేశాడు. రాజ్యంపై శత్రుమూకలు తరచూ దాడులు చేస్తుండడంతో కొండవీడును రెండో రాజధానిగా చేసుకుని పాలన సాగించాడు.

అద్దంకి టూ కొండవీడు.... ప్రోలయ వేమారెడ్డి కుమారుడు అనపోతారెడ్డి క్రీస్తుశకం 1353 నుంచి 1364 మధ్య రాజ్యపాలనను చేపట్టి రాజధానిని అద్దంకి నుంచి కొండవీడుకు మార్చాడు. కొండవీడును శతృదుర్భేధ్యమైన గిరి దుర్గంగా మలచిన ఘనత అనపోతారెడ్డికి దక్కుతుంది. అనపోతారెడ్డి తమ్ముడు అనవేమారెడ్డి క్రీస్తుశకం 1364 నుంచి 1386మధ్య కాలంలో పాలనా పగ్గాలు చేపట్టి కృష్ణా, ఉభయ గోదావరి, విశాఖప ట్నం జిల్లాలను జయించి రాజ్య విస్తరణ గావించాడు. పినతండ్రి అనవేమారెడ్డి మరణానం తరం అనపోతారెడ్డి కుమారుడైన కుమారగిరిరెడ్డి 1386–1402 వరకు పరిపాలించి కొండవీడు రాజ్యాన్ని ఉదయగిరి నుంచి ఒడిశాలోని కటక్ వరకు విస్తరింపచేశాడు. క్రీస్తుశకం 1402–1420 వరకు పరిపాలించిన అనవేమారెడ్డి కుమారుడు పెదకోమటి వేమారెడ్డి పరిపాలనా కాలంలో సాహిత్యానికి,



కళలకు స్వర్ణయుగమని చెప్పవచ్చు. ఈయన ఆస్థానంలో శ్రీనాథ కవి విద్యాధికారిగా పనిచేశాడు. చివరి వాడైన రాచ వేమారెడ్డి అసమర్థుడు కావడంతో రెడ్డిరాజుల పాలన అంతమైంది. కొండవీడు రాజ్యాన్ని విజయనగర రాజులు హస్తగతం చేసుకున్నారు.

రెడ్డి రాజుల రాజసానికి సాక్ష్యం గిరి దుర్గం చుట్టూ ఉన్న ప్రాకారం పొడవు 20 కిలోమీ టర్లు. ప్రతి కొండ శిఖరాన్నుండి మరో కొండ శిఖరాన్ని తాకుతూ కొండవీడు కోటలోని అన్ని శిఖరాలను, మధ్యలో వచ్చే బురుజులను కలుపుతూ ప్రాకారం ఉంది. శత్రువులు చొరబడకుండా రెండు కొండలను కలుపుతూ 50 అడుగుల ఎత్తు, వెడల్పు ఉండేలా మట్టికట్టను నిర్మించారు. కొండ దిగువన చుట్టూ భారీ కందకాలను ఏర్పాటు చేసి వాటి నిండా నీటిని నింపి మొసళ్ళను వదిలి అగడ్తగా రూపొందించారు. ప్రాకారం మధ్యలో అనేక నిర్మాణాలను రెడ్డిరాజులు అద్భుతంగా తీర్చిదిద్దారు. కోట రక్షణ కోసం కొండల అంచున 24 బురుజులను నిర్మించి సైనికులను కాపలాగా ఉంచేవారు. బురుజుల్లో ప్రధానమైనవి తారా బురుజు. దీనినే చుక్కల బురుజుగా వ్యవహరిస్తారు. వీటి తరువాత మహాద్వారం వైపున ఉన్న జెట్టి బురుజు, నెమళ్ళబురుజు, రమణాల్ బురుజు, సజ్జామహల్, బా–ఖిల్లా బురుజు, మిరియాలచట్టు బురుజులు ముఖ్యమైనవి. కొండలపైనే రాజు, రాణిల కోటలు, ధాన్యాగారం, వజ్రాగారం, కారాగారం, అశ్వ, గజ శాలలు, నేతి కొట్టు, తీర్పుల మందిరాలను ఏర్పాటు చేశారు. కొండలపై రాజప్రాసాదాలలో నివసించే వారికి, సైనికులకు నీటి ఇబ్బంది లు తలెత్తకుండా ముత్యాలమ్మ, పుట్టాలమ్మ, వెదుళ్ళ చెరువులు తవ్వించారు. వర్షాలు కురిసినప్పుడు ఒక దాని తరువాత ఒక టి నిండేలా వాటిని మలచడం, ఎక్కువైన నీటిని బయటకు పంపేందుకు మత్తిడిని (తూము) నిర్మించడం విశేషం.

శిల్పసంపద అపారం.. కొండవీడు రెడ్డి రాజులు నిర్మించిన గోపీనాథస్వామి దేవాలయాన్నే కత్తులబావి, చీకటి కోనేరు అని పిలుస్తారు. వెన్నముద్దల బాలకృష్ణుని విగ్రహం తొలిగా ప్రతిష్టించింది. గోపీనాథస్వామి ఆలయంలోనే. కొండవీడు ప్రాంతంలో ఉన్న అపార శిల్ప సంపద నాటి అద్భుత కళలకు ప్రతీకలు. ఎక్కడ చూసినా రాతి శిల్పాలు, దేవతామూర్తుల విగ్రహాలు, విశిష్ట కట్టడాలు ఆకట్టుకుంటాయి. గ్రామాల్లో, పంట పొలాల్లో దేవతా, నంది విగ్రహాలు ఇప్పటికీ వెలుగు చూస్తూనే ఉన్నాయి. ఈ శిల్పకళా సంపదను ఒకచోటకు చేర్చి మ్యూజియం ఏర్పాటు చేసి కాపాడాల్సిన ఆవశ్యకత ఉంది. కొండవీడు కొండలపై, దిగువన రెడ్డిరాజులు ఎన్నో ఆలయాలను నిర్మించారు. కొండలపై లక్ష్మీ నరసింహస్వామి దేవాల యం, బొల్లుమోర వెంకటేశ్వరస్వామి ఆలయం, మశీదు, దర్గాకొండ, దిగువన కొత్తపాలెం లోని వీరభద్రస్వామి ఆలయం, కొండవీడులోని రామలింగేశ్వరస్వామి ఆలయం, కోట గ్రామం పరిధిలోని గోపీనాథస్వామి దేవాలయం, ఫిరంగిపురం మండలం అమీనాబాద్ కొండపై ఉన్న మూలాంకురేశ్వరి అమ్మవారి ఆలయాలు ప్రధానమైనవి.

కొండవీడు వెళ్లాలంటే... కొండవీడుకోట యడ్లపాడు మండలం పరిధిలో ఉంది. ఈ కోటను చేరుకోవడానికి రెండు ప్రధాన మార్గాలు ఉన్నాయి. చిలకలూరిపేట – గుంటూరు మధ్య జాతీయ రహదారి నెం.5 నుంచి బోయపాలెం, చెంఘీజ్‌ఖానపేట మీదుగా కొండవీడుకు చేరుకోవచ్చు. గుంటూరు – నరసరావుపేట మార్గంలో ఫిరంగిపురం నుంచి కొండవీడు చేరేందుకు మరో మార్గం ఉంది. ప్రస్తుతం చిలకలూరిపేట నుంచి కొండవీడు మీదుగా ఫిరంగిపురంకు పల్లెవెలుగు ఆర్టీసీ బస్సులు ఉన్నాయి. కొండవీడుకు ప్రైవేటు వాహనాల ద్వారా వెళ్లి మెట్లమార్గం ద్వారా కొండపైకి ఎక్కేందుకు ప్రస్తుతం అవకాశం ఉంది. జాతీయ రహదారి నెం.5కు సుమారు పది కిలోమీటర్ల దూరంలో కొండవీడుకోట ఉంది.



cinema@suryaa.com
సూర్య సినిమా



దిల్ రాజు, అశ్వినిదత్‌ల ప్రొడక్షన్‌లో ప్రిన్స్ కొత్త సినిమా

సూపర్‌స్టార్ మహేష్ కథానాయకుడుగా సూపర్‌హిట్ చిత్రాల దర్శకుడు వంశీ పైడిపల్లి దర్శకత్వంలో శ్రీమతి అనిత సమర్పణలో శ్రీవెంకటేశ్వర క్రియేషన్స్ మరియు వైజయంతీ మూవీస్ పతాకాలపై ప్రముఖ నిర్మాతలు సి.అశ్వనీదత్, దిల్‌రాజు నిర్మిస్తున్న భారీ చిత్రం షూటింగ్ ముహూర్తం ఆగస్ట్ 14న అన్నపూర్ణ స్టూడియోలో వైభవంగా ప్రారంభం అయింది. దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు, సెన్సేషనల్ డైరెక్టర్ వి.వి.వినాయక్.. దర్శకుడు వంశీ పైడి పల్లికి స్క్రిప్ట్ అందించారు. సూపర్ స్టార్ మహేష్ తనయుడు ఘట్టమనేని గౌతమ్ క్లాప్ నివ్వగా, కుమార్తె ఘట్టమనేని సితార కెమెరా స్విచ్ ఆన్ చెయ్యగా దర్శకుడు వంశీ పైడిపల్లి కుమార్తె పైడిపల్లి ఆద్య దేవుని పటాలపై చిత్రీకరించిన తొలి షాట్‌కి దర్శకత్వం వహించారు. శిరీష్, లక్ష్మణ్, అశ్వనీదత్ కుమార్తె స్వప్నదత్, దిల్ రాజుకుమార్తె శ్రీహన్షితరెడ్డి పూజా కార్యక్రమాలను నిర్వహించారు. తెలుగు చలన చిత్రరంగానికి చెందిన అనేకమంది ప్రముఖులు ఈ ప్రారంభోత్సవానికి విచ్చేశారు. నమ్రతా మహేష్, ప్రముఖ నిర్మాతలు జెమిని కిరణ్, నవీన్ ఎర్నేని, రవిశంకర్ యలమంచిలి, సునీల్ నారంగ్, ప్రముఖ దర్శకులు సురేందర్‌రెడ్డి, సతీష్ వేగేశ్న, హరీష్ శంకర్, చిత్ర సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. ఈ చిత్రానికి సంబంధించిన పూర్తి వివరాలను త్వరలోనే తెలియజేస్తారు.

ఈ చిత్రానికి సంగీతం: దేవిశ్రీప్రసాద్, కథ: వంశీ పైడిపల్లి, హరి, సాల్మన్, సినిమాటోగ్రఫీ: పి.ఎస్.వినోద్, నిర్మాతలు: సి.అశ్వనీదత్, దిల్‌రాజు, దర్శకత్వం: వంశీ పైడిపల్లి.

- దర్శకేంద్రుడు కె.రాఘవేంద్రరావు, సెన్సేషనల్ డైరెక్టర్ వి.వి.వినాయక్.. దర్శకుడు వంశీ పైడి పల్లికి స్క్రిప్ట్ అందించారు.
- సంగీత దర్శకుడు దేవిశ్రీప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.



నిరాశ పడుతున్న అల్లు ఫ్యాన్స్

టాలీవుడ్ లో హీరోగా తనకంటూ ఓ స్థాయిని మార్కెట్‌ని ఏర్పరచుకున్న హీరో అల్లు అర్జున్. వచ్చింది మెగా ఫ్యామిలీ నుంచి అయినా ఆ తర్వాత స్టైలిష్ స్టార్ అని తనకంటూ ఓ బ్రాండ్‌ని సెట్ చేసుకున్నాడు. ముఖ్యంగా సరైనోడు హిట్ తో మొదటి సారి బాక్స్ ఆఫీస్ దగ్గర తన స్థయిని ప్రూవ్ చేశాడు. కానీ ఆ తర్వాత వచ్చిన డీజే తో అంతగా ఆకట్టుకోలేకపోయాడు.

ప్రస్తుతం వక్కంతం వంశీ దర్శకత్వంలో నా పేరు సూర్య అనే దేశ భక్తి కథతో రాబోతున్నాడు. అయితే ఇప్పటికే షూటింగ్ స్టార్ చేసి చాలా రోజులు కావొస్తున్న ఇంకా ఈ సినిమా యొక్క ఫస్ట్ లుక్ ని రిలీజ్ చేయలేదు. కొన్ని రోజుల క్రితం ఆగస్టు 15న రిలీజ్ చేస్తామని టాక్ వచ్చింది కానీ విడుదల చేయకపోవడంతో అల్లు ఫ్యాన్స్ కాస్త నిరాశ చెందారని తెలుస్తోంది. అయితే భారీ అంచనాలున్న ఈ సినిమా యొక్క ఫస్ట్ లుక్ ప్రేక్షకుల్ని ఆకట్టుకునేలా ఉండాలని అందుకే లేట్ జరుగుతోందని టాక్.

ఇక ఈ సినిమాను లగడపాటి శ్రీధర్ నిర్మిస్తున్నాడు. చిత్ర దర్శకుడు వంశీ ఇంతకుముందు అనేక సినిమాలకు కథ రచయితగా పని చేశాడు. ఇప్పుడు నా పేరు సూర్య ద్వారా దర్శకుడుగా పరిచయం అవుతున్నాడు. సురేందర్ రెడ్డి దర్శకత్వంలో వచ్చిన అల్లు అర్జున్ రేసుగుర్రం కథని కూడా వక్కంతం వంశీని అందించాడు. ఈ సినిమాకి బాలీవుడ్ కి చెందిన సంగీత దర్శకులు విశాల్-శేఖర్ సంగీతాన్ని అందిస్తుండగా.. స్టైలిష్ స్టార్ సరసన అను ఇమ్మాన్యూల్ నటిస్తోంది.



ఆనందోబ్రహ్మ ప్రీ రిలీజ్ వేడుక

70 ఎం.ఎం.ఎంటర్‌టైన్మెంట్స్ బ్యానర్ పై తాప్సీ పన్ను, శ్రీనివాస్ రెడ్డి, వెన్నెల కిషోర్, తాగుబోతు రమేష్, , షకలక శంకర్ ప్రధాన తారాగణంగా నటిస్తున్న చిత్రం 'ఆనందో బ్రహ్మ. మహి వి.రాఘవ్ దర్శకుడు. విజయ్ చిల్లా, శశి దేవిరెడ్డి నిర్మాతలు. ఈ సినిమా ప్రీ రిలీజ్ ఫంక్షన్ సోమవారం హైద్రాబాద్‌లో జరిగింది. ఈ కార్యక్రమానికి యంగ్ రెబల్‌స్టార్ ప్రభాస్ ముఖ్య అతిథిగా విచ్చేశారు. ఇంకా శ్రీనివాసరెడ్డి, వెన్నెలకిషోర్, తాగుబోతు రమేష్, రాజీవ్ కనకాల, శశాంక్, శ్యామ్ ప్రసాద్ రెడ్డి తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. శ్యామ్ ప్రసాద్ రెడ్డి థియేట్రికల్ ట్రైలర్‌ను విడుదల చేశారు. బిగ్ సీడీని ప్రభాస్ విడుదల చేశారు. ఈ సందర్భంగా...

దర్శకుడు మహి వి.రాఘవ్ మాట్లాడుతూ -"మనిషి అనేవాడు శరీరం, ఆత్మ కలయిల, ఘోస్ట్ అనేది శరీరం లేని ఆత్మ. అందువల్ల ఘోస్ట్ ఎలా ఉంటుందో నాకే కాదు ఎవరికీ తెలియదని అనుకుంటాను. అలాగే నాకు దెయ్యాలంటే నమ్మకం లేదు. విజయ్, శశిలకు థాంక్స్. తాప్సీ లేకుండా ఈ సినిమా వీలైయ్యేది కాదు. ఇతర టీం మెంబర్స్‌కు థాంక్స్" అన్నారు.

శ్యామ్ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ - "నిర్మాత విజయ్‌కు నేను వరుసకి బాబాయ్ అవుతాను. నాకు తెలిసినప్పటి నుండి విజయ్‌కి సినిమాలంటే ఎంతో ప్యాషన్. తను సినిమాల్లోకి వస్తాడేమోనని అనుకునేవాడిని. ఓ రోజు నాకు ఫోన్ చేసి ఈరోజు నన్ను వచ్చి కలుస్తానని అన్నాడు. వచ్చి నిర్మాత కావాలని అనుకుంటున్నానని నాతో అన్నాడు. ఫిలింమేకింగ్ అనేది లెక్కలతో కాకుండా హృాఎదయంతో చేయాల్సిన పని. అది అందరూ చేయలేరు. అందరూ చేయలేరని చెప్పాను. నిర్మాణం అనేది డిఫరెంట్ లైన్ అని చెప్పాను. కానీ విజయ్ నేను నిర్మాతగా ప్రూవ్ చేసుకోవాలి. లేకుంటే నాకు నిద్ర పట్టదు. ఒకవేళ నేను సక్సెస్ కాకపోతే వెనక్కివెళ్లిపోతానని అన్నాడు.

తాప్సీ మాట్లాడుతూ - "ఈ సినిమాలో నలుగురు హీరోలతో కలిసి చేసిన సినిమా ఆగస్టు 18న థియేటర్స్‌లో సందడి చేయనుంది" అన్నారు.

ప్రభాస్ మాట్లాడుతూ - "ఫస్ట్‌టైమ్ ఇండియన్ సినిమాలో ఓ దెయ్యం మనుషులకు భయపడం అనే కాన్సెప్ట్‌తో సినిమా రావడం. చాలా కొత్తగా ఉంది. ఆసక్తికరంగా ఉంది. తాప్సీ మోస్ట్ బ్యూటీఫుల్ దెయ్యంగా నటించనుంది. మహిగారి కాన్సెప్ట్ బావుంది. విజయ్ ఎప్పుడు కలిసినా సినిమా గురించే మాట్లాడుతాడు. విజయ్, శశిలకు అభినందనలు. బెస్ట్ యాక్టర్స్ అందరూ ఇందులో నటించారు. ఆగస్టు 18న సినిమా విడుదలవుతుంది. సినిమా గురించి మంచి టాక్ వింటున్నాను. సినిమా సక్సెస్ తర్వాత నిర్మాత విజయ్ పార్టీ ఇవ్వాలి" అన్నారు.



ఓ మారు మూల గ్రామ ప్రేమకథే గుడ్ బాడ్ అగ్లీ

గుండె జారీ గల్లంతయ్యిందే, మనం లాంటి బ్లాక్ బస్టర్ సినిమాలకు రచయితగా గుర్తింపు తెచ్చుకున్న హర్షవర్ధన్ మొదటిసారి దర్శకుడిగా, సంగీత దర్శకుడిగా రూపొందిస్తున్న చిత్రం 'గుడ్ బేడ్ అగ్లీ'. ఈ చిత్రం అంజిరెడ్డి ప్రొడక్షన్స్ ఎస్.కె.విశ్వేష్‌బాబు సమర్పణలో తెరకెక్కుతోంది. ఈ సినిమా ఫస్ట్ లుక్ విడుదల కార్యక్రమం ఇటీవల ప్రసాద్ ల్యాబ్‌లో జరిగింది. ఈ కార్యక్రమంలో ఈ చిత్ర దర్శకుడు హర్షవర్ధన్ మాట్లాడుతూ మొదటిసారి సినిమాకు దర్శకత్వం వహించడగం వల్ల సినిమా గురించి, నా గురించి చాలా విషయాలను నేర్చుకున్నాను. సినిమా ఇప్పుడు పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాల తుది దర్శక చేరుకుంది. ఈ సినిమా ఇంత బాగా పూర్తికావడానికి నేను చెప్పిన బడ్జెట్ నమ్మి ఎక్కడా కాంప్రమైజ్ కాకుండా సినిమా చేసిన విశ్వేష్‌గారికి నా కృతజ్ఞతలు, అలాగే మంచి, చెడు, తింగరితనం అనేవి సందర్భాన్ని బట్టి మన నుండి బయటపడతాయి. అందుకే ఈ టైటిల్ ఖరారు చేశాం. రైటర్ నుండి దర్శకుడిగా మారిన నేను పాత్రలకు తగ్గట్లు నటీనటులను ఎంపిక చేసుకున్నాను. సినిమాలో ఏకైక లేడీ క్యారెక్టర్‌ను శ్రీముఖి చేసింది. అడగ్గానే ఒప్పుకుని చేసింది. అలాగే కిషోర్ గారు ఎంతో గొప్పగా నటించారు. సినిమాలో హీరో పాత్రల్లో నటించిన మురళి కొత్త డైమన్షన్ ఉన్న పాత్ర చేశాడు. సినిమా 1988-89 కాలంలో ఓ మారుమూల గ్రామంలో జ్రిగిన ప్రేమ్కథే ఈ చిత్రం. ఫీల్ గుడ్ ఎలిమెంట్స్‌తో పాటు పక్కా కమర్షియల్ ఎలిమెంట్స్ ఉన్న చిత్రం. పెద్ద హీరోల స్థాయికి తగ్గకుండా సినిమా ఉంటుంది. సినిమా దర్శకత్వంతో పాటు సంగీతం కూడా అందిచ్డానికి కార్ణం నేను సంగీత ద్ర్యుడ్వదామ్నే హైద్రాబాద్ చేరుకున్నాను. మ్యూజిక్ పరికరాలను ఉపయోగించలేను కానీ మ్యూజిక్ పై మంచి అవగాహన ఉంది. కమల సహకారంతో సంగీతం అందించాను అని తెలిపారు. నిర్మాత విశ్వేష్ మాట్లాడుతూ హర్షవర్ధన్‌గారికి స్టోరీ పై ఉన్న కాన్ఫిడెంట్ చూసి ఈ సినిమాను నిర్మించడానికి నిర్ణియించుకున్నాం. సినిమా బాగా వచ్చిందన్నారు.



ప్రేమ ఎంత మధురం ప్రియురాలు అంత కఠినం మోషన్ పోస్టర్

చంద్రకాంత్-రాధికా మెహరోత్రా'లను హీరోహీరోయిన్లుగా పరిచయం చేస్తూ 'థర్డ్ ఐ క్రియేషన్స్' పతాకంపై 'రఘురాం రొయ్యూరు'తో కలిసి గోవర్ధన్. జి స్వీయ దర్శకత్వంలో నిర్మిస్తున్న ఎమోషనల్ రొమాంటిక్ థ్రిల్లర్ 'ప్రేమ ఎంత మధురం-ప్రియురాలు అంత కఠినం'. అధికభాగం అమెరికాలో షూటింగ్ జరువుకున్న ఈ చిత్రం మోషన్ పోస్టర్‌ను ప్రముఖ నిర్మాత బెక్కెం వేణుగోపాల్(గోపి) విడుదల చేసి.. చిత్ర యూనిట్ కి శుభాకాంక్షలు తెలిపారు. ఈ చిత్రం రషెస్ తాను చూశానని.. చాలా బాగుందని.. అమెరికాలో సెటిల్ అయిన గోవర్ధన్ అమెరికాలో యాక్టింగ్ ట్రైనింగ్ తీసుకుంటున్నవారిని హీరోహీరోయిన్స్‌గా తీసుకుని రూపొందించిన ఈ చిత్రం కచ్చితంగా ఘన విజయం సాధిస్తుందని అన్నారు. సినిమాపై ఫ్యాషన్ తో అమెరికాలో ఉద్యోగం వదులుకొని.. రఘురాం సహకారంతో ఈ చిత్రాన్ని అమెరికాలోనే తెరకెక్కించానని.. కాస్తంత థ్రిల్లర్ ఎలిమెంట్ ను జోడించి ఓ బ్యూటిఫుల్ లవ్ ఎంటర్ టైనర్‌గా రూపొందిన 'ప్రేమ ఎంత మధురం-ప్రియురాలు అంత కఠినం' అన్ని వర్గాల ప్రేక్షకుల్ని అమితంగా ఆకట్టుకుంటుందనే నమ్మకం ఉందని దర్శక నిర్మాత గోవర్ధన్.జి అన్నారు. ఒక మంచి టీమ్ ఎఫర్ట్‌తో తీసిన ఈ చిత్రం తమందరికీ మంచి బ్రేక్ ఇస్తుందని ఆశిస్తున్నామని నిర్మాత రఘురాం రొయ్యూరు అన్నారు. గోవర్ధన్ ఈ చిత్రం కోసం ప్రాణం పెట్టి.. జీవం పోశారని.. తమ నుంచి మంచి పెర్ఫార్మెన్స్ రాబట్టుకున్నారని, ఈ చిత్రం తమకు తప్పకుండా మంచి బ్రేక్ ఇస్తుందని హీరో హీరోయిన్లు చంద్రకాంత్-రాధికా మెహరోత్రా అన్నారు.



లండన్ బాబులు ఫస్ట్ సాంగ్ లాంచ్

మారుతీ టాకీస్ మరియు ఏవీఎస్ స్టూడియోస్ సంయుక్తంగా ప్రెసెంట్ చేస్తున్న చిత్రం లండన్ బాబులు. ఈ చిత్ర ఫస్ట్ సాంగ్ ను డైరెక్టర్ మారుతీ మరియు హరీష్ శంకర్, టీజర్‌ను తమ్మారెడ్డి భరద్వాజ్ చేతుల మీదుగా ఆగస్టు 15న విడుదలచేశారు. ఈ సందర్భాంగా లం డన్ బాబు చిత్ర దర్శకుడు మాట్లాడుతూ ఈ చిత్రంలో హీరో పాత్ర పేరు గాంధీ కనుక మా ఈ చిత్ర మొదటి పాటను స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా విడుదల చేయడం జరిగింది. సినిమా ఆల్మోస్ట్ పూర్తి అయ్యింది. ఇక నేటి నుంచి ప్రొమోషన్స్ మొదలు పెట్టనున్నాము. ఈ చిత్రం మొదలు భాగం సురభి నాటకం గురుంచి తెలిపేలా కథ మొద లవుతుంది. స్వాతి గారు ఈ కథను నమ్మి సినిమా చేసినందుకు కృతజ్ఞతలు తెలువుతున్నా అన్నారు. మారుతీ మాట్లాడుతూ తమిళం సినిమాను రీమేక్ చేస్తున్నాం, తెలుగు నేటివిటీ కి ఎంత అవసరమో అంతే ఎఫర్ట్ పెట్టి చేసాము, వచ్చేనెలలో సినిమా విడుదలను ప్లాన్ చేస్తున్నామంటూ తెలిపారు. జీవితాన్ని నాటకం మాత్రమే కరెక్ట్ గా చూపిస్తుంది, అది ఈ సినిమా కాన్సెప్ట్ అని అర్థమయ్యింది ఈ చిత్ర టీజర్ ను చుస్తే, ఇక పాట విషయానికి వస్తే చాలా బాగుంది, గాంధీ అనే పాత్ర అనగానే మొదటగా గుర్తొచ్చే మొదటి నటుడు చిరంజీవి గారే, ఇప్పుడు మళ్ళీ ఈ చిత్రంలో గాంధీ పాత్రను హీరో అంకిత్ కు పెట్టడం జరిగిందట ఇకపైనుంచి కూడా ఈ ఇద్దరు నటులే ఉండిపోతారని అనిపిస్తుంది. ఈచిత్ర యూనిట్‌కు నా అభినందనలను తెలియచేస్తున్నా నన్నారు అతిథి హరీష్ శంకర్. ఇక హీరోయిన్ స్వాతి మాట్లాడుతూ హానెస్ట్ గా ఉంటాయి ఇందులో పాత్రలు అని తెలిపారు.

అందమైన జీవితం సెన్సార్ పూర్తి



మేఘవర్ష క్రియేషన్స్ పతాకంపై, మలయాళంలో సంచలన విజయం సాధించిన 'జొమోంటే సువిశేషంగాళ్' చిత్రాన్ని అందమైన జీవితం పేరుతో తెలుగు ప్రేక్షకులకు అందిస్తున్నారు అభిరుచి గల నిర్మాత పత్తిపాటి శ్రీనివాసరావు. సత్యన్ అంతిక్కాడ్ ఈ చిత్రానికి దర్శకుడు. దుల్కర్ సల్మాన్, అనుపమ పరమేశ్వరన్, ఐశ్వర్య రాజేష్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి విద్యాసాగర్ సంగీతాన్ని అందిస్తున్నారు. ప్రస్తుతం ఈ చిత్రం సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుని విడుదలకు సిద్ధంగా వుంది. ఈ సందర్భంగా చిత్ర నిర్మాత పత్తిపాటి శ్రీనివాసరావు మాట్లా డుతూ..'ఇదొక లవ్ అండ్ ఫ్యామిలీ సెంటిమెంట్ మూవీ. తండ్రీకొడుకుల మధ్య అనుబంధాన్ని, ప్రేమికుల మధ్య వుండే ప్రేమని అద్భుతంగా చిత్రీకరించిన చిత్రమే అందమైన జీవితం. సంగీతానికి మంచి ఇంపార్టెన్స్ వున్న మ్యూజికల్ హిట్ చిత్రమిది. మలయాళంలో ఈ చిత్రం 50 కోట్ల క్లబ్ లో నిలిచింది. ప్రస్తు తం ఈ చిత్రానికి సంబంధించిన సెన్సార్ కార్యక్రమాలు పూర్తయ్యాయి. క్లీన్ యు సర్టిఫికెట్ వచ్చింది. ఈ నెలాఖరున సినిమాని ప్రేక్షకుల ముందుకు తీసుకు వచ్చేందుకు ప్లాన్ చేస్తున్నాం అని అన్నారు. దుల్కర్ సల్మాన్, అనుపమ పరమేశ్వరన్, ఐశ్వర్య రాజేష్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్న ఈ చిత్రానికి సంగీతం: విద్యాసాగర్, మాటలు: ఘంటసాల రత్నకుమార్, ఎడిటింగ్:ఈ. ఎమ్. నాగేశ్వరరావు, ఫోటోగ్రఫీ: ఎస్. కుమార్, పాటలు: శ్రీరామమూర్తి, నిర్మాత: పత్తిపాటి శ్రీనివాసరావు, దర్శకత్వం: సత్యన్ అంతిక్కాడ్.

నవాజ్ సతీమణిపై నిషేధిత ఉగ్రవాద సంస్థ జేయూడీ పోటీ



న్యూఢిల్లీ: ఇటీవలే జేయూడీ పేరుతో రాజకీయ పార్టీగా మారిన పాకిస్థాన్‌కు చెందిన నిషేధిత ఉగ్రవాద సంస్థ జమాత్-ఉద్-దవా.. పాక్ మాజీ ప్రధాని నవాజ్ షరీఫ్‌కు సవాలు విసిరింది. పనామా పేపర్స్ కుంభకోణంలో పదవి కోల్పోయిన షరీఫ్ స్థానానికి జరగనున్న ఎన్నికల్లో తొలిసారి జేయూడీ బరిలోకి దిగుతోంది. షరీఫ్ తన సతీమణి కుల్సూం (60)ని బరిలోకి దింపుతుండగా జేయూడీ ఆమెకు వ్యతిరేకంగా అభ్యర్థిని నిలబెట్టింది. ముంబై దాడుల సూత్రధారి అయిన జేయూడీ చీఫ్ హాఫీజ్ సయాద్ ఈనెల 7న ఇస్లామాబాద్‌లో మిల్లి ముస్లిం లీగ్ (ఎంఎంఎల్) పేరుతో రాజకీయ పార్టీని రిజిస్టర్ చేశాడు. ఎన్ఏ-120 సీటు కోసం జరగనున్న ఉప ఎన్నిక కోసం పాకిస్థాన్ ముస్లిం లీగ్-నవాజ్ (పీఎంఎల్-ఎన్) తరవున కుల్సూం నామినేషన్ దాఖలు చేశారు. ఎంఎంఎల్‌కు చెందిన ఖరీ యాకోబ్ షేక్ ఆమెపై పోటీకి దిగారు. ఎంఎంఎల్ ఇంకా ఎలక్షన్ కమిషన్ వద్ద రిజిస్టర్ కాకపోవడంతో ఆయన స్వతంత్ర అభ్యర్థిగా బరిలోకి దిగారు. దీంతో పాక్ ఉప ఎన్నిక రసవత్తరంగా మారింది. ఒకరిపై ఒకరు ఆరోపణలు, ప్రత్యారోపణలు చేసుకుంటూ గెలువు కోసం ప్రయత్నిస్తున్నారు. కాగా, శుక్రవారం ఎన్నిక జరగనుంది.

జాతీయ గీతం ఆలపించకుంటే చట్టపరమైన చర్యలు

- మదర్సాలను హెచ్చరించిన యూపీ ప్రభుత్వం!
- యోగి ఆదేశాల్ని ఖాతరు చేయని మదర్సాలు
- కేరళలో ఆర్ఎస్ఎస్ చీఫ్ మోహన్ భగవత్‌కు అవమానం!
- జెండా పండుగ నాడు పాక్ రేంజర్లకు స్వీట్లు
- ఆ ఊర్లో అర్ధరాత్రి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు
- బోర్డర్ పర్సనల్ మీటింగ్‌కు చైనా ఆర్మీ డుమ్మా.
- స్వాతంత్ర్య దినోత్సవం రోజున బాలికపై అత్యాచారం!

న్యూఢిల్లీ: స్వాతంత్ర్య దినోత్సవం రోజున మదర్సాలలో జాతీయ గీతాన్ని ఆలపించి, దానిని వీడియో రికార్డింగ్ చేయకుంటే చట్టపరమైన చర్యలు తప్పవని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం హెచ్చరించింది. ఈ మేరకు బరేలీ డివిజనల్ కమిషనర్ పీవీ జగన్‌మోహన్ పేర్కొన్నారు. తొలుత మనం భారతీయులమని, కులం, మతం అన్నీ తర్వాతేనని ఆయన పేర్కొన్నారు. ఇళ్లు, మసీదులు, ఆలయాల్లో జాతీయ గీతాన్ని ఆలపించడాన్ని వ్యతిరేకిస్తే కల్పించుకునే హక్కు తమకు లేదని, కానీ విద్యాసంస్థలను ప్రజా సంస్థలుగా పరిగణిస్తామని, కాబట్టి అక్కడ ప్రభుత్వ ఆదేశాలను బేఖాతరు చేస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని జగన్‌మోహన్ హెచ్చరించారు. కాగా, మదర్సాల్లో జాతీయ గీతాలాపన ఇస్లాంకు విరుద్ధమని ముస్లిం మతపెద్దలు పేర్కొన్నారు. భారత రాజ్యాంగం తమ సొంత మతానుసారం ప్రవర్తించమనే హక్కు తమకు ఇచ్చిందని, కాబట్టి అలానే ఉంటామని స్పష్టం చేశారు. దీంతో వివాదం చోటుచేసుకుంది. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్భంగా రాష్ట్రంలోని ప్రతి మదర్సాలో తప్పనిసరిగా జాతీయ గీతం ఆలపించాలన్న యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ ఆదేశాల్ని కొన్ని మదర్సాలు బేఖాతరు చేశాయి. బారెల్లీలోని బరెల్వి మదర్సాలో సుమారు 500 మంది విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో జాతీయ జెండాను ఎగురవేశారు. అయితే, వారంతా జాతీయ గీతాన్ని ఆలపించకుండా.. మహ్మద్ ఇక్బాల్ రచించిన సారే జహా సె అచ్ఛా దేశభక్తి గేయాన్ని ఆలపించారు. ఈ మొత్తం ఘటనను వీడియో చిత్రీకరణ చేయాలన్న నిబంధనను సైతం పాఠశాల యాజమాన్యం పట్టించుకోలేదు. ఈ కార్యక్రమాన్ని కవర్ చేసేందుకు వచ్చిన మీడియా ప్రతినిధుల్ని అనుమతించలేదు. స్వాతంత్ర్య వేడుకలైనా, గణతంత్ర వేడుకలైనా సంప్రదాయబద్ధంగానే మేం జాతీయ గీతాన్ని ఆలపించడంలేదు. ఇలాంటి సందర్భాల్లో మేం మా ఆచారాలనే పాటిస్తాం ఓ సీనియర్ గుమస్తా వెల్లడించారు. అయితే, ప్రభుత్వ ఫండింగ్ పొందే కొన్ని మదర్సాలలో మాత్రం ప్రభుత్వ ఆదేశాలను పాటించారు. ఆదేశాలను పట్టించుకోకపోవడంపై అధికారుల్ని ప్రశ్నించగా.. అన్ని మదర్సాలలో ప్రభుత్వ ఆదేశాలను పాటిస్తున్నట్టు విశ్వసిస్తున్నట్టు జిల్లా మైనార్టీ సంక్షేమ అధికారి జగ్‌మోహన్ సింగ్ చెప్పారు. ఎక్కువ మదర్సాలలో జాతీయ గీతాన్ని ఆలపించారని జిల్లా కలెక్టర్ రాఘవేంద్ర విక్రమ్‌సింగ్ తెలిపారు. యోగి ప్రభుత్వ ఆదేశాలను పాటించని మదర్సాలపై ఎలాంటి చర్యలు తీసుకోవాలని అంశంపై అధికారులు ఆలోచిస్తున్నారు. కేరళలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) చీఫ్ మోహన్ భగవత్‌కు అవమానం జరిగింది. భారత స్వాతంత్ర్య దినోత్సవ శుభవేళ, పాలక్కాడ్‌లో మువ్వన్నెల పతాకాన్ని ఎగురవేసేందుకు వచ్చిన ఆయన్ను అధికారులు అడ్డుకున్నారు. మోహన్ భగవత్‌ను అడ్డుకోవాలని జిల్లా కలెక్టర్ నుంచి ఆదేశాలు వచ్చినట్టు తెలుస్తోంది. ఓ పాఠశాలలో పతాకావిష్కరణ నిమిత్తం ఆయన రాగా, అప్పటికే పెద్ద ఎత్తున మోహరించిన పోలీసులు ఆయన్ను నిలువరించారు. పాఠశాలల్లో అక్కడి అధికారులు మాత్రమే జెండాలను ఎగురవేయాలని, ఆ సమయంలో ప్రజా ప్రతినిధులను అనుమతిస్తామే తప్ప, వారు జాతీయ పతాకాన్ని ఆవిష్కరించేందుకు అనర్హులని కలెక్టర్ తన ఆదేశాల్లో పేర్కొనడం గమనార్హం. తనను అడ్డుకోవడంపై మోహన్ భగవత్ తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఆయనకు మద్దతుగా స్థానిక బీజేపీ నేతలు కూడా కలవడంతో పాలక్కాడ్‌లో కొంత ఉద్రిక్తత నెలకొంది. నిత్యం ఇరుదేశాల భద్రతా దళాల గస్తీ నేపథ్యంలో గంభీర వాతావరణం ఉండే అటారీ-వాఘా సరిహద్దులో శాంతి వెల్లివిరిసింది. స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారత సరిహద్దు భద్రతా సిబ్బంది (బీఎస్ఎఫ్).. పాక్ రేంజర్లకు మిఠాయిలు పంచిపెట్టారు. ఒకరినొకరు ఆలింగనాలు, కరచాలనాలు చేసుకున్నారు. పాక్ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా సోమవారం ఆ దేశ రేంజర్లు బీఎస్ఎఫ్ జవాన్లకు స్వీట్లు పంచిపెట్టిన సంగతి తెలిసిందే. ఏటా ఈ సంప్రదాయం కొనసాగుతోంది. యావద్భారత దేశం ప్రతి ఏడాది స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఆగస్టు 15న ఉదయం ఘనంగా నిర్వహించుకుంటే బీహార్ లోని పుర్నియాలోని జెండా చౌక్ ప్రాంతంలో మాత్రం రాత్రి 12.01 నిమిషానికి జాతీయ జెండా ఎగరవేసి స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ప్రారంభిస్తారు. ఇలా విభిన్నంగా ఎందుకు నిర్వహిస్తారు? అని ప్రశ్నించేవారికి 'సంప్రదాయం' అంటూ వారు సమాధానం చెబుతారు. 1947లో ఆంగ్లేయులు భారత్‌కు స్వాతంత్ర్యం ఇచ్చినట్టు ప్రకటించగానే ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు రామేశ్వర్ ప్రసాద్ పదివేల మంది స్థానికులతో పునర్నియాలో అర్ధరాత్రి జెండా వందనం కార్యక్రమం చేపట్టారు. ఆ సంప్రదాయాన్ని ఆయన వారసులు పాటిస్తూ వచ్చారు. ఈ సంప్రదాయం ఇంత వరకు బ్రేక్ చేయలేదని వారు తెలిపారు. ఆయన మరణానంతరం ఆయన కుమార్తె సులేఖ, ఇప్పుడు ఆయన మనవడు విపుల్ ఈ సంప్రదాయాన్ని కొనసాగిస్తున్నారు. ఈ వేడుకల్లో పాల్గొనేందుకు భారీ ఎత్తున స్థానికులు ఉత్సాహం చూపడం విశేషం. స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని వాస్తవాధీన రేఖ వెంబడి లడఖ్, సిక్కిం, అరుణాచల్



ప్రదేశ్‌లలో భారత్ ప్రతి ఏడాది నిర్వహించే బోర్డర్ పర్సనల్ మీటింగ్ (బీపీఎం)కు ఈసారి చైనాకు చెందిన పీపుల్స్ లిబరేషన్ ఆర్మీ (పీఎల్ఏ) హాజరయ్యే అవకాశాలు కనిపించడం లేదు. డోక్లాం ఉద్రిక్తతల నేపథ్యంలో భారత స్వాతంత్ర్య సంబరాలకు హాజరుకాకూడదని చైనా నిర్ణయించినట్టు తెలుస్తోంది. ఆగస్టు 15న బీపీఎం పాయింట్స్ అయిన దౌలత్ బేగ్ ఓల్డీ, లడఖ్‌లోని చూషుల్, అరుణాచల్ ప్రదేశ్‌లోని బుమ్‌లా, కిబితు, సిక్కింలోని నాథులాలలో నిర్వహించే ప్రత్యేక సమావేశానికి హాజరు కావాల్సిందిగా పీఎల్ఏను ఆహ్వానించామని, అయితే అటు నుంచి ఇప్పటి వరకు ఎటువంటి స్పందన లేదని ఆర్మీ వర్గాలు తెలిపాయి. కాగా, ఆగస్టు 1న చైనా 90వ వార్షికోత్సవాలకు కూడా ఇండియన్ ఆర్మీ హాజరు కాలేదు. ఏడాదిలో ఇరు దేశాల ఆర్మీ మధ్య వివిధ బీపీఎం పాయింట్లలో ఏడెనిమిది వరకు ప్రత్యేక సమావేశాలు జరుగుతుంటాయని, అందులో భాగంగా ప్రసంగాలు, సాంస్కృతిక ప్రదర్శనలు, బహుమతులు ఇచ్చి పుచ్చుకోవడం, టీ పార్టీలు ఉంటాయని, కానీ మంగళవారం అది జరిగే అవకాశం కనిపించడం లేదని ఆర్మీ వర్గాలు పేర్కొన్నాయి. స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు దేశమంతటా జరుగుతున్న వేళ ఓ అమ్మాయి జీవితాన్ని కామాంధుడు కాటేశాడు. 71వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొనేందుకు ఉదయమే స్కూల్ కు వెళ్లి, తిరిగి ఇంటికి వస్తున్న 8వ తరగతి చదువుతున్న బాలికను 40 ఏళ్ల వ్యక్తి చండీగఢ్ లోని బిజీ రోడ్డు, సెక్టార్ 23లోని చిల్డ్రన్స్ పార్క్ లో కిడ్నాప్ చేసి, పోలీసు స్టేషన్‌కు కూతవేటు దూరానికి ఎత్తుకెళ్లి, అత్యాచారానికి పాల్పడ్డాడు. బాలిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసిన పోలీసులు, ఆమెను ఆసుపత్రికి తరలించి, దర్యాప్తు ప్రారంభించారు.

నేనేంటో చూపిస్తా : శరద్ యాదవ్



పాట్నా: తనకు మద్దతుగా నిలుస్తున్నారని ఆరోపిస్తూ, 21 మందిని జనతాదళ్ (యు) నుంచి తొలగిస్తూ, బీహార్ సీఎం నితీశ్ కుమార్ తీసుకున్న నిర్ణయాన్ని ఆ పార్టీ వ్యవస్థాపకుడు శరద్ యాదవ్ తీవ్రంగా తప్పుబట్టారు. రాజకీయం ఇప్పుడే మొదలైందని, ముందు ముందు తానేంటో చూపిస్తానని అన్నారు. రాష్ట్రంలోని మూడు జిల్లాల్లో నేను పర్యటించి వచ్చాను. వారు 21 మందిని తొలగించారు. నేను మిగతా జిల్లాలు, రాష్ట్రాల్లోనూ పర్యటిస్తాను. నన్ను కోరుకునే వారిని సస్పెండ్ చేస్తూ పోతుంటే, వారిని లెక్కపెట్టడానికి చేతి వేళ్లు నొప్పులు పుడతాయి అని తన ఫేస్ బుక్ ఖాతాలో ఓ పోస్టును పెట్టారు. జేడీ-యూ అధ్యక్షుడు వశిష్ట నారాయణ్ సింగ్ విధించిన ఈ సస్పెన్షన్లు చెల్లవని అన్నారు. ప్రజలు, పార్టీ కార్యకర్తలు తన వెంటే ఉన్నారని, నితీశ్ చర్యలతో ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వస్తోందని హెచ్చరించారు. కాగా, బీజేపీతో చేతులు కలపడం ద్వారా ప్రజా తీర్పును ఆయన దుర్వినియోగపరిచారని శరద్ యాదవ్ తీవ్ర విమర్శలు చేసిన సంగతి తెలిసిందే. కాగా, ఆఫీస్ బేరర్లలో 98 శాతం, ఎమ్మెల్యేల్లో 100 శాతం, రాష్ట్ర కమిటీల్లో 75 శాతం నితీశ్ కుమార్ వెంటే ఉన్నారని పార్టీ జనరల్ సెక్రెటరీ కేసీ త్యాగి వెల్లడించారు.

పదవీ త్యాగానికి సిద్ధమైన బ్రిటన్ రాణి



లండన్: బ్రిటన్ రాణి క్వీన్ ఎలిజబెత్ పదవీ త్యాగానికి సిద్ధమ య్యారు. తన స్థానంలో పెద్ద కుమారుడు ప్రిన్స్ చార్లెస్‌కు పట్టాభిషేకం చేయాలని నిర్ణయించినట్టు రాజమహల్ వర్గాల భోగట్టా. అయితే ఇందుకోసం మరో మూడేళ్లు పడుతుందని సమాచారం. 21 ఏళ్ల వయసులో రాణిగా పట్టాభిషిక్తురాలైన క్వీన్ ఎలిజబెత్- వయసు ప్రస్తుతం 92 ఏళ్లు. మరో మూడేళ్లు అంటే ఆమెకు 95 ఏళ్లు వచ్చాక ప్రిన్స్ చార్లెస్ పూర్తిస్థాయిలో పగ్గాలు స్వీకరించనున్నారు. తాను ఎలా పరిపాలించానో తన తర్వాత పరిపాలన కూడా అలాగే ఉండాలన్నదే రాణి అభిప్రాయమని రాయల్ హౌస్‌హోల్డ్ మాజీ సీనియర్ సభ్యుడు ఒకరు తెలిపారు. కాగా, ప్రిన్స్ వేల్స్ హ్యారీ ఇప్పటికే ప్రపంచవ్యాప్తంగా జరుగుతున్న అధికారిక కార్యక్రమాల్లో తన తల్లి తరవున పాల్గొంటున్నారు. ఇటీవల కామన్‌వెల్త్ దేశాలైన న్యూజిలాండ్, ఆస్ట్రేలియాలో పర్యటించారు. అంతకుముందు కెనడా సందర్శించారు. పర్షియన్ గల్ఫ్ అయితే ప్రిన్స్‌ను అధికారికంగానే రాజుగా గుర్తించింది.

ట్రంప్‌కు తాలిబాన్ బహిరంగ లేఖ



న్యూయార్క్: అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌కు ముస్లిం తీవ్రవాద సంస్థ తాలిబాన్ బహిరంగ లేఖ రాసింది. అఫ్ఘానిస్తాన్‌లో తిష్టవేసిన అమెరికా బలగాలను వెంటనే వెనక్కి తీసుకోవాలని కోరింది. గత పదహారేళ్లుగా అమెరికా బలగాలు అఫ్ఘానిస్తాన్‌లో కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయి. ఇంగ్లీషులో 1600 పదాలతో సుదీర్ఘంగా రాసిన ఆ లేఖను మంగళవారం తాలిబాన్ నాయకత్వం పత్రికలకు విడుదల చేసింది. గత అమెరికా అధ్యక్షులు అఫ్ఘానిస్తాన్ విషయంలో చేసిన పొరపాట్లను, తీసుకున్న నిర్ణయాలను పునస్సమీక్షిస్తామనటం ద్వారా తప్పిదాలను అంగీకరించినట్లయిందని తాలిబాన్ అధికార ప్రతినిధి జబీబుల్లా ముజాహిద్ ఆ లేఖలో పేర్కొన్నారు. అఫ్ఘానిస్తాన్‌లోని బలగాల ఉపసంహరింపు విషయంలో ట్రంప్ ఏకపక్షంగా వ్యవహరించలేనప్పటికీ బలగాల పెంపు నిర్ణయాన్ని వాయిదా వేసుకోవటమో లేక ఉపసంహరించడమో చేయాలని కోరారు.

రేప్ అంటే ఆత్మనూ నాశనం చేయడమే!



న్యూఢిల్లీ: ఓ బావ తన సొంత మరదలిపై అత్యాచారానికి పాల్పడిన కేసు వి చారణ సందర్భంగా ఢిల్లీ సెషన్స్ కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. అత్యాచారం అంటే కేవలం శరీరానికి సంబంధించిన విషయం కాదని, ఓ నిస్సహాయురాలైన మహిళ ఆత్మను నాశనం చేయడమేనని పేర్కొంది. 2016 మార్చి 26న జరిగిన ఈ అత్యాచార ఘటనను విచారించిన న్యాయమూర్తి సంజీవ్ జైన్ తన తీర్పును వెలువరిస్తూ, ఇది కేవలం శరీరంపై దాడి కాదని, బాధితురాలి వ్యక్తిత్వాన్ని, ఆత్మనూ చెరచడమేనని వ్యాఖ్యానించారు. నిందితుడికి ఏడేళ్ల కఠిన కారాగార శిక్షతో పాటు రూ. 20 వేల జరిమానాను విధించారు. తనను అన్యాయంగా ఇరికిం చారన్న నిందితుడి వాదనను కొట్టి పారేసిన న్యాయమూర్తి, సంప్రదాయ సమా జంలోని ఏ యువతి కూడా తాను అత్యాచారానికి గురయ్యానన్న తప్పుడు ఫి ర్యాదులు ఇవ్వబోదని వ్యాఖ్యానించారు.

సాధనా రహస్యాలపై ఆర్ట్ ఆఫ్ లివింగ్ శిక్షణ

బెంగళూరు: సంతోషంగా జీవించాలంటే అనుసరించాల్సిన మార్గాలపై ఆర్ట్ ఆఫ్ లివింగ్ వ్యవస్థాపకుడు రవిశంకర్ శిక్షణ ఇవ్వనున్నారు. ఈ విషయాన్ని సమన్వయకర్త దుర్గాజీ ఓ ప్రకటనలో తెలిపారు. ఈ నెల 18 నుంచి 20వ తేదీ వరకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు చెప్పారు. మానసిన ఒత్తిళ్లను అధిగమించి సంతోషంగా ఉండటానికి చేయాల్సిన సాధన రహస్యాలను రవిశంకర్ తెలియజేస్తారని చెప్పారు. అయితే, దేశ వ్యాప్తంగా 2,100 ప్రాంతాల్లో వెబ్ కాస్టింగ్ ద్వారా ఈ శిక్షణా కార్యక్రమాలను ప్రసారం చేయనున్నట్టు చెప్పారు. వంద ప్రాంతాల్లో ఈ సదుపాయం కల్పిస్తున్నామని చెప్పారు.

మిస్టరీగా గ్యాంగ్‌స్టర్ పరారీ

ముంబై: గ్యాంగ్‌స్టర్ పరారీ ఘటనపై విచారణలో విస్తుగొలిపే వాస్తవాలు వెలుగు చూశాయి. నిందితుడికి గస్తీగా ఉన్న ఇద్దరు పోలీసులు.. అతనికి భార్యతో హోటల్ గదిలో ఏకాంతంగా గడిపే అవకాశం ఇవ్వడంతో పాటు లక్ష రూపాయల ముడుపులు అందుకున్నారు. దీంతో జైలు నుంచి హోటల్‌కు చేరుకున్న నిందితుడు.. హోటల్ బయట కాపలాగా ఉన్న పోలీసుల కళ్లుగప్పి.. కిటికీలోంచి దూకి పరారయ్యాడు. ఓ ఆస్తి వివాదంలో సిడ్కో ఉద్యోగిని కిడ్నాప్ చేసి హత్య చేసిన కేసులో 2013లో గ్యాంగ్‌స్టర్ హనుమాన్ పాటిల్‌ను అరెస్ట్ చేసి తలోజా జైలుకు తరలించారు. అదే ఏడాది ఫిబ్రవరి 11న వైద్య పరీక్షల నిమిత్తం పాటిల్‌ను జేజే ఆస్పత్రికి తీసుకువచ్చారు. మందులు కొనుగోలు చేయాలనే సాకుతో తన పరారీ ప్లాన్‌ను అమలు చేశాడు. దీనిపై నవీముంబయి ఎస్కార్ట్ టీమ్ జేజే మార్గ్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. జేజే మార్గ్ పోలీసుల దర్యాప్తులోనే దిమ్మతిరిగే విషయాలు వెల్లడయ్యాయి. పాటిల్‌ను యూపీలో గత నెలలో పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పాటిల్‌ను ప్రశ్నించగా ఎస్కార్ట్ బృందంలో కొందరు పోలీసులు తన అదృశ్యానికి సహకరించిన తీరు వెల్లడైంది. మందులు కొనుగోలు చేసేందుకు అనుమతించాలని జేజే ఆస్పత్రి వద్ద పోలీస్ అధికారిని పాటిల్ కోరగా, ఇద్దరు ఎస్కార్ట్ సిబ్బందిని పాటిల్ వెంట ఇచ్చి పంపారు. అయితే పాటిల్, ఆయన భార్య మోనాలిని సిబ్బంది నేరుగా బ్రైట్‌వే హోటల్ రూమ్‌కు తీసుకువెళ్లారు. భర్తతో తాను కొద్దిసేపు ఏకాంతంగా గడిపేందుకు



అనుమతించాలని మోనాలి కోరడంతో దాదాపు మూడు గంటల పాటు వారిని ఒకే రూమ్‌లో ఉండేందుకు కానిస్టేబుల్స్ అనుమతించారు. ఆ తర్వాత రూమ్ డోర్‌ను ప్రెస్ చేసిన కానిస్టేబుల్‌కు రూమ్‌లో మోనాలి ఒక్కరే కనిపించడంతో ఎస్కార్ట్ బృందం షాక్‌కు గురైంది.

గాఢ నిద్రతో మెదడుకు కొత్త శక్తి

న్యూయార్క్: గాఢ నిద్ర తర్వాత మెదడు కొత్త శక్తిని సంతరించుకుంటుందని తాజా అధ్యయనంలో వెల్లడైంది. కాలిఫోర్నియా యూనివర్శిటీకి చెందిన ఎన్ఆర్ఐ శాస్త్రవేత్త కరునేశ్ గంగూలీ పరిశోధనలో ఈ విషయం తేలింది. కంటి కదలికలు లేని ఎన్ఆర్ఈఎమ్ (నాన్ ర్యాపిడ్ ఐ మూవ్ మెంట్) నిద్ర తర్వాత మెదడు పనితీరు అంతకుముందు కంటే ఎంతో మెరుగ్గా ఉంటుందని వెల్లడైంది. బ్రెయిన్ మెషీన్ ఇంటర్ ఫేజ్ (బీఎమ్ఐ) ద్వారా గాఢ నిద్ర తర్వాత మెదడు పనితీరును విశ్లేషించారు. గాఢనిద్రలో మెదడు, నాడీ కణాలు పూర్తిగా విశ్రాంతి తీసుకుంటాయని, తద్వారా నిద్ర లేచే సమయానికి కొత్త శక్తిని సంపాదించుకుని, ప్రభావవంతంగా పని చేస్తుందని ఆ పరిశోధనలో తేలింది.

తమిళ సినీ నటుడు కన్నుమూత!



చెన్నై:తమిళ చిత్ర పరిశ్రమకు సుపరిచితుడైన సీనియర్ నటుడు షణ్ముగ సుందరం మంగళవారం ఉదయం కన్నుమూశారు. ఆయన వయసు 77 సంవత్సరాలు. గత కొంత కాలంగా అనారోగ్యంతో బాధపడుతున్న ఆయన ఈ ఉదయం చెన్నై, సాలిగ్రామంలోని ఇంట్లో కన్నుమూసినట్టు బంధువులు తెలిపారు. తమిళ నాటకాల్లో హిట్లర్ పాత్రకు పెట్టింది పేరైన ఆయన్ను సినీ పరిశ్రమకు శివాజీ గణేషన్ పరిచయం చేశారు. 1963లో 'రథ తిలగం'తో పరిచయమైన ఆయన, వందలాది చిత్రాల్లో నటించి స్టార్ ఇమేజ్ ని సొంతం చేసుకున్నారు. శింబు హీరోగా రిలీజ్ అయిన 'అన్బనవన్ అసరధవన్ అదంగధవన్' (ఏఏఏ) ఆయన నటించిన చివరి చిత్రం. షణ్ముగ సుందరం మృతి పట్ల పలువురు తమిళ చిత్ర ప్రముఖులు సంతాపాన్ని తెలిపారు.

బెంబేలెత్తిపోతున్న గువాం ద్వీపవాసులు

- బయటపడిన కిమ్ జాంగ్ ఉన్ ఫోటోలు
- గువాం ద్వీపాన్ని లక్ష్యం చేసుకున్నారన్న వాస్తవమట!
- గువాం ద్వీప శాటిలైట్ చిత్రాలతో పాటు మరో ఫోటోలో ఒక స్కెచ్
- దాడి చేయడానికి ప్రయాణించాల్సిన మార్గంగా కిమ్ సూచించారు

న్యూఢిల్లీ: గువాం ద్వీపంపై దాడికి దిగుతాం అంటూ ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జాంగ్ ఉన్ చేసిన ప్రకటనలను అమెరికా తీవ్రంగా పరిగణించినప్పటికీ ప్రపంచ దేశాలకు మాత్రం కిమ్ అన్నంత పనీ చేస్తాడా? అన్న అనుమానాలు ఉన్నాయి. ఈ నేపథ్యంలో తాజాగా బయటపడ్డ ఫోటోలు అందరి అనుమానాలు తీర్చేశాయి. ఉత్తరకొరియా అధ్యక్షుడు కిమ్ జాంగ్ ఉన్ గువాం ద్వీపాన్ని లక్ష్యం చేసుకున్నారన్న వాస్తవం ఆ ఫోటోలను చూస్తే స్పష్టమవుతోంది. ఎందుకంటే కిమ్ కూర్చున్న రూంలో ఆయన వెనుక ఉన్న ఫోటోలన్నీ గువామ్ ద్వీపానికి సంబంధించినవి కావడం విశేషం. అంతేకాకుండా గువామ్ ద్వీప శాటిలైట్ చిత్రాలతో పాటు మరో ఫోటోలో ఒక స్కెచ్ గీసి ఉంది. జపాన్ మీదుగా గువామ్ వరకు ఓ రేఖను కిమ్ గీశారు. ఆ రేఖను దాడి చేయడానికి ప్రయాణించాల్సిన మార్గంగా కిమ్ సూచించారని నిపుణులు విశ్లేషిస్తున్నారు. మొత్తం నాలుగు క్షిపణులతో చారిత్రాత్మక దాడి చేయాలని ఆయన భావించారని, కానీ చివరి క్షణంలో నిలిపివేశారని ఈ ఫోటోలను విశ్లేషించిన నిపుణులు పేర్కొంటున్నారు. ఉత్తరకొరియాపై అమెరికా స్పందనలో ఏమాత్రం తేడా వచ్చినా దాడికి దిగాలని కిమ్ భావించారని అమెరికా అధికారులు సమర్పించిన నివేదిక చెబుతోంది. ఈ క్రమంలో గువాం




ద్వీపంలోని అమెరికాకు చెందిన అండర్సన్ ఎయిర్ ఫోర్స్ బేస్ శాటిలైట్ చిత్రం పక్కన కిమ్ జాంగ్ ఉన్ కూర్చున్న ఫోటో విడుదల కావడంతో అమెరికాలో ఆందోళన నెలకొంది. చైనా మాటలు తేనె పూసిన కత్తులని అమెరికా అధీనంలోని గువాం దీవి గవర్నర్ ఎడీ బజా కాల్వోతో అన్నారు. ఉత్తరకొరియా గువాం దీవిపై దాడి చేస్తామని హెచ్చరించిన నేపథ్యంలో ప్రజలెవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆయన స్పష్టం చేశారు. ఐక్యరాజ్యసమితి ఆంక్షల నేపథ్యంలో ఉత్తరకొరియా కుదేలైపోయిందని ఆయన చెప్పారు. అంతేకాకుండా, అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తనకు ఫోన్ చేసి 'మీ రక్షణకు నాది భరోసా. వెయ్యిశాతం మీరు సురక్షితంగా ఉంటారు. ఎవ్వరూ ఆందోళన చెందాల్సిన పని లేదు. ఇది నేను మీకిస్తున్న మాట' అని చెప్పారని ఆయన తెలిపారు. ఉత్తరకొరియా న్యూక్లియర్ మిస్సైల్స్ ప్రయోగించినా వాటిని నిర్వీర్యం చేయగల సామర్థ్యం తమ వద్ద ఉందని ఆయన చెప్పారని అన్నారు. ఉత్తరకొరియాకు సహకరిస్తున్న చైనా బ్యాంకులను అమెరికాలో రద్దు చేయాలని అధ్యక్షుడు ట్రంప్‌కు ఆయన సూచించారు. అమెరికాలో కార్యకలాపాలు కొనసాగిస్తూ పరోక్షంగా ఉత్తరకొరియాకు మేలు చేసేలా చైనా బ్యాంకులు వ్యవహరిస్తున్నాయని ఆరోపించిన ఆయన, వాటి కార్యకలాపాలు కూడా నిలిపేస్తే ఉత్తరకొరియా కాళ్లబేరానికి వస్తుందని ఆయన ధీమాగా చెప్పారు.

పొరపాటు హెచ్చరికలు.. జనం పరుగులు!

రేడియో స్టేషన్లు చేసిన తప్పిదం గ్వామ్ దీప వాసులను భయాందోళనలకు గురి చేసింది. ఉత్తర కొరియా హెచ్చరికల నేపథ్యంలో ఎప్పుడు ఏం జరుగుతుందోనన్న భయంతో బతుకుతున్న ఇక్కడి ప్రజలకు ఆయా స్టేషన్లు జారీ చేసిన అత్యవసర హెచ్చరికలు.. వారిని పరుగులు పెట్టించేలా చేశాయి. అలాంటిదేమీ లేదని, పొరపాటున జరిగాయని తెలీడంతో వూపిరి పీల్చుకున్నారు. అమెరికా అధీనంలోని గ్వామ్ ద్వీపంపై దాడి చేస్తామని ఉత్తర కొరియా హెచ్చరించిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో స్థానిక కాలమానం ప్రకారం మంగళవారం ఉదయం 12.25 గంటలకు రెండు రేడియో స్టేషన్ల నుంచి హెచ్చరికలు వెలువడ్డాయి. దాడులు పొంచి ఉన్నాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలన్నది వాటి సారాంశం. ఉత్తర కొరియా వ్యాఖ్యల నేపథ్యంలో తాజా హెచ్చరికలు వెలువడడంతో ప్రజలు ఒక్కసారిగా భయాందోళనలకు గురయ్యారు. పలువురు వెంటనే పోలీస్‌స్టేషన్లకు ఫోన్ విషయం తెలియజేశారు. పొరపాటున అలా జరిగిందని తెలీడంతో వూపిరి పీల్చుకున్నారు. మానవ తప్పిదం వల్ల అలా జరిగిందని, ఇంకోసారి అలా జరగకుండా చూసుకుంటామని భద్రతా అధికారులు స్పష్టంచేశారు. మరోవెపు, ఇప్పట్లో దాడి చేసే అవకాశాలు లేవని ఉత్తర కొరియా అధికారిక మీడియా కొరియన్ సెంట్రల్ న్యూస్ ఏజెన్సీ (కేసీఎన్ఏ) పేర్కొంది. దాడి గురించి ప్రణాళికలు రచించిన మాట వాస్తవమే అయినప్పటికీ.. ఇప్పటికిప్పుడు దాడి చేసే ఉద్దేశం కిమ్‌కు లేదని తెలిపింది.

చిట్కాలతో మతిమరుపు దూరం



ఒట్టావా: మతిమరుపుతో ఇబ్బంది పడుతున్నారా? ఏదైనా పని చేయాలనుకుని మర్చిపోతున్నారా? లేదా ఇంటి నుంచి బయటకు వెళ్లేటప్పుడు తీసుకెళ్లాల్సిన ముఖ్యమైన వస్తువులు మర్చిపోతున్నారా? ఇలాంటి మతిమరుపుకు కెనడాలోని రాట్ మన్ పరిశోధనా సంస్థ శాస్త్రవేత్తలు పరిష్కారం సూచిస్తున్నారు. చిన్న చిట్కాతో దీనిని పరిష్కరించవచ్చని వారు చెబుతున్నారు. రెండు వస్తువులను అనుసంధానించడం ద్వారా మతిమరుపుకు చెక్ చెప్పవచ్చని వారు సూచిస్తున్నారు. ఉదాహరణకు గొడుగును బయటకు తీసుకెళ్లాలనుకుంటే దానిని గుర్తుంచుకునేందుకు బయటకు వెళ్లే సమయంలో చేసే పనికి దానిని అనుసంధానించాలని చెబుతున్నారు. అంటే గొడుగును తలుపు గడియకు తగిలించాలని చెబుతున్నారు. ఆ గడియ వేస్తే కానీ తాళం వేయడానికి వీలు కాదు కనుక గడియకు ఉన్న గొడుగును చూడడం, దానితో మర్చిపోకుండా దానిని తీసుకెళ్లడం జరుగుతుందని వారు చెబుతున్నారు. అలాగే ఏదైన వస్తువు తీసుకెళ్లాలనుకుంటే వాటిని వస్తువులతో అనుసంధానం చేయాలని సూచిస్తున్నారు.

రామేశ్వరం తీరంలోని పడవపై పాక్ జెండా

చెన్నై:తమిళనాడు రాష్ట్రంలోని రామేశ్వరం తీరంలోని ఓ పడవపై పాక్ జెండా ఉండటం కలకలం రేపుతోంది. ఈ విషయమై హోం శాఖ అధికారులు ఆరా తీస్తున్నారు. ఉస్మాన్ అనే జాలరికి చెందిన పడవపై పాక్ జెండా ఎగురుతుండటం గమనించిన కొందరు జాలర్లు, ఈ విషయమై అధికారులకు సమాచారం అందించారు. ఈ నేపథ్యంలో ఉస్మాన్ ను అదుపులోకి తీసుకుని అధికారులు విచారణ చేపట్టారు. పడవపైకి జెండా ఎలా వచ్చిందనే విషయంపైన, ఉస్మాన్ కు ఉగ్రవాదులతో ఏమైనా సంబంధాలు ఉన్నాయా? అనే విషయంపైన అధికారులు ప్రశ్నిస్తున్నారు. కాగా, భారత స్వాతంత్ర్య దినోత్సవం నేపథ్యంలో ఉగ్రవాదులు కుట్ర పన్నే అవకాశం ఉందని నిఘా వర్గాలు హెచ్చరికలు జారీ చేశాయి. ఈ క్రమంలో తమిళనాడులోని కన్యాకుమారి, రామేశ్వరం, పాంబన తదితర సముద్ర తీర ప్రాంతాల్లో కోస్ట్ గార్డ్ దళాలు ప్రత్యేక గస్తీని చేపట్టాయి.

'ధోని ఎంపికను సమర్థించుకున్న ఎమ్మెస్కే'



న్యూఢిల్లీ : శ్రీలంకతో ఐదు వన్డేల సిరీస్‌కు భారత మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనిని ఎంపికచేయడాన్ని చీఫ్ సెలక్టర్ ఎంఎస్‌కే ప్రసాద్ సమర్థించుకున్నాడు. అతని ఎంపికలో ఎటువంటి తప్పు జరగలేదనే అంతా తెలుసుకోవాలన్నాడు. ధోనిని ఆటోమేటిక్ ఛాయిస్‌గా ఎంపిక చేశారంటూ కొందరు విమర్శించడంతో ఎంఎస్‌కే ఘాటుగా స్పందించాడు. 'ధోని ఎంపిక ఆటోమేటిక్ ఛాయిస్ కాదు. 2019 వన్డే వరల్డ్ కప్‌ను దృష్టిలో పెట్టుకునే మా సెలక్షన్ జరిగింది. ధోనిని ఎంచుకునే విషయంలో టెన్నిస్ దిగ్గజం ఆంద్రీ ఆగస్సీ గణాంకాలపై చర్చించాం. ఆగస్సీ కెరీర్ 30 ఏళ్ల దాటిన తరువాత ప్రారంభమైంది. అతని కెరీర్ చివరి దశలో ఎన్నో టైటిల్స్ గెలిచి స్ఫూర్తివంతంగా నిలిచాడు. ప్రస్తుతం ధోనిని ఆటోమేటిక్ ఛాయిస్‌గా ఎంపిక చేయలేదు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకునే అతని ఎంపిక జరిగింది. రాబోవు మ్యాచ్‌ల్లో అతను ఎలా ఆడతాడో చూడండి. ఇక రిషబ్ పంత్ కు ట్వంటీ 20ల్లో ఛాన్స్ ఇవ్వాలనుకుంటున్నాం. హార్దిక్ పాండ్యాను కూడా ఇలానే తొలుత ఎంపిక చేశాం. రిషబ్ పంత్ విషయంలో అలానే జరుగుతుంది. అంతేకానీ ధోని ఎంపికను తప్పుపట్టడం సరికాదు'అని ఎంఎస్‌కే అన్నాడు.



జయహే



- క్యాండీలో కోహ్లీసేన దేశభక్తి
- జెండా ఎగురవేసి జాతీయ గీతాలపన చేసి...


క్యాండీ : మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌ను వారి సొంతగడ్డపైనే శ్రీలంకను చిత్తుచేసి 3-0తో కైవసం చేసుకున్న టీమిండియా మంగళవారం నాడు 71వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంది. చివరి టెస్టు గెలిచిన క్యాండీలోనే బీసీసీఐ జెండా పండుగ ఏర్పాట్లు చేసింది. 15 మంది ఆటగాళ్లు, అక్కడికి వచ్చిన వారి కుటుంబ సభ్యులు, సహాయక సిబ్బంది తెలుపు రంగు దుస్తుల్లో వరుసగా నిలబడ్డారు. సారథి విరాట్ కోహ్లీ, కోచ్ రవిశాస్త్రి త్రివర్ణ పతాకాన్ని ఎగరవేశారు. ఆ తర్వాత జాతీయ గీతం జనగణమనను ఆలపించారు. పతాకావిష్కరణ వీడియోను బీసీసీఐ ట్విటర్ ద్వారా పంచుకొంది.

భారతీయులకు అఫ్రీది సందేశం



కరాచీ : పాకిస్థాన్ క్రికెట్ జట్టు మాజీ కెప్టెన్ షాహిద్ అఫ్రీది భారతీయులకు సోషల్‌మీడియా వేదికగా ఓ సందేశం ఇచ్చారు. మంగళవారం నాటి స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా భారత ప్రజలకు ఆయన శుభాకాంక్షలు చెబుతూ.. "పొరుగు దేశ ప్రజలను మార్చలేం. మనం శాంతి, ప్రేమ, ఓర్పు దిశలుగా అడుగులేద్దాం. మానవత్వాన్ని పెంపొందించుకుంటూనే ఉండాలి"అని ట్వీట్ చేశారు. అఫ్రీది ట్వీట్ పెట్టిన కొద్దిసేపటికే ఆయన అభిమానులు, పాక్ నెటిజన్లు కూడా భారత్‌కు స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు చెబుతూ కామెంట్లు పెట్టడం విశేషం. ఇందుకు పలువురు భారతీయ నెటిజన్లు స్పందిస్తూ వారికి ధన్యవాదాలు తెలిపారు.

ఎట్టి పరిస్థితుల్లోనూ తిరిగి రాను : బోల్ట్



లండన్ : వీడ్కోలు పరుగును విషాదంగా ముగించిన పరుగుల మిషన్ ఉసేన్ బోల్ట్ తన రిటైర్మెంట్ నిర్ణయంపై మరోసారి స్పందించాడు. ఎట్టి పరిస్థితుల్లోనూ వెనక్కి తీసుకునే ప్రసక్తే లేదని స్పష్టం చేశాడు. "మళ్లీ బరిలోకి దిగను. రిటైర్డ్ అయ్యాక తిరిగి బరిలోకి దిగిన చాలా మందిని నేను చూశాను. తిరిగొచ్చాక వాళ్లు తమ స్థాయిని కోల్పోయి అభాసుపాలయ్యిన వారినీ గమనించాను. అలాంటి వాళ్ల జాబితాలో నేను ఉండబోను".అని బోల్ట్ అన్నాడు. ఈ చాంపియన్‌షిప్‌లో తన విజయవంతమైన కెరీర్‌ను మోయలేని భారంతో ముగించిన మాట వాస్తవమేనని అతను అంగీకరించాడు. తనతో ఒకరు బాక్సింగ్ దిగ్గజం మొహమ్మద్ అలీ కూడా చివరి బౌట్‌లో ఓడాడు. కాబట్టి తీవ్రంగా ఆలోచించకు అని చెప్పడం ఎంతో కదిలించిందని బోల్ట్ అన్నాడు. తన భవిష్యత్ కార్యచరణపై మాట్లాడుతూ క్రీడలకు అంబాసిడర్‌గా కొనసాగేందుకు సుముఖత వ్యక్తం చేశాడు. దీనిపై ఐఏఏఎఫ్ అధ్యక్షుడు సెబాస్టియన్ కోతో తన సిబ్బంది చర్చలు జరుపుతున్నారన్నాడు. జమైకన్ కోచింగ్ బృందంలో సహాయ పాత్ర పోషించేందుకు సిద్ధమన్నాడు. 30 ఏళ్ల బోల్ట్ తనకు 50 ఏళ్లు వచ్చేసరికి ఎలా ఉంటాడో కూడా వివరించాడు. ప్రత్యేకించి ఏ ఆలోచనా లేదు... కానీ పెళ్లి చేసుకొని ముగ్గురు పిల్లల్ని కనాలి. అయితే వారిని స్ప్రింట్‌వైపు తీసుకొస్తానో లేదో తెలీదు. అందరి తల్లిదండ్రుల్లా నా ఆలోచనల్ని బలవంతంగా వాళ్లపై రుద్దను అని అన్నాడు. ఇక మీ తక్షణ లక్ష్యాలేంటి అన్న ప్రశ్నకు పార్టీ చేసుకోవడం, తాగడం, తిరగడం అని నవ్వుతూ బదులిచ్చాడు. పోటీల చివరిరోజు బోల్ట్ లండన్ ఒలింపిక్ స్టేడియం మొత్తం కలియదిరిగి అభిమానులకు అభివాదం చేశాడు. తాను పరుగెత్తిన ట్రాక్‌ను ముద్దాడాడు. చిన్నారులతో కలిసి ఫొటోలు దిగాడు. ఈ సందర్భంగా 2012 ఒలింపిక్స్‌లో ఇదే వేదికపై మూడు స్వర్ణాలు గెలిచిన బోల్ట్‌కు ఆ ట్రాక్‌లోని భాగాన్ని మెమెంటోగా లండన్ మేయర్ సాదిక్ ఖాన్, ఐఏఏఎఫ్ అధ్యక్షుడు సెబాస్టియన్ కో అందజేశారు.

దుబాయ్‌లో కొత్త క్రికెట్ అకాడమీ

ప్రణాళికలు సిద్ధం చేసుకుంటున్న అశ్విన్!



దుబాయ్ : టీమిండియా స్టార్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ దుబాయ్‌లో క్రికెట్ అకాడమీ ఏర్పాటు చేసే యోచనలో ఉన్నట్టు వార్తలొస్తున్నాయ్. చెన్నైలో జెన్ నెక్ట్స్ క్రికెట్ అకాడమీ అండ్ కింగ్స్ పేరుతో ఓ శిక్షణ కేంద్రాన్ని నిర్వహిస్తున్న అశ్విన్ త్వరలోనే దుబాయ్‌లోనూ క్రికెట్ అకాడమీని స్థాపించాలని ప్రణాళిక రచిస్తున్నట్టు తెలుస్తోంది. శ్రీలంకతో ఇటీవల మూడు టెస్టుల సిరీస్ ముగియడంతో సెలక్టర్లు అతడికి విశ్రాంతి ఇచ్చారు. ఈ సిరీస్‌లో అశ్విన్ 18 వికెట్లు తీశాడు. విశ్రాంతి రూపంలో చేతిలో బోలెడంత సమయం ఉండడంతో అశ్విన్ ప్రస్తుతం దుబాయ్‌లో అకాడమీ నెలకొల్పేందుకు కావాల్సిన ఏర్పాట్లలో పడినట్టు తెలుస్తోంది.

కౌంటీలో అశ్విన్

భారత మేటి ఆఫ్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ ఇంగ్లాండ్‌లో జరిగే కౌంటీ క్రికెట్ చాంపియన్‌షిప్‌లో తొలిసారి ఆడనున్నాడు. అతను వొర్సెస్టర్‌షైర్ జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తాడు. శ్రీలంకతో టెస్టు సిరీస్ ముగియడంతో చతేశ్వర్ పుజారా కౌంటీల్లో నాటింగ్‌హమ్‌షైర్ జట్టు తరఫున మళ్లీ ఆడేందుకు వెళ్లనున్నాడు. అశ్విన్‌కు కూడా మేము అనుమతి ఇచ్చాం. వచ్చే ఏడాది ఇంగ్లాండ్‌లో భారత జట్టు ఐదు టెస్టులు ఆడనుంది. కౌంటీల్లో ఆడటం ద్వారా అక్కడి పరిస్థితులపై వీరిద్దరికీ అవగాహన ఏర్పడుతుంది అని బీసీసీఐ సెలక్షన్ కమిటీ చైర్మన్ ఎమ్మెస్కే ప్రసాద్ తెలిపారు.

కోహ్లీ కొత్త రికార్డు!

- ధోనీని దాటేసి, గంగూలీ రికార్డుపై దృష్టి
- శ్రీలంకతో టెస్టు సిరీస్‌తో ఘనత సొంతం



పల్లెకెలె : కెప్టెన్‌గా బాధ్యతలు స్వీకరించిన అతి తక్కువ సమయంలోనే ఎన్నో రికార్డులను తన ఖాతాలో వేసుకున్న టీమిండియా కెప్టెన్ విరాట్ కోహ్లీ... లంకేయులతో టెస్టు సిరీస్‌ను క్లీన్ స్వీప్ చేయడం ద్వారా మరో ఘనతను తన ఖాతాలో వేసుకున్నాడు. విదేశాల్లో అత్యధిక టెస్టు విజయాలు సాధించిన రెండో భారత కెప్టెన్‌గా కోహ్లీ నిలిచాడు. 85 ఏళ్ల సుదీర్ఘ భారత టెస్ట్ క్రికెట్ చరిత్రలో మరెవరూ సాధించని రికార్డును కోహ్లీ జట్టు సొంతం చేసుకోగా, శ్రీలంకపై విజయం భారత కెప్టెన్‌గా కోహ్లీకి ఏడో విదేశీ టెస్టు విజయం. అయితే ఇక్కడ భారత మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనిని కోహ్లీ అధిగమించడంతో పాటు గంగూలీ పేరిట ఉన్న మరో రికార్డుపై దృష్టి పెట్టాడు. గతంలో ధోని ఆరు విదేశీ టెస్టు విజయాల్ని సాధించగా, ఆ రికార్డును విరాట్ ఇప్పటికే సవరించాడు. కాగా, విదేశాల్లో అత్యధిక టెస్టు విజయాలు సాధించిన భారత కెప్టెన్‌గా ఘనత సౌరవ్ గంగూలీ పేరిట ఉంది. గంగూలీ తన కెరీర్‌లో 11 విదేశీ టెస్టు విజయాల్ని సాధించాడు. భారత కెప్టెన్‌గా గంగూలీ 49 టెస్టులకు సారథ్యం వహించగా, ధోని 60 టెస్టులకు కెప్టెన్‌గా వ్యవహరించాడు. కాగా కోహ్లీ ఇప్పటివరకూ 29 టెస్టులకు సారథిగా చేశాడు. లంకేయులతో మూడో టెస్టులో భారత ఇన్నింగ్స్ 171 పరుగుల తేడాతో విజయం సాధించిన సంగతి తెలిసిందే. తద్వారా విదేశాల్లో మూడు... అంతకంటే ఎక్కువ టెస్టుల సిరీస్‌ను తొలిసారి గెలిచిన భారత జట్టుగా విరాట్ అండ్ కో నిలిచింది.

పాండ్యా నుంచి శతకం ఊహించలేదు

శ్రీలంకతో చివరి టెస్ట్‌లో పాండ్యా ద్వారా శతకం తాము ఊహించలేదని అతడి తండ్రి హిమాన్షు పేర్కొన్నారు. కెరీర్‌లో ఇప్పటి వరకు 29 ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు ఆడిన పాండ్యా ఆరుసార్లు అర్ధ శతకం నమోదు చేసినా... సెంచరీ మాత్రం చేయలేకపోయాడు. శ్రీలంకతో సిరీస్‌లో భాగంగా గాలెలో జరిగిన తొలి మ్యాచ్‌తో టెస్టుల్లోకి అరంగేట్రం చేసిన పాండ్యా ఆ టెస్ట్‌లో అర్ధ శతకం నమోదు చేశాడు. మూడో టెస్టులో సెంచరీ బాదాడు. తన కెరీర్ మొదట్లోనే పాండ్యా సంచరీ చేస్తాడని తాము ఊహించలేదని హిమాన్షు ఆనందం వ్యక్తం చేశారు. పల్లెకెలె టెస్ట్‌లో పాండ్యా రెచ్చిపోతుంటే టీవీలో చూస్తున్న తమకు ఎంతో ఆనందం కలిగిందన్నారు.సెంచరీ అనంతరం ఇంట్లో పండుగ వాతావరణం నెలకొందని ఈ సందర్భంగా హిమాన్షు అన్నారు.

మరిన్ని సవాళ్లు ఉంటాయి : గవాస్కర్

సొంతగడ్డపై భారత్‌తో టెస్టు సిరీస్‌లో శ్రీలంక తేలిపోవడంతో టీమిండియా తన విజయాన్ని లాంఛనంగా పూర్తి చేసింది. ఈ నేపథ్యంలోనే భారత క్రికెట్ చరిత్రలో విదేశీ గడ్డపై తొలిసారి ఓ టెస్టు సిరీస్‌ను క్లీన్‌స్వీప్ చేసింది. 1968లో న్యూజిలాండ్ పర్యటనలో భారత్ మూడు టెస్టులు గెలిచింది. అయితే అది నాలుగు టెస్టుల సిరీస్ కావడంతో కివీస్ ఓ మ్యాచ్‌లో నెగ్గింది. లంక తొలి ఇన్నింగ్స్‌ను కుల్దీప్ యాదవ్ దెబ్బతీస్తే... రెండో ఇన్నింగ్స్ అశ్విన్ మాయాజాలానికి కుప్పకూలింది. అతనికి సీమర్ మొహమ్మద్ షమీ అండ లభించింది. లంక బ్యాట్స్‌మెన్ భారత బౌలర్లను పెద్దగా ఇబ్బంది పెట్టలేదు. పేలవమైన ప్రదర్శననే కొనసాగించారు. ఒక్క కరుణరత్నే మినహా మిగతా బ్యాట్స్‌మెన్ ఎవరూ టెస్టుకు సరిపోయే ఇన్నింగ్సే ఆడలేదు. కెప్టెన్ దినేశ్ చండిమాల్, మాజీ సారథి మాథ్యూస్ కాసేపు క్రీజులో నిలబడినా... అదేమంత చెప్పుకోదగ్గ స్కోరే కాదు. అయితే ఈ సిరీస్ మొత్తం ధావన్, చతేశ్వర్ పుజారాల బ్యాటింగ్... షమీ, అశ్విన్, జడేజాల బౌలింగ్ కోసం గుర్తుపెట్టుకోవాలి. కొత్త కుర్రాళ్లు హార్దిక్ పాండ్యా, కుల్దీప్ యాదవ్‌లు అవకాశమిస్తే మేం నిరూపించుకోగలమని చేతల్లో చూపెట్టారు. భవిష్యత్ భారత క్రికెట్‌కు కొండంత భరోసా కూడా ఇచ్చారు. విదేశీ గడ్డపై ఆట మరీ ఇంత సులభం కాకపోయిన భవిష్యత్‌లో మరిన్ని గట్టి సవాళ్లు ఎదురవుతాయి. అయితే వరుస విజయాల ఉత్సాహంతో తదుపరి సిరీస్‌లను సానుకూల దృక్పథంతో ఆరంభించవచ్చు. జట్టు ఇన్నింగ్స్‌లను నిర్మించడంతోనే ఆటగాళ్ల సత్తా బయటపడుతుంది. ఓవరాల్‌గా కెప్టెన్ కోహ్లీ, ఆటగాళ్లు అద్భుతమైన ప్రదర్శనే కనబరిచారు. ఇలాంటి ఓపెనర్లు, కొత్త బంతిని పంచుకునే బౌలర్లతో సెలక్టర్లకు ఇబ్బం దే! చక్కని ఆటతీరు కనబరిస్తే... ఎవరిని ఉంచాలి? ఎవరిని తొలగించాలనే తలనొప్పులు సెలక్టర్లకు తప్పవు అని సునిల్ గవాస్కర్ అన్నారు.

ఐసీసీ ర్యాంకుల్లో ధవన్, రాహుల్ ధనాధన్

దుబాయ్ : మూడు మ్యాచ్‌ల టెస్టు సిరీస్‌లో శ్రీలంకను వైట్‌వాష్ చేసిన భారత ఆటగాళ్ల ర్యాంకులు దూసుకుపోయాయి. ఓపెనర్లు శిఖర్ ధవన్, కేఎల్ రాహుల్ ఐసీసీ టెస్టు ర్యాంకింగ్స్‌లో కెరీర్ అత్యుత్తమం సాధించారు. దూకుడైన బ్యాటింగ్‌తో రెండు శతకాలు బాదిన గబ్బర్ ఏకంగా... పది ర్యాంకులు ఎగబాకి 28వ స్థానంలో నిలిచాడు. మూడో మ్యాచ్‌లో 85 పరుగులు చేసిన కేఎల్ రాహుల్ 761 రేటింగ్ పాయింట్లతో 9వ ర్యాంకుకు చేరుకున్నాడు. 96 బంతుల్లోనే శతకం (108) బాదేసిన హార్దిక్ పాండ్యా ఏకంగా 45 స్థానాలు ఎగబాకి 68వ ర్యాంకు కైవసం చేసుకొన్నాడు. పేస్ బౌలర్లు మహ్మద్ షమి 19, ఉమేశ్ యాదవ్ 21వ ర్యాంకుల్లో ఉన్నారు. రవీంద్ర జడేజా స్థానంలో జట్టులోకి వచ్చి 5 వికెట్లు తీసిన చైనామన్ బౌలర్ కుల్‌దీప్ 29 ర్యాంకులు మెరుగు పరుచుకొని 58కి చేరుకున్నాడు. ఆల్‌రౌండర్ల జాబితాలో అగ్రస్థానం కోల్పోయిన జడేజా రెండు, అశ్విన్ మూడో స్థానానికి పరిమితమయ్యారు. బౌలింగ్ ర్యాంకింగ్స్‌లో జడేజా అగ్రస్థానం, అశ్విన్ మూడో స్థానంలో ఉండగా బ్యాటింగ్‌లో చెతేశ్వర్ పుజారా, సారథి విరాట్‌కోహ్లీ వరుసగా నాలుగు, ఐదో స్థానాల్లో కొనసాగుతున్నారు.





సాకేత్, యూకీ వచ్చేశారు

- పేస్‌కు దక్కని స్థానం
- డెవిస్ కప్ వరల్డ్ గ్రూప్ ప్లే ఆఫ్ పోటీలు



న్యూఢిల్లీ : కెనడాతో వచ్చే నెలలో జరిగే డేవిస్ కప్ టెన్నిస్ ప్రపంచ గ్రూప్ ప్లే ఆఫ్ పోటీలో తలపడే భారత జట్టును ప్రకటించారు. గాయాల నుంచి కోలుకున్న హైదరాబాద్ ప్లేయర్ సాకేత్ మైనేని, సింగిల్స్ స్టార్ యూకీ బాంబ్రీ జాతీయ జట్టులోకి పునరాగమనం చేశారు. కెనడాలోని ఎడ్మంటన్‌లో సెప్టెంబరు 15 నుంచి 17 వరకు ఈ మ్యాచ్ జరుగుతుంది. మరోవైపు డబుల్స్ దిగ్గజం లియాండర్ పేస్‌ను జట్టులోకి ఎంపిక చేయలేదు. సాకేత్, యూకీలతోపాటు రామ్‌కుమార్ రామనాథన్, రోహన్ బోపన్న జట్టులోని మిగతా సభ్యులు. ప్రజ్నేశ్ గుణేశ్వరన్, శ్రీరామ్ బాలాజీ రిజర్వ్ సభ్యులుగా వ్యవహరిస్తారు. గత ఏప్రిల్‌లో స్వదేశంలో ఉజ్బెకిస్తాన్‌తో జరిగిన మ్యాచ్‌లో గాయాల కారణంగా సాకేత్, యూకీ ఆడలేదు. ఉజ్బెకిస్తాన్‌తో మ్యాచ్‌లో ఆరుగురు సభ్యులున్న జట్టులో పేస్‌ను ఎంపిక చేసినా నలుగురు ఆటగాళ్లున్న తుది జట్టులో అతడికి స్థానం లభించలేదు. ప్రపంచ డబుల్స్ ర్యాంకింగ్స్‌లో భారత్ తరఫున రోహన్ బోపన్న ర్యాంక్ మెరుగ్గా ఉండటంతో అతడిని ఎంపిక చేశాం. భవిష్యత్‌లో పేస్ పేరును కూడా పరిగణనలోకి తీసుకుంటాం. జట్టులో ముగ్గురు సింగిల్స్ ఆటగాళ్లు ఉండాలని కెప్టెన్ మహేశ్ భూపతి కోరడంతో డబుల్స్ విభాగంలో ఒకరినే ఎంపిక చేశాం. ఈసారి యూకీ, రామ్‌కుమార్ సింగిల్స్ మ్యాచ్‌లు ఆడతారు. డబుల్స్ మ్యాచ్‌లో సాకేత్‌బోపన్న జంట బరిలోకి దిగుతుంది అని సెలక్షన్ కమిటీ చైర్మన్ ఎస్‌పీ మిశ్రా తెలిపారు.

గుజరాత్ నాలుగో విజయం

- చతికిలపడ్డ బెంగళూరు
- చెలరేగిన పల్టాన్
- బెంగాల్ చిత్తు చిత్తు
- ప్రో కబడ్డీ ఐదో సీజన్



అహ్మదాబాద్ : ప్రొ కబడ్డీ ఐదో సీజన్‌లో గుజరాత్ ఫార్చ్యూన్ జెయింట్స్ దుమ్మురేపుతూ.... దూసుకుపోతోంది. మంగళారం నాటి విజయంతో వరుసగా నాలుగో విజయం తన ఖాతాలో వేసుకుంది. సొంతగడ్డపై జరిగిన మ్యాచ్‌లో బెంగళూరు బుల్స్‌ను 27-24 తేడాతో ఓడించి రికార్డు విక్టరీ సొంతం చేసుకుంది. ఆరంభంలో పేలవమైన ఆటతీరుతో కొంత ఇబ్బందులు పడ్డ నేపథ్యంలో 10-14తో ప్రథమార్థంలో వెనకబడిన గుజరాత్ ద్వితీయార్థంలో అనూహ్యంగా పుంజుకొంది. బెంగళూరు రైడర్లను వరుసగా చుట్టుముట్టి పట్టేసి... ఆధిక్యం పెంచుకొంది. మ్యాచ్ 24-24తో ఉత్కంఠకు దారితీసినా మూడు పాయింట్లతో ఆధిక్యం పెంచుకొని విజయం సాధించింది. గుజరాత్‌లో సచిన్ 4 రైడ్, పర్వేశ్ 4 ట్యాకిల్ పాయింట్లు చేశారు.



చెలరేగిన పల్టాన్

లీగ్‌లో భాగంగా జరిగిన ఇంటర్ జోన్ మ్యాచ్‌లో పుణెరి పల్టాన్ చెలరేగి ఆడింది. తన ప్రత్యర్థి జట్టు బెంగాల్ వారియర్స్‌ను 34-17 తేడాతో చిత్తుగా ఓడించింది. ప్రథమార్థం నుంచే పల్టాన్ పూర్తి ఆధిపత్యం కనబరి చింది. ఆ జట్టులో మోరె 5 రైడ్, సందీప్ నర్వాల్ 4 ట్యాకిల్ పాయింట్లు సాధిం చారు. బెంగాల్ వారియర్స్ 10 రైడ్, 6 ట్యాకిల్, 1 అదనపు పాయింట్లు తేగా పుణెరి 15 రైడ్, 10 ట్యాకిల్, 4 ఆలౌట్, 5 అదనపు పాయింట్లు చేసింది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2-293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO 22, DOOR NO.8-2- 293/82/A/22, ROAD NO. 5, JUBILEE HILLS HYDERABAD-33, TELANGANA. PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.22, DOOR NO. 8-2- 293/82/A/22,ROAD NO. 5, JUBILEE HILLS, HYDERABAD-33, TELANGANA. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044-